PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 45 సంచిక : 128 | విజయవాడ, గురువారం 11 డిసెంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Thursday 11 December 2025 | Rs

సమయాన్ని బట్టి బాదుడు
చిరు వ్యాపారాలు, పరిశ్రమలకు విద్యుత్ ఛార్జీల పెంపు
ఎపిఇఆర్‌సికి డిస్కమ్‌ల ప్రతిపాదన
జనవరి 20, 27 మధ్య పబ్లిక్ హియరింగ్ 2

హాకీలో భారత్‌కు కాంస్యం 8
అర్జెంటీనాపై 4-2తో గెలుపు • ఎఫ్ఐహెచ్ జూనియర్ హాకీ ప్రపంచకప్

ప్రజాధనం వృథా చేయొద్దు

బిజినెస్ రూల్స్ సవరణకు కమిటీ • తప్పలు చేసిన వారిని బాధ్యులుగా చేస్తాం
• మంత్రులు, అధికారులకు సిఎం దిశానిర్దేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రజాధనం వృథా కాకుండా అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. అలాగే పనితీరు మెరుగు పరచుకుంటూ ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని హితవు పలికారు. సచివాలయంలో శాఖాధిపతులు, కార్యదర్శులు, మంత్రులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకున్న రుణాలపై అధిక వడ్డీ చెల్లించాల్సి రావడంతో ఖజానాపై భారం పెరుగుతోందన్నారు. దీనివల్ల రాష్ట్రానికి ఉన్న బ్రాండ్ కూడా దెబ్బతినిందని వ్యాఖ్యానించారు. అందుకే నష్ట నివారణ చర్యలు తీసుకోవాల్సి వస్తోందన్నారు. కొత్త రుణాల కన్నా, గత రుణాలను రీ షెడ్యూల్ చేయడం వల్ల వడ్డీ భారం తగ్గుతుందన్నారు. గతంలో ఏకంగా 12 శాతం వరకు వడ్డీకి రుణాలు తీసుకున్నారని, అందులో కొన్ని రుణాలను రీషెడ్యూల్ చేయడం వల్ల రూ.512 కోట్ల వరకూ ఆదా అయిందని, మార్చి నాటికి రూ.వెయ్యి కోట్ల వరకూ ఆదా అవుతుందని చెప్పారు. శాఖాధిపతులు జాగ్రత్తలు పాటిస్తే ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా కాపాడవచ్చని సూచించారు. గత రుణాలపై బ్యాంకులతో కూడా సంప్రదింపులు చేయాలని, బ్యాంకులు సంతృప్తి చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పాలన ద్వారా ప్రజల్లో సంతృప్తి పెరిగేలా చూసుకోవాలన్నారు. దీనికోసం పనితీరును కూడా మెరుగుపరచుకోవాలని స్పష్టం చేశారు.

నిధులు ఖర్చు తీరుపై అసంతృప్తి

కేంద్రం నుంచి వచ్చే నిధులను సజావుగా ఖర్చు చేయడం లేదని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలా ఖర్చు చేయని నిధులు సుమారు రూ.1,171 కోట్లు ఉంటాయని గుర్తించినట్లు చెప్పారు. దీనివల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటాయన్నారు. మంత్రులు ఈ విషయంలో దృష్టి సారించాలని, తమతమ శాఖల కార్యదర్శులకు దిశా నిర్దేశం చేయాలన్నారు. ఆర్థికశాఖ, ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్ బాధ్యత తీసుకోవాలన్నారు. వచ్చే ఏడాది నాటికి ప్రతి శాఖా ఆడిట్ పరిధిలోకి రావాలని స్పష్టం చేశారు. అలాగే మంత్రులు తమ వద్దకు వచ్చే ఫైళ్లను వేగంగా పరిష్కరించాలని తేల్చిచెప్పారు. రోజుల తరబడి ఫైళ్లు పెండింగ్‌లో ఉండకుండా మంత్రులతోపాటు అధికారులు కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

బిజినెస్ రూల్స్‌లో మార్పులు

సుపరిపాలన అందించేందుకుగాను అవసరమైతే బిజినెస్ రూల్స్‌లో మార్పులు తీసుకురావాలని చంద్రబాబు చెప్పారు. దీనికోసం నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటుచేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అవసరాల కోసం ఎన్నోసార్లు రాజ్యాంగాన్నే సవరించారని, బిజినెస్ రూల్స్ ఎందుకు సవరించకూడదని ప్రశ్నించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు కాకుండా ప్రభుత్వ సంస్థలే ప్రజల వద్దకు వెళ్లే పరిస్థితి రావాలన్నారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల్లో ఎక్కువగా సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయని, ఇవి పరిష్క రించి ప్రజల్లో విశ్వాసం పెంచాలంటే సుపరి పాలన అవసరమని చెప్పారు. సమీక్షలో భాగంగా రాష్ట్ర వృద్ధిపై ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఐటి శాఖ, రియల్‌టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తమతమ శాఖలపై తీసుకుంటున్న చర్యలపై ఇతర శాఖల అధికారులు కూడా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సమీక్షలో సిఎస్ విజయానంద్, మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ ఇంట్లో ఎసిబి సోదాలు

- ఏకకాలంలో విశాఖ, హైదరాబాద్, ఏలూరు, విజయనగరంలో దాడులు
- రూ.కోటి విలువైన స్థిరాస్తుల డాక్యుమెంట్లు స్వాధీనం

ప్రజాశక్తి- ఆరిలోవ (విశాఖపట్నం)

ట్రైబల్ వెల్ఫేర్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన సబ్బవరపు శ్రీనివాస్ ఇంట్లో బుధవారం ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. నగరంలోని విశాలాక్షి నగర్‌లో ఉన్న ఆయన ఇంట్లోనూ, నగరంలోని మరో నాలుగు చోట్ల ఉన్న ఆయన బంధువులు, స్నేహితుల నివాసాల్లోనూ ఈ సోదాలు జరిగాయి. ఎసిబి డిఎస్‌పి బివిఎస్ఎస్. రమణమూర్తి మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం.. విజయవాడలో ట్రైబల్ వెల్ఫేర్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేసిన సబ్బవరపు శ్రీనివాస్ ఈ ఏడాది ఆగస్టు ఏడున ఓ కాంట్రాక్టర్‌కు చెందిన బిల్లు విషయమై రూ.25 లక్షలు తీసుకుంటుండగా ఎసిబికి పట్టుబడ్డారు. ఆ కేసులో ఆయన రిమాండ్‌లో ఉండగానే ఉద్యోగ విరమణ పొందారు. కేసు దర్యాప్తులో భాగంగా బుధవారం విశాఖపట్నం, హైదరాబాద్, ఏలూరు, విజయనగరంల్లోని ఆయన బంధువులు, స్నేహితుల నివాసాల్లో కూడా ఏకకాలంలో సోదాలు జరిగాయి. విశాలాక్షి నగర్‌లో ఆయన ఉంటున్న ప్లాట్‌తో పాటు రూ.కోటి విలువైన స్థిరాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఎసిబి కోర్టులో సమర్పించనున్నారు. గతంలో శ్రీనివాస్ సర్వీసులో ఉండగా నాలుగు పర్యాయాలు ఎసిబికి చిక్కారు.

'ఓటు చోరీ' వాగ్వివాదం

- **చర్చకు రండి రాహుల్ సవాల్**
- **అమిత్ షా ఎదురుదాడి**
- **నిరసనగా ప్రతిపక్షాలు వాకౌట్**


లోక్‌సభ నుంచి వాకౌట్ చేస్తున్న ప్రతిపక్ష ఎంపీలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఓటు చోరీ అంశంపై బుధవారం లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం జరిగింది. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం నాటి చర్చ కొనసాగింపులో భాగంగా బుధవారం మాట్లాడిన హోంమంత్రి అమిత్‌షా ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఇవిఎంలు, ఓటు చోరీ కారణం కాదని, ఆ పార్టీ నాయకత్వమే కారణమని అన్నారు. ఈ దశలో జోక్యం చేసుకున్న రాహుల్‌గాంధీ ఓటర్ల జాబితాల్లో అవకతవకలపై చర్చకు రావాలని సవాల్ చేశారు. దీంతో అమిత్ షా ఎదురుదాడికి దిగారు. సభలో తాను ఏం మాట్లాడాలన్నది ఎవరూ నిర్దేశించలేరని అన్నారు. కాగా, ఓటర్ల జాబితా నవీకరణ, అర్హత కలిగిన ఓటర్లను నిర్ధారించడం లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) జరుగుతోందని ఆయన చెప్పారు. ప్రతిపక్షాలు దీనిపై కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. 'మీరు గెలిచినప్పుడు ఓటర్ల జాబితాలు కచ్చితంగా ఉంటాయి. మీరు కొత్త దుస్తులు ధరించి ప్రమాణం చేస్తారు. కానీ బీహార్‌లో లాగా మీరు ఓడిపోయినప్పుడు ఓటర్ల జాబితాలో సమస్య ఉందని అంటారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు పని చేయవు' అని అమిత్ షా అన్నారు. 'ప్రతిపక్ష నాయకుడు 'ఓటు చోరీ' గురించి మాట్లాడారు. అయితే కొన్ని కుటుంబాలు తరతరాలుగా ఓటు దొంగలు' అంటూ పరోక్షంగా నెహ్రూ, ఇందిరాగాంధీ కుటుంబాలను ఆయన విమర్శించారు. ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయన్న అమిత్ షా వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్‌గాంధీ... దేశ చరిత్రలో తొలిసారిగా ఎన్నికల కమిషనర్ల నియామకం కేంద్రం చేతుల్లోకి వెళ్లిపోయిందని విమర్శించారు. తాను మీడియా సమావేశంలో లేవనెత్తిన అంశాలపై చర్చకు రావాలని సవాల్ చేశారు. అమిత్ షా ఆందోళన చెందుతున్నారని, భయపడుతున్నారని అన్నారు. ఆ తరువాత కూడా అమిత్ షా ఎదురుదాడి కొనసాగింది. తాము అడిగిన ప్రశ్నలకు సమాధానాలివ్వకుండా ఆయన దాడికి దిగడంతో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. కాంగ్రెస్ సీనియర్ ఎంపి కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ.. నిష్పాక్షిక ఎన్నికల కోసం ఇసిని తీసుకొచ్చారని, అది ఇప్పుడు రాజకీయ ఒత్తిడి కారణంగా పక్షపాతంగా మారిపోయిందని విమర్శించారు. ఎస్ఐఆర్ అనేది ఎన్ఆర్‌సిలా బ్యాక్‌డోర్ వెర్షన్ అని ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఒవైసి విమర్శించారు. ఆర్ఎస్‌పి ఎంపి ఎన్‌కె ప్రేమచంద్రన్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ వల్ల మైనారిటీలు, జనాభాలోని బలహీనవర్గాలకు సామూహిక హక్కులు లేకుండా పోతున్నాయని అన్నారు. జెఎంఎం ఎంపి విజయ్ కుమార్ హన్స్‌డాక్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో జరిగిన లోపాల గురించి అనేక పార్టీలు సమాచారాన్ని సేకరించి ఎన్నికల సంఘాన్ని సంప్రదించాయని, కానీ ఎటువంటి చర్య తీసుకోలేదని విమర్శించారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపి మియాన్ అల్తాఫ్ అహ్మద్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలోని ప్రతి భాగం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవడానికి ప్రతి అడుగు వేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

టిటిడిలో మరో కుంభకోణం

నకిలీ పట్టు వస్త్రాల పేరుతో రూ.55 కోట్ల మోసం

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మరో కుంభకోణం బయటపడింది. దాతలకు, వేద ఆశీర్వచనంలో పాల్గొనే యాత్రికులు, ముఖ్య అతిథులకు ప్రత్యేక దర్శనం సందర్భంగా అందించే 'పట్టు సరిగ దుప్పట్టా' (ఉత్తరీయాలు) కొనుగోలులో దశాబ్దకాలంగా భారీ మోసం జరిగినట్లు టిటిడి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం ఇటీవల గుర్తించింది. పట్టు శాలువాలకు బదులుగా పాలిస్టర్ దుప్పట్టాలను సరఫరా చేసి రూ.55 కోట్ల మేర మోసం జరిగినట్లు గుర్తించి టిటిడి పాలకమండలికి ఈ మేరకు నివేదికను అందించింది.

టెండర్ నిబంధనల ప్రకారం ప్రతి దుప్పట్టా వంద శాతం స్వచ్ఛమైన మల్బరీ పట్టుతో, 20/22 డెనియర్ సిల్క్ నూలుతో తయారు చేయాలి, కనీసం 31.5 డెనియర్ కౌంట్ కలిగి ఉండాలి. ప్రతి ఉత్తరీయంపై ఒకవైపు సంస్కృతంలో, మరొక వైపు తెలుగులో 'ఓం నమో వెంకటేశాయ' అనే పేరు, శంఖు, చక్ర నామాలు ముద్రించబడి ఉండాలి. సరఫరా అయిన ఉత్తరీయాలు పట్టు కాదని విజిలెన్స్ తనిఖీల్లో తేలింది. ఈ ఉత్తరీయాలను నగరికి చెందిన విఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్ అనే సంస్థ టిటిడికి సరఫరా చేస్తోంది. ఈ సంస్థ చాలా ఏళ్లుగా టిటిడికి వివిధ రకాల వస్త్రాలను సరఫరా చేస్తోంది. విఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్, దాని అనుబంధ సంస్థలు 2015-2025 మధ్యకాలంలో టిటిడికి దాదాపు రూ.54.95 కోట్ల విలువైన వస్త్రాలను సరఫరా చేసిందని విజిలెన్స్ నివేదికలో తేలింది. దీంతో పట్టువస్త్రాల శాంపిల్స్‌ను బెంగళూరు, ధర్మవరంలోని సెంట్రల్ సిల్క్ బోర్డ్ ప్రయోగశాలలకు పంపగా రెండు ల్యాబ్స్ కూడా వాటిని వంద శాతం పాలిస్టర్‌గా తేల్చాయి. తప్పనిసరిగా ఉండాల్సిన పట్టు హోలోగ్రామ్ ట్యాగ్ కూడా వాటిపై లేదని గుర్తించింది. బాధ్యులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని టిటిడి చైర్మన్ వెల్లడించారు. తదుపరి విచారణను ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తెలిపారు.

పింఛను రూ.9 వేలకు పెంచాల్సిందే

- **ఇపిఎస్-95 పెన్షనర్ల భారీ ధర్నా**

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

కనీస పింఛను రూ.9 వేలుకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఇపిఎస్-95 పెన్షనర్లు భారీ ధర్నా చేపట్టారు. బుధవారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద ఆలిండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఇపిఎస్ పెన్షనర్స్ సంఘం (ఎఐసిసిఇపిఎఫ్‌పిఎ) ఆధ్వర్యాన పెన్షనర్లు కదంతొక్కారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ దిగే మాట్లాడుతూ గత 11 ఏళ్లగా సిపిఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ డిఎతో కలిపి రూ.9 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2014 అక్టోబర్ 1 తరువాత పదవీ విరమణ చేసిన పెన్షనర్లందరికీ హయ్యర్ పెన్షన్ అమలు చేయాలన్నారు. 17.5 లక్షల పెన్షనర్లు హయ్యర్ పెన్షన్ కోసం దరఖాస్తులు చేసుకుంటే, కేవలం 50 వేల మందికి మాత్రమే హయ్యర్ పెన్షన్ అమలు చేశారని విమర్శించారు. కొందరు పెన్షనర్లకు డిమాండ్ నోటీసులు వచ్చి సకాలంలో డబ్బులు చెల్లించలేని వారికి మరొక అవకాశం కల్పించాలని కోరారు. ఇపిఎస్ పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సీనియర్ సిటిజన్లకు రైల్వేలో రాయితీలు పునరుద్ధరణ చేయాలని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పెన్షన్ వ్యాలిడేషన్ బిల్లు 2025ను రద్దు చేయాలని కోరారు. కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాల వలే ఇపిఎస్ పెన్షనర్లకు రాష్ట్రప్రభుత్వం చెల్లించే సామాజిక పెన్షన్ రూ.4 వేలు చెల్లించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు కోరారు. ధర్నాకు సిపిఎం ఎంపిలు జాన్ బ్రిట్టాస్, సచ్చితానందన్ తదితరులు మద్దతు తెలిపారు. ఈ ధర్నాలో ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్, ఎఐసిసిఇపిఎఫ్‌పిఎ నేతలు ప్రకాష్ కుమార్ ఎండే, భీమ్రావు డోంగ్రే, ఎం.జనార్ధన రెడ్డి, కె. కనకరాజు, సిబిటి కమిటీ సభ్యులు కరుమలయన్, ఆంధ్రప్రదేశ్ నుంచి కర్రి బాబూరావు, యుఎస్ఎన్ రెడ్డి, మేడిశెట్టి వెంకటరమణ, జార్జ్ బర్న్ బస్, కె.వెంకటరమణ, డి.సాయిబాబు, తెలంగాణకు నుండి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ దిగే

పెంచలయ్య జీవితం స్ఫూర్తిదాయకం
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి 3

విమాన ఛార్జీలు అలా ఎలా పెంచేస్తారు ?
- కేంద్రాన్ని, విమానయాన సంస్థలను ప్రశ్నించిన న్యాయస్థానం
- వెంటనే నష్టపరిహారం చెల్లించండి
- ఇండిగోను ఆదేశించిన ఢిల్లీ హైకోర్టు 7

రీసర్వేతో తగ్గిన భూ విస్తీర్ణం

- **ఆందోళనలో రైతాంగం**
- **తగ్గిన విస్తీర్ణాన్ని సరిచేయాలంటూ లక్షకు పైగా ఫిర్యాదులు**
- **ఆరు నెలల్లో 7,513 గ్రామాల్లో మళ్లీ సర్వేకు యాక్షన్ ప్లాన్**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భూములు రీసర్వే పూర్తయితే గ్రామాల్లో భూ సమస్యలు తీరిపోతాయని అన్నదాతలు ఆశిస్తుంటే మరొక వైపు లేనిపోని కొత్త సమస్యలు పుట్టుకురావడం పట్ల రైతాంగంలో ఆందోళన మొదలైంది. ఇప్పటి వరకు 26 జిల్లాల్లో 6,693 గ్రామాల్లో భూముల సర్వే ప్రక్రియ పూర్తయినట్లు రెవెన్యూ గణాంకాలు సూచిస్తున్నాయి. ఒక వైపు భూముల రీసర్వే పూర్తయిందని ఆనందపడేలోగా రికార్డుల్లో నమోదైన విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో భూముల విస్తీర్ణం మధ్య తేడా చూపిస్తుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటి వరకు భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల నుంచి తమ భూ విస్తీర్ణం తగ్గిందంటూ, తమకు న్యాయం చేయాలని కోరుతూ 1,00,295 దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. ఇంతపెద్ద సంఖ్యలో ప్రభుత్వానికి ఫిర్యాదులు అందుతున్నా యంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఒక వైపు విస్తీర్ణం తగ్గుదలను సరిచేయాలంటూ వచ్చే వినతులు ఇబ్బడి ముబ్బడిగా పరిష్కారానికి నోచుకోక ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు నాల్గో విడత భూముల రీసర్వే కార్యక్రమాన్ని 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేసింది.

రాష్ట్ర వ్యాప్తంగా మరో 10,123 గ్రామాల్లో భూముల రీసర్వే చేయాల్సి ఉండగా, అందులో 7,513 గ్రామాల్లోని భూములను సర్వే చేసేందుకు వీలుగా రూట్‌మ్యాప్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ప్రక్రియ 2026 జనవరి 2 నుంచి ప్రారంభించి జులై వరకు ఆరు నెలల కాలానికి షెడ్యూల్‌ను ప్రకటించింది. భూములు రీసర్వే చేసి ఆయా భూ యజమానులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం ఒక ఎత్తయితే క్షేత్రస్థాయిలో భూముల విస్తీర్ణం, రికార్డుల్లో నమోదైన భూముల విస్తీర్ణ కొలతలు సరిపోకపోవడంతో సర్వే బృందాలు తలలు పట్టుకుంటు న్నాయి. అంతేకాకుండా భూ విస్తీర్ణం తగ్గిందని, ప్రాక్టికల్‌గా ఉన్న భూమిని రికార్డుల్లో నమోదు చేస్తుండటంతో రైతాంగం పెద్దయెత్తున ప్రభుత్వానికి ముఖ్యంగా పిజిఆర్ఎస్‌ఎలో ఫిర్యాదు లు చేస్తున్నారు. మ్యుటేషన్, పట్టా దారు పాస్‌పుస్తకాలకు మిగతా 7లో

నెలల వారీ కార్యాచరణ

నెల-2026	సిగ్నల్ విలేజస్	నాన్ సిగ్నల్ విలేజస్	మొత్తం గ్రామాలు
జూన్	800	120	920
సెప్టెంబరు	800	300	1100
డిసెంబరు	800	300	1100
మార్చి-2027	800	250	1050
జూన్-2027	800	250	1050
సెప్టెంబరు-2027	800	452	1252
డిసెంబరు-2027	241	800	1041
మొత్తం :	5,041 (గ్రామాలు)	2,472 (గ్రామాలు)	7,513

సివిల్స్ కోచింగ్‌కు 100 మంది

- **మంత్రి సవిత**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యాన ఉచిత సివిల్స్ శిక్షణకు 100 మంది ఎంపికైనట్లు బిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్‌కు 864 మంది దరఖాస్తు చేసుకోగా, 723 మంది మాత్రమే పరీక్షలకు హాజరయ్యారని, వారిలో మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన 100 మందిని ఎంపిక చేశామన్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ నెల 12 నుంచి గొల్లపూడిలోని బిసి స్టడీ సర్కిల్‌లో ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుందని, 14 నుంచి హైదరాబాద్‌కు చెందిన లా-ఎక్సలెన్స్ ఐఎఎస్ ఇన్‌స్టిట్యూట్ సంస్థతో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే బిసి సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం రూ.141 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమశాఖ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ, అదనపు సంచాలకులు చంద్రశేఖరరాజు, జాయింట్ డైరెక్టర్ తనూజరాణి తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనకు మద్దతు తెలుపుతున్న శ్రీనివాసరావు

ఇంటికో పారిశ్రామికవేత్త సరే...
ఉన్న వారిని ఆదుకోండి

- **ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు సబ్సిడీ వెంటనే ఇవ్వాలి**
- **ఎపిజెఎసి దీక్షలకు వి శ్రీనివాసరావు మద్దతు**

ప్రజాశక్తి- మంగళగిరి (గుంటూరు జిల్లా)

ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు సబ్సిడీ విడుదలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఎనిమిది వేల మంది ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు వంద శాతం సబ్సిడీ చెల్లించాలని కోరుతూ మంగళగిరిలోని ఎపిఐఐసి భవనం గేటు వద్ద ఎపి జెఎసి ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక ధర్నా శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించి వారి పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాటాడుతూ ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేస్తానని చంద్రబాబునాయుడు చెప్తున్నారని, ముందు ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు మిగతా 7లో

టిటిడికి రెండు కార్లు విరాళం

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానానికి బుధవారం రెండు కార్లు విరాళం అందాయి. లోటస్ ఎలక్ట్రిక్ ఆటో వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పేరుతో తిరుపతికి చెందిన అర్జున్ కొల్లికొండ అనే యాత్రికుడు రూ.పది లక్షల విలువైన సిట్రాయెన్ (ఈసీ3) ఎలక్ట్రిక్ కారును విరాళంగా అందించారు. అదేవిధంగా చెన్నైకు చెందిన శరవనన్ కరుణాకరన్ అనే యాత్రికుడు రూ. తొమ్మిది లక్షల విలువైన సిట్రాయెన్ (బసాల్ట్ ఎక్స్‌ప్లస్ యంటీ) కారును విరాళంగా అందజేశారు. కార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పేష్కార్ రామకృష్ణకు వాహనాల తాళాలను దాతలు అందించారు.

స్క్రబ్ టైఫస్ లక్షణాలతో మహిళ మృతి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :

కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రిలో స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ఓ మహిళ మరణించారు. కృత్తి వెన్ను మండలం అడ్డపర్రు గ్రామానికి చెందిన గోడ మణి (55) అనే మహిళ పది రోజుల క్రితం జ్వరం, ఒళ్లు నొప్పులతో సీతనపల్లి ప్రభుత్వాస్పత్రిలో చేరారు. చికిత్స పొందినా జ్వరం, ఒళ్లునొప్పులు తగ్గకపోవడంతో బంటుమిల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడా ఫలితం లేకపోవడంతో కృత్తివెన్ను మండల వైద్యాధికారి సిఫార్సు మేరకు ఈనెల ఆరున మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రిలో చేర్చారు. అత్యవసర విభాగంలో ఉంచి చికిత్స అందించారు. ఫలితం లేకపోవడంతో బుధవారం మృతి చెందినట్లు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత ధృవీకరించారు. ఆమెకు భర్త, కుమారుడు ఉన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

నెల్లూరులో కత్తులతో దాడి

- ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరులో మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తులు రెచ్చిపోయారు. నగరంలోని విజయ పాల డెయిరీ సెంటర్‌లో కత్తులతో దాడికి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు విజయ పాల డెయిరీ సమీపంలో రహదారిపై పడిపోయారు. వారిని పైకి లేపేందుకు ఇద్దరు వ్యక్తులు ప్రయత్నించారు. మద్యం ఉన్నవారు వారిపై కత్తులతో దాడికి యత్నించారు. అదే సమయంలో సైకిల్‌పై పూలు విక్రయిస్తున్న వ్యక్తిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో సాయం చేసేందుకు వచ్చిన ఒకరికి, పూల విక్రయించే వ్యక్తికి గాయాలయ్యాయి. దాడికి పాల్పడిన వారిని పట్టుకొనేందుకు స్థానికులు ప్రయత్నించగా కత్తుల తో బెదిరించి అక్కడి నుంచి వారు పరారయ్యారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమయాన్ని బట్టి బాదుడు

- చిరు వ్యాపారులు, పరిశ్రమలకు విద్యుత్ ఛార్జీల పెంపు
- ఎపిఇఆర్‌సికి డిస్కమ్‌ల ప్రతిపాదన
- జనవరి 20,27 మధ్య పబ్లిక్ హియరింగ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే చెబుతున్నారు. కానీ, ఆచరణలో ప్రభుత్వ తీరు దానికి భిన్నంగా ఉంది. వాడే సమయాన్ని బట్టి విద్యుత్ బాదుడు మోపేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు సిద్ధమయ్యాయి. చిరు వ్యాపారాలు, పరిశ్రమల వినియోగదారులపై టైమ్ ఆఫ్ ద డే పేరుతో భారాలు మోపేలా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి)కి ప్రతిపాదించాయి. 2026-27 వార్షిక ఆదాయ అవసర నివేదికలను (ఎఆర్‌ఆర్) ఇటీవల ఎపిఇఆర్‌సికి డిస్కమ్‌లు ఇటీవల సమర్పించాయి. ఈ వివరాలను ఎపిఇఆర్‌సి బుధవారం బహిర్గతపరిచింది. వాణిజ్య వినియోగదారుల(ఎల్‌టి)కు, పరిశ్రమల వినియోగదారులకు పీక్ టైం (విద్యుత్ ఎక్కువగా వినియోగించే సమయం)లో ఇప్పుడు వసూలు చేస్తున్న 50 పైసలకు అదనంగా మరో 50పైసలు వసూలు చేసుకునేందుకు అనుమతివ్వాలని కోరాయి. ప్రస్తుతం 10కిలో వాట్(కెడబ్ల్యూ)-20 కెవి వినియోగదారులకు పీక్‌టైంలో ఇప్పటికే యూనిట్‌కు అదనంగా 50పైసలు డిస్కమ్‌లు వసూలు చేస్తున్నాయి.

20కెవి సామర్థ్యం మించిన వినియోగదారులకు యూనిట్‌కు ఒక రూపాయి చొప్పున వసూలు చేస్తున్నాయి. ఇప్పుడు 10కెవి దాటిన వినియోగదారుల నుంచే యూనిట్‌కు ఒక రూపాయి వసూలు చేసుకునేందుకు కోరాయి. ఆఫ్ పీక్ (విద్యుత్ వాడకం తక్కువ) సమయంలో సాధారణ ధర కంటే రూపాయి తక్కువ వసూలు చేసే విధానానికి కోత పెట్టింది. సాధారణ సమయంలో వసూలు చేసే టారిఫే ఆఫ్‌పీక్‌లో వసూలు చేయాలని ప్రతిపాదించాయి. 10కెవి వినియోగదారులకు మాత్రమే ఆఫ్‌పీక్‌లో రూపాయి తగ్గించాలని ప్రతిపాదించాయి. ఇప్పటి వరకు సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు పీక్ టైంగా చూపించిన పంపిణీ సంస్థలు దానిని రాత్రి 7 నుంచి 11 గంటలుగా మార్చాయి. ఇప్పటివరకు ఉన్న ఆఫ్ పీక్ సమయం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల సమయాన్ని ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటలుగా మార్చింది. కేంద్రప్రభుత్వం ఆదేశాల మేరకు పూర్తి టారిఫ్ కింద రూ.15,651.93 కోట్ల ప్రభావం చూపుతాయని పేర్కొన్నాయి. ఈ భారాన్ని ప్రభుత్వం భర్తిస్తుందా? లేదా వినియోగదారులపై మోపుతారా? అనే స్పష్టత లేదు. కొత్త కేటగిరి కింద సోలార్ పివి మాడ్యుల్ తయారీ సంస్థలకు యూనిట్‌కు రూ.4ల చొప్పున ఛార్జీలు ప్రతిపాదన చేశాయి. అదేవిధంగా సోలార్ రూఫ్‌టాప్ వినియోగదారులకు అమలవుతున్న టెలీస్కోపిక్ విధానాన్ని తొలగించి నాన్ టెలీస్కోపిక్ విధానాన్ని ప్రతిపాదించాయి. విద్యుత్ అమ్మకాలుగా 75,072.23 మిలియన్ యూనిట్లు(ఎంయు)గా చూపగా, విద్యుత్ కొనుగోలు కింద 83,544.58 ఎంయులుగా ప్రతిపాదించాయి. విద్యుత్ కొనుగోళ్లకు రూ.38,402.33 కోట్లు అవసరమని తెలిపాయి. ఎఆర్‌ఆర్ కింద రూ.59,955.39కోట్లు ఆదాయం కింద చూపగా ఇందులో రూ.15,651.93 కోట్లు ఆదాయ లోటుగా చూపించాయి. డిస్కమ్‌ల ప్రతిపాదనలపై ఈ నెల 31వ తేదీ వరకు అభ్యంతరాలు, సలహాలు సమర్పించాలని కమిషన్ కార్యదర్శి కృష్ణ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ ప్రతిపాదనలపై జనవరి 20, 22, 23, 27 తేదీల్లో బహిరంగ విచా రణ ఉంటుందని తెలిపారు. 20వ తేదీన తిరు పతిలో, 22, 23 తేదీల్లో విజయవాడలో, 27వ తేదీన కర్నూలులో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఎఐలో రాష్ట్రాన్ని అగ్రపథాన నిలుపుతాం

- మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో రాష్ట్రాన్ని అగ్రపథాన నిలుపుతామని ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఎఐ యుగంలో నైపుణ్యాలు, విశ్వాసం, రంగాల మార్పును సమన్వయం చేయడం అనే అంశంపై శాన్ ఫ్రాన్సిస్కోలోని సిలికాన్ వ్యాలీలో జరిగే బే ఏరియా కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రం 180 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను కలిగి ఉందని, భవిష్యత్‌లో 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తున్నట్లు చెప్పారు. 15 శాతం వృద్ధితోనే ఇది సాధ్యమవుతుందన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు క్లస్టర్ విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు ఆటోమోటివ్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, సిబిజి ఒట్స్, ఆక్వా, ఎఐ వంటి 20 రంగాలను గుర్తించినట్లు చెప్పారు. పునరుత్పాదక శక్తిలో దేశంలోనే మొదటి 5 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందన్నారు. ప్రతి ఎంఒయును ట్రాక్ చేస్తామని, నిశితంగా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఒక నిర్దిష్ట స్థాయి కంటే ఎక్కువ పెట్టుబడి ఉంటే ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ద్వారా పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఇటువంటి 30 గ్రూపుల్లో తాను ఉన్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది మార్చిలో గూగూల్‌కు శంకుస్థాపన చేయబోతున్నట్లు చెప్పారు. ఈ నెల 12న కాగ్నిజెంట్‌కు భూమిపూజ చేయనున్నామన్నారు. ఈ సమావేశంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎఐ డేటా, ఇన్నోవేషన్ హెడ్ ఆండ్రీడూయేట్, ఫ్యూజన్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్ డేవిడ్ గెర్ స్టర్, బెంజిమిన్ లార్సన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కెనడాలోని టొరెంటోలో సిపిపిఐబి గ్లోబల్ ఎఫైర్స్ టీమ్ సభ్యుడు డౌనింగ్‌తో మంత్రి లోకేష్ సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు.

ధాన్యం రాసి వద్ద పురుగు మందు డబ్బాతో కూర్చున్న కౌలు రైతు కుటుంబం

కౌలు రైతు కుటుంబం ఆత్మహత్యాయత్నం

- ధాన్యం కొనుగోలు చేయడం లేదని మనస్తాపం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, మొవ్వ

తేమ శాతం పేరుతో తక్కువ ధరకు ధాన్యాన్ని అడగడం, ధాన్యం కొనుగోలు చేసేందుకు ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో మనస్తాపానికి గురైన కౌలు రైతు తన కుటుంబంతో సహా ఆత్మహత్యాయతాన్నికి పాల్పడ్డాడు. ఈ సంఘటన కృష్ణా జిల్లా మొవ్వ మండలం అయ్యంకి గ్రామంలో బుధవారం జరిగింది. అయ్యంకి గ్రామానికి చెందిన రాజులపాటి మోహనకృష్ణ 10.50 ఎకరాలను కౌలుకు తీసుకుని వరి సాగు చేశారు. దిత్వా తుపాను అనంతరం నవంబర్ 25న పంట నూర్పిడి చేశారు. అనంతరం 50 టార్పాలిన్లను అద్దెకు తీసుకుని ధాన్యాన్ని ఆరబెట్టారు. టార్పాలిన్లు, కార్మికులకు రోజుకు రూ.3,200 వరకు కూలీ చెల్లించారు. ధాన్యంలో తేమ 16.5 శాతం ఉండడంతో ప్రభుత్వం ప్రకటించిన రూ.1777 మద్దతు ధరకు కాకుండా రూ. 1250కు కొనుగోలు చేస్తామని రైతు సేవా సిబ్బంది చెప్పడంతో కౌలు రైతు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఆరబెట్టిన ధాన్యం రాసి వద్ద భార్య తన ఇద్దరు పిల్లలతో కలిసి పురుగుమందు తాగేందుకు కౌలు రైతు ప్రయత్నించారు. తోటి రైతులు గమనించి వారిని నిలువరించారు.

ధాన్యం కొనుగోలు చేయాలి : ఎపి కౌలు రైతు సంఘం

రైతుల వద్ద ఉన్న మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, కృష్ణాజిల్లా నాయకులు శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు సమస్యను పరిష్కరించడంలో రైతు సేవా కేంద్రాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. రంగుమారిన ధాన్యాన్ని తక్షణం కొనుగోలు చేయాలని, తేమశాతంపై నిబంధనలు సడలించి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వైఫల్యం

- ఎపి కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కృష్ణా జిల్లా, మొవ్వ మండలం, అయ్యంకి గ్రామంలో రైతు రాజులపాటి మోహనకృష్ణ ఆత్మహత్యాయత్నం ఘటన ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యాన్ని తెలియజేస్తుందని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ తెలిపింది. మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటనలు, ప్రకటనలు తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలు ఒక్కటంటే ఒక్కటి కూడా పరిష్కరించలేకపోతున్నారని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే స్థితికి ధాన్యం కొనుగోలు సమస్య వచ్చిందంటే ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సమస్యలపై బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. అన్ని సంఘాలతోనూ అఖిలపక్ష సమావేశాలు జరిపి క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలులో సమస్యలను పట్టించుకోకపోతే రానున్న కాలంలో రైతాంగం తీవ్ర ఆందోళనలకు సిద్ధమవుతారని తెలిపారు. ఎపి కౌలు రైతుల సంఘం రైతుల ఆందోళనకు, రైతాంగానికి అండగా మద్దుతు తెలియజేస్తుందన్నారు.

సంపద పెంచి జీతాలు అడగండి

- ఉద్యోగుల్లో నిబద్ధత అవసరం
- సీనియారిటీ, సిన్సియారిటీకి ప్రాధాన్యం
- ఉద్యోగులతో ఉప ముఖ్యమంత్రి పవన్ మాటామంతి

సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , హాజరు అయిన అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సంపద పెంచిన తర్వాత హక్కులు, జీతాల పెంపు గురించి మాట్లాడాలని ఉద్యోగులనుద్దేశించి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యా నించారు. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా అన్నీ ఒకేసారి చేయలేమన్న విషయాన్ని ఉద్యోగులు గుర్తించుకోవాలన్నారు. నిబంధనల ప్రకారం ఉద్యోగోన్నతులు కోరుకునే ఉద్యోగులు విధి నిర్వహణలో అదే స్థాయిలో నిబద్ధతతో పనిచేయడం ఎంతో అవసరమన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, ఇంజనీరింగ్ విభాగం, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు, సిబ్బందితో మాటామంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగోన్నతులు పొంది మీరు ఎంత సంబరపడ్డారో.. మీరు అందించే సేవల ద్వారా ప్రజలు కూడా అంతే ఆనందపడాలన్నారు. ప్రజలకు సేవలు అందించే క్రమంలో మీరంతా నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఏడాదిన్నర పాలనలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో ఎన్నో నూతన సంస్కరణలు అమలు చేశామని, ఉద్యోగుల భద్రత, హక్కుల పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో పెండింగ్ ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు వెంటనే చెల్లించాలని అధికారులకు ఆదేశించారు. 'పదోన్నతుల వ్యవహారంలో నేను కల్పించుకోను అని ముందే చెప్పాను. అయితే పాదర్శకతతో కూడిన పాలన కావాలని మాత్రమే కోరుకున్నాను. సీనియారిటీ, సిన్సియారిటీ ఆధారంగా నివేదికలు ఇవ్వాలని సూచించాను. బదిలీలు, ఉద్యోగోన్న తులపై ఎంతోమంది ఎమ్మెల్యేలు, మంత్రులు సిఫార్సు లెటర్లు ఇచ్చారు. సిఫార్సు పొందిన ఉద్యోగికి నిర్దేశిత ప్రమాణాలకు తగ్గ అర్హత ఉంటేనే దాన్ని ఆమోదించాలని చెప్పాను. ఏడాదిన్నర కాలంలో పది వేల మంది పైచిలుకు ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం.' అని అన్నారు. 13,350 గ్రామ పంచాయతీలను స్వతంత్ర పాలనా యూనిట్లుగా మార్చామని, పంచాయతీ కార్యదర్శి పేరును గ్రామ అభివృద్ధి అధికారి (విలేజ్ డెవలప్ మెంట్ ఆఫీసర్) గా మార్చామని చెప్పారు. పదివేల జనాభా దాటిన గ్రామ పంచాయతీలకు డిప్యూటీ ఎంపిడిఓ స్థాయి గెజిటెడ్ అధికారిని నియమించి మున్సిపాలిటీలతో సమాన అభివృద్ధి చేపట్టేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఉద్యోగులపై రాజకీయపరమైన దాడులను ఉపేక్షించబోమని, కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులను వేధిస్తే సహించబోమని హెచ్చరించారు. నేను జవాబుదారీతనంతో ఉంటానని, మీరు తప్పు చేయొద్దని అన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ కమిషనర్ ముత్యాలరాజు, ఆ శాఖ కమిషనర్ కృష్ణతేజ, గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ ఎక్విప్‌మెంట్ బ్యాంకు ఏర్పాటు

- పత్తి కొనుగోళ్ల ఇబ్బందులపై సిఎం అసహనం
- ధాన్యం, పత్తి, మిరప కొనుగోళ్లపై సమీక్ష

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వ్యవసాయానికి అవసరమైన ఆధునిక సాగు యంత్ర పరికరాల కోసం అగ్రికల్చర్ ఎక్విప్‌మెంట్ బ్యాంకును ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సాగు వ్యయం తగ్గేలా ఆధునిక యంత్ర పరికరాలను రైతులకు అందుబాటులోకి తేవాలని వ్యవసాయ శాఖాధికారులకు దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలో ధాన్యం, పత్తి, మిర్చితో సహా వివిధ వాణిజ్య పంటల కొనుగోళ్లపై బుధవారం సమీక్షించారు. శాస్త్రీయ విధానంలో పంటల సాగు ప్రణాళిక, వ్యవసాయంలో ఆధునిక యంత్రాలు, డ్రోన్ల వినియోగం ద్వారా సాగు వ్యయం తగ్గించాలని తద్వారా రైతులకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఓ వెబ్‌సైట్‌ను ప్రారంభించి పరికరాల వివరాలు తెలిపేలా సమాచారం ఉంచాలన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లలో ధాన్యం కొనుగోళ్లతోపాటు వివిధ పంటల కొనుగోళ్ళ, మార్కెటింగ్‌పై ఆయన దిశా నిర్దేశం చేశారు. పంటల సాగుకు వరికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ప్రజా ప్రతినిధులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు అండగా నిలబడాలని సూచించారు. రబీ సీజన్‌లో ప్రజలు తినే వెరైటీ వరి సాగుతోపాటు వాటి కొనుగోలు, అంతర్జాతీయంగా మార్కెటింగ్‌పై దృష్టి పెట్టాలని ఆదేశించారు.

పత్తి కొనుగోళ్లపై కేంద్రానికి లేఖ

రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ వ్యవహరిస్తున్న తీరు పట్ల సిఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. కపాస్ కిసాన్‌యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లకు సంబంధించినట్లు స్లాట్లు కేటాయింపు, ఇతర సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. రైతుల నుంచి పత్తి కొనుగోళ్లలో సమస్యల్ని సృష్టించొద్దని సిసిఐ అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి కేంద్రానికి లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. మిర్చి వంటి పంటలకు మార్కెట్ కల్పించే విషయంలో వివిధ విశ్లేషణ సంస్థలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం మార్కెట్‌కు అనుగుణంగా సుబాబుల్ రైతులకు ధర దక్కేలా చూడాలని సిఎం పేర్కొన్నారు. అరటి, నిమ్మ వంటి ఉద్యాన పంటలకు సంబంధించి కొనుగోలుదారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కనీస మద్దతు ధర దక్కేలా వాణిజ్య పంటల హార్వెస్టింగ్ ప్రక్రియలో రేషనలైజేషన్ విధానాన్ని పాటించాలని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ఉల్లి పంటకు నిధులు విడుదల చేయాలన్నారు. ఈ సమీక్షలో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

'పరకామణి' చోరీ కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

తిరుమల శ్రీవారి పరకామణిలో చోరీ కేసు దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన విషయాలను ఐటి, ఇడితో పంచుకోవాలని సిఐడి, ఎసిబి డిజిని హైకోర్టు ఆదేశించింది. చోరీపై దర్యాప్తు కొనసాగించాలని, ఎఫ్ఐఆర్ నమోదుకు చర్యలు తీసుకోవాలని డిజిలను ఆదేశించింది. దర్యాప్తు తీరును కూడా పంచుకోవాలంది. అనుమానాస్పద స్థితిలో మరణించిన పరకామణి అప్పటి అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ సతీష్ కుమార్ మృతదేహానికి నిర్వహించిన పోస్టుమార్టం నివేదికను సీల్డ్ కవర్‌లో అందజేయాలని సిఐడి డిజిని ఆదేశించింది. ఈ సమయంలో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసిన ఎపి సాధు పరిషత్ తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధరరావు స్పందిస్తూ, ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను సిఐడితోపాటు ఎసిబి కూడా చూస్తోందని, సమర్థవంతమైన దర్యాప్తు కోసం ఆ బాధ్యతల మొత్తాన్ని సిబిఐకి అప్పగించాలన్న వినతిని జస్టిస్ జి రామకృష్ణప్రసాద్ తోసిపుచ్చారు. ఇప్పటికే కేసు దర్యాప్తు చాలా వరకు పూర్తయిందని గుర్తు చేశారు. విచారణను ఈ నెల 16కు వాయిదా వేశారు.

'కడప మేయర్ ఎన్నిక నోటిఫికేషన్ సబబే'

ప్రజాశక్తి-అమరావతి

కడప మేయర్ ఎన్నికను నిలుపు చేసేందుకు హైకోర్టు బుధవారం అంగీకరించలేదు. మేయర్ ఎన్నిక నోటిఫికేషన్ ప్రక్రియను నిలిపివేయాలంటూ తాజా మాజీ మేయర్ సురేష్‌బాబు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ కొట్టివేశారు. మేయర్ ఎన్నికల నోటిఫికేషన్ చట్టబద్ధంగానే ఉందని తేల్చారు. కడప మేయర్ ఎన్నిక కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్‌ను సురేష్ సవాల్ చేసిన పిటిషన్‌లో ఉత్తర్వుల జారీకి నిరాకరించారు. తనను మేయర్ పదవి నుంచి తొలగిస్తూ వెలువడిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వెలువడాల్సి వుందని, మేయర్ ఎన్నికల నోటిఫికేషన్ చెల్లదని పిటిషనర్ వాదన. ఈ దశలో మేయర్ ఎన్నికలు నిర్వహిస్తే న్యాయపరమైన సమస్యలు వస్తాయన్న పిటిషనర్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యవహారంలో ఏవిధమైన సందిగ్ధతకు ఆస్కారం లేదని, మేయర్ ఎన్నిక నిమిత్తం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ చట్టబద్ధమేనని తీర్పు చెప్పింది.

ఎస్‌సి, ఎస్‌టిలపై కనికరం ఏది?

- ఏళ్లు గడుస్తున్నా రాయితీలు విడుదలలో జాప్యం
- ప్రభుత్వ వైఖరిపై విమర్శల వెల్లువ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు రాయితీల విడుదల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారితీస్తోంది. కొన్ని నెలలుగా రాయితీల కోసం ఎపిఐఐసి అధికారులకు, మంత్రులకు ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలు రాయితీల విడుదల కోసం నిరసనలు తెలియజేస్తున్నా ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడంతో పారిశ్రాకవేత్తల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారుతుంది. ప్రభుత్వ పెద్దలు పలు వేదికలపై ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెబుతున్నా.. వాస్తవ పరిస్థితులు ఇందుకు పూర్తి భిన్నంగా కనిపిస్తున్నాయి. వారికి రావాల్సిన బాకాయిల కోసం వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడమే ఇందుకు నిదర్శనం. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల మంది ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు 2022 నుంచి రాయితీల రూపంలో రూ.760 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఇంత తక్కువ మొత్తం విడుదల చేసే విషయంలో కూడా ప్రభుత్వం దళిత, గిరిజనులను ఇబ్బందులకు గురిచేయడం రాష్ట్రంలోని ఈ వర్గాలకు జరుగుతున్న అన్యాయానికి నిదర్శనంగా దళిత గిరిజన సంఘాలు విమర్శిస్తున్నాయి. ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు రాయితీల విడుదలలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యానికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి, ఎస్‌టి ఎంట్రప్రెన్యూర్స్ అసోసియేషన్ (జెఎసి) ఆధ్వర్యాన 7 రోజులుగా పారిశ్రామికవేత్తలకు కుటుంబాలతో సహా మంగళగిరిలోని ఎపిఐఐసి కార్యాలయం వద్ద నిరసన దీక్షలు నిర్వహిస్తున్నా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి నెలకొంది. కనీసం రూ.2 లక్షల నుంచి రూ.కోటి వరకూ రాయితీలు విడుదల చేయాల్సి ఉంది. రాజకీయ కారణాలు, నిధుల మళ్లింపు తదితర కారణాలతో నిధులు విడుదల చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం రాయితీలు ఇవ్వకపోవడంతో బ్యాంకులకు నెలవారీ ఇఎంఐలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో చేపట్టిన పరిశ్రమలను మూత వేయాల్సిన పరిస్థితి నెలకొందంటున్నారు.

పోలీసుల తీరుపై ఆగ్రహం

దీక్షలో పాల్గొన్న మహిళలు ఎపిఐఐసి కార్యాలయంలో మరుగుదొడ్లు వినియోగించుకునేందుకు గత రెండు రోజులుగా సెక్యూరిటీ సిబ్బంది, పోలీసులు అనుమతించకపోవడం తీవ్ర అసహనానికి గురయ్యారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో చివరికి మహిళా పోలీసును వెంట తీసుకువెళ్లేందుకు అనుమతిస్తే లోపలికి పంపేందుకు అంగీకరించారు. దీంతో పిరిస్థితి కొంత సద్దుమణిగింది. పోలీసుల తీరును ఎస్‌సి, ఎస్‌టి సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సరైన చర్య కాదన్నారు.

ఆందోళన కొనసాగిస్తాం..

ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తల దీక్షా శిబిరం వద్దకు పరిశ్రమలశాఖ మంత్రి టిజి భరత్ బుధవారం రావడంతో దీక్ష చేస్తున్న పారిశ్రామికవేత్తలు తమకు రావాల్సిన రాయితీలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ విషయంపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో తమ దీక్షను కొనసాగించాలని జెఎసి నిర్ణయించింది.

మంత్రి వచ్చి సమస్య పరిష్కరిస్తారని ఎదురుచూసిన తమకు తీవ్ర నిరాశే మిగిల్చారని వాపోయారు. మాకు ఇవ్వాల్సిన నిధులు ఏమయ్యాయని మంత్రిని ప్రశ్నించినా ఆయన సమాధానం ఇవ్వలేదన్నారు.

రెండేళ్ల కింద మంజూరైనా నేటికీ విడుదల చేయలేదు

హయ్యర్ బస్సులు నడిపే వ్యాపారం చేస్తున్న మా సంస్థ రాఘవేంద్ర ట్రావెల్స్‌కు 2024 జనవరిలో రాయితీ రూ.45 లక్షలు మంజూరైనా నేటికీ విడుదల చేయలేదు. 2022 నుంచి ఈ పరిశ్రమ నిర్వహిస్తు న్నాం. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాం. పని చేస్తున్న సిబ్బందికీ జీతాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నాం. పరిశ్రమను వదిలి వచ్చి ఎపిఐఐసి కార్యాలయం వద్ద పడిగాపులు పడుతున్నాం.

కారెం సత్యనారాయణమ్మ (రాఘవేంద్ర ట్రావెల్స్) అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐనవెల్లి మండలం

రేపు.. మాపు అంటూ కాలక్షేపం..

లారీలను కొనుగోలు చేసి నడుపుతున్నామని, 2022లో గాడ్ గిఫ్ట్ లారీ సర్వీసెస్ పేరుతో ప్రారంభించిన పరిశ్రమకు రాయితీ రూపంలో రూ.50 లక్షల వరకూ మంజూరైనా ఒక్క రూపాయి విడుదల చేయలేదు. అధికారులను అడిగితే రేపు, మాపు అంటూ కాలం వెళ్ల బుచ్చుతున్నారు. బ్యాంకు ఇఎంఐలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ప్రభుత్వం అందుకుంటే తప్ప సంస్థను నిర్వహించలేం.

పి నాగలక్ష్మి (గాడ్ గిఫ్ట్ లారీ సర్వీసెస్) కాకినాడ (జిల్లా)

రుణాలు చెల్లించాలిని బ్యాంకు అధికారుల ఒత్తిడి..

ఎర్త్ మూవర్స్, లారీలతో చిన్న పరిశ్రమను నిర్వహిస్తున్నా, 2022లోనే మా సంస్థకు రూ.48 లక్షలు రాయితీ మంజూరైంది. నేటికీ విడుదల చేయలేదు. రుణాలు చెల్లించాలని బ్యాంకు అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. రాయితీ విడుదలైతే రుణాలు చెల్లించాలని వేచి చూస్తున్నాం. 3 ఏళ్లు గడిచినా పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు. ఏం చేయాలో అర్థం కాని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాం

వి మేరీ (వేమగిరి శివ ఎర్త్ మూవర్స్), రాజమండ్రి

సందడిగా బాలోత్సవం

- జానపద నృత్యాలు, దేశభక్తి గీతాలతో అలరించిన విద్యార్థులు
- పిల్లల పండుగను మరింత విస్తరిస్తాం : స్వరూపరాణి

విజయవాడలో సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - యంత్రాంగం

కోలాటం, జానపద నృత్యాలు, దేశభక్తి గీతాలు, తెలుగు పద్యాలతో సందడిగా బాలోత్సవం కొనసాగింది. అమరావతి బాలోత్సవానికి కొత్తగూడెం బాలోత్సవం స్ఫూర్తి అని అమరావతి బాలోత్సవం నాయకులు స్వరూపరాణి అన్నారు. కర్నూలు నగర శివారులోని మాంటిస్సోరి ఇండస్ పాఠశాలలో ప్రారంభమైన ఐదవ కర్నూలు బాలోత్సవం బుధవారం ఘనంగా ముగిసింది. విద్యార్థులకు చిత్రలేఖనం, కథ చెప్పడం, తెలుగులో మాట్లాడడం, కార్టూన్ వేయడం, రైమ్స్ చెప్పడం, జానపద నృత్యాలు, కోలాటం, సంగీత వాయిద్య ప్రదర్శన పోటీలు నిర్వహించారు. చివరి రోజు బాలోత్సవం అధ్యక్షులు జంధ్యాల రఘుబాబు అధ్యక్షతన ముగింపు సభ నిర్వహించారు. స్వరూపరాణి మాట్లాడుతూ.. బాలోత్సవాలను మరింత విస్తరిస్తామని చెప్పారు. బాలోత్సవం కర్నూలు జిల్లా గౌరవాధ్యక్షులు జి.పుల్లయ్య మాట్లాడుతూ.. చదువుతో పాటు నైపుణ్యం పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాలోత్సవం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ధనుంజయ మాట్లాడుతూ... మార్కులను నైపుణ్యంగా చూడకుండా ప్రతిభను నైపుణ్యంగా చూడాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాల ప్రాంగణం సందడి, కోలాహలంగా నెలకొంది. చిత్రలేఖనం, తెలుగు డిక్టేషన్ విభాగాలలో పోటీలు జరిగాయి. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో బెస్ట్ ఫ్రమ్ వేస్ట్ అంశంపై నిర్వహించిన పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. పనికిరాని వస్తువులతో ఇంటిని అలంకరించుకునేలా తయారు చేసి తమ సృజనాత్మకతను చాటుకున్నారు. చివరగా తెలుగు, ఇంగ్లీషు విభాగాల్లో పద్యాలు చెప్పి ఎందులోనైనా తమకు తామే పోటీ అన్నట్లుగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. విశాఖలోని సెయింట్ ఆంథోనీ తెలుగు మీడియం ప్రైమరీ స్కూల్‌లో నిర్వహిస్తున్న విశాఖ బాలోత్సవం అందరినీ ఆకట్టుకుం టోంది. వార్తా రచన, కథా రచన, కవితా రచన, కథా విశ్లేషణ, డిబేట్ (టీమ్), వక్తృత్వం (తెలుగు, ఇంగ్లీష్), అంతర్జాలంలో అన్వేషణ, మెమొరీ టెస్ట్ వంటి అంశాల్లో పోటీలు సాగాయి. 'దేశభక్తి - విద్యార్థుల బాధ్యత', 'దేశ భవిష్యత్తు - యువత చేతుల్లోనే' అన్న అంశాలపై పలువురు విద్యార్థులు చైతన్య పూరిత ప్రసంగాలు చేశారు.

ఎనిమిది గంటల పనిదినం

మేడే త్యాగాల ఫలితం

'మమ్మల్ని ఉరితీస్తే ఈ మంటలు ఆరిపోతాయనుకుంటున్నారా? అదిగో అక్కడ, ఇక్కడ, ఆ మూల, ఈ మూల, మీ వెనుక, మీ ముందు అన్నిచోట్లా జ్వాలలు రేగుతాయి. ఇది అంతర్వాహిని. దీనిని ఆర్పడం మీతరం కాదు' ఎనిమిది గంటల పనిదినం సాధన కోసం చికాగోలో ఉరికంబానికి వేలాడిన స్పిన్ చేసిన గర్జన ఇది! 1886వ సంవత్సరం మే నెలలో ప్రారంభమైన ఆ పోరాటాన్ని అణచివేయడానికి అమెరికన్ ప్రభుత్వం పెద్దఎత్తున దమనకాండకు పాల్పడింది. స్పిన్‌ను, మరో ముగ్గురిని ఉరితీసింది. ఆ మహత్తర పోరాటంలోనే శ్రమ జీవుల స్వేచ్ఛా పతాక ఎర్రజెండా ఆవిర్భవించింది! ఎనిమిది గంటల పనిదినంపై ప్రస్తుతం పెద్ద ఎత్తున దాడి జరుగుతోంది. పది నుంచి పన్నెండు వరకు వీలైతే ఇంకా ఎక్కువగా పనిగంటలు పెంచాలని కార్పొరేట్ శక్తులు వాదిస్తున్నాయి. ఆ శక్తులపై ఆధారపడి మనుగడ సాగిస్తున్న ప్రభుతాలు సైతం కార్పొరేట్ వాదనకు తానా తందానా అంటూ కార్మిక చట్టాలను మార్చివేస్తున్నాయి. ఇప్పటికే అనేక రంగాల్లో ఎనిమిది గంటల పనిదినం అదృశ్యమైపోయింది! ఉక్కు నగరం విశాఖలో భారత కార్మికవర్గ ఐక్య పోరాట పతాక సిఐటియు అఖిల భారత మహాసభ జరగనున్న నేపథ్యంలో ఎనిమిది గంటల పనిదినం కోసం సాగిన పోరాటాలు, చేసిన త్యాగాల కథనం క్లుప్తంగా

'హే మార్కెట్' వీరులు



1886వ సంవత్సరం మే ఒకటవ తేదిన హే మార్కెట్‌లో కార్మికుల ఆందోళన ... ఆ సమావేశానికి కార్మికులను ఆహ్వానిస్తూ వేసిన కరపత్రం

పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల్లా చూసేవారు. అధిక లాభార్జనే ధ్యేయంగా 6, 7 సంవత్సరాల వయసు గల పిల్లలచేత కూడా పనులు చేయించేవారు. బాల కార్మికుల చేత కొందరు యంత్రాల వద్ద కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిచేయించేవారు. క్షణం సేపు ఆదమరిస్తే ఆ పసికందుల వీపుల కొరడాల మోత మోగేది! రోజుకు 16 గంటల పాటు కార్మికులు పనిచేయాల్సివచ్చేది. కొందరు పెట్టుబడిదారులు 20 గంటలు కూడా పనిచేయించేవారు. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియాలో చెప్పులు కుట్టే కార్మికులు సమ్మె చేసినప్పుడు జరిగిన విచారణలో 20 గంటల అమానుష పని ఉదంతం వెలుగులోకి వచ్చింది. అతి తక్కువ జీతాలు, భద్రత, సౌకర్యాలు ఏమాత్రం లేని పరిస్థితులు అత్యంత సాధారణం! పని చేస్తున్నప్పుడు కొంచెం అటూ, ఇటూ కదలినా అమానుష శిక్షలు విధించేవారు. ఈ పీడనకు, దోపిడికి యంత్రాలే కారణమని భావించిన కొందరు కార్మికులు రెచ్చిపోయి వాటిని ధ్వంసం చేసేవారు. యంత్రభూతాలపై ఈ విధ్వంస కాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. అయితే, త్వరలోనే తమ కష్టాలకు కారణం ఫ్యాక్టరీల యజమానులు, వారి లాభాపేక్ష అని కార్మికులు గుర్తించారు. దీంతో ఆ దోపిడి వర్గానికి వ్యతిరేకంగా పోరాటానికి దిగారు. 19వ శతాబ్దం ప్రారంభంలోనే 10 గంటల పనిదినం కోసం అమెరికాలోని ప్రతి పారిశ్రామిక కేంద్రంలోనూ సమ్మెలు చెలరేగాయి. అమెరికన్ ప్రభుత్వం 1837లో 10 గంటల పనిదినాన్ని నిర్ణయిస్తూ శాసనంచేసింది. ఈవిషయం అట్లాంటిక్ మహాసముద్రం దాటి యూరప్ ఖండంలోని కార్మికులను ఉత్తేజపరిచింది. దీంతో అక్కడా ఉద్యమాలు చెలరేగాయి. అనేక దేశాలు ఆ దిశలో చట్టాలు చేశాయి కానీ, ఆచరణ మాత్రం భిన్నంగానే సాగింది. దీంతో కార్మికుల జీవితాల్లో ఎటువంటి మార్పు చోటుచేసుకోలేదు. 1881లో అమెరికాలోని చికాగోలో వివిధ కార్మిక సంఘాలు కలిసి 'అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్'గా ఏర్పడ్డాయి. 1884 అక్టోబర్ ఏడవ తేదిన ఈ సమాఖ్య 8 గంటల పనిదినం కోసం మొదటిసారిగా చారిత్రాత్మక తీర్మానాన్ని చేసింది. 1886 మే ఒకటవ తేదిన అమెరికా అంతటా ఆ హక్కును సాధించడం కోసం సమ్మె పోరాటాలను చేయాలని కూడా నిర్ణయించారు. దీనికి సన్నాహంగా 1885–86 మధ్యకాలంలో జరిగిన పోరాటాల్లో లక్షలాది మంది భాగస్వాములయ్యారు.

చారిత్రాత్మక పోరాటం ఇలా...

అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ పిలుపునిచ్చిన మే ఒకటవ తేదికి ఒకరోజు ముందే చికాగోలో వేలాదిమంది కార్మికులు రోడ్లమీదకు వచ్చారు. భారీ ప్రదర్శన నిర్వహించారు. మే ఒకటవ తేదిన సమ్మెలో 3.50 లక్షల మంది కార్మికులు భాగస్వాములయ్యారు. నగర వీధులన్నీ కార్మికులతో కిక్కిరిసిపోయాయి. ఆ తరువాత కూడా సమ్మె కొనసాగింది. ఎక్కడ చూసినా 8 గంటల పనిదినం నినాదం మారుమ్రోగేది. 3వ తేదీ శాంతియుతంగా సమ్మె చేస్తున్న కార్మికులపై అమెరికన్ పోలీసులు కాల్పులు జరిపి ఆరుగురిని బలి తీసుకున్నారు. ఈ దారుణ దమనకాండకు నిరసన తెలపడానికి 4వ తేదీ చికాగోలోని హే మార్కెట్‌లో కార్మికులు పెద్ద సభ జరిపారు. ఈ సభ మీద పోలీసులు విరుచుకుపడ్డారు. ఆ సమయంలోనే సభలో ఒక బాంబు పేలి పోలీస్ సార్జెంట్ మరణించాడు. దీనికి సాకుగా తీసుకుని పోలీసులు నిరాయుధులైన ప్రజలపై కత్తులతోనూ, తుపాకీ చివర ఉండే సన్నీలతోనూ స్వైర విహారం చేశారు. దీనిని కార్మికులు సంఘటితంగా ప్రతిఘటించారు. ఈ ఘర్షణలో ఏడుగురు పోలీసులు, నలుగురు కార్మికులు మరణించారు. హే మార్కెట్ ప్రాంతమంతా కార్మికుల రక్తం ఏరులై పారింది. ఆ రక్తపు ధారల నుండే ప్రపంచ కార్మిక పోరాట పతాకం ఎర్రజెండా ఆవిర్భవించింది. ఈ సంఘటనపై విచారణ జరిపిన అమెరికన్ ప్రభుత్వం పార్సన్, స్పిన్, ఫిషర్, ఏంగెల్స్ అనే కార్మిక నాయకుల్ని ఉరి తీసింది. అలా 1886 మే 1వ తేదీ కార్మికవర్గ విప్లవ చరిత్రలో రక్తాక్షరాలతో లిఖించబడింది. చికాగో కేంద్రంగా జరిగిన ఆ పోరాటం ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించింది. ఈ పోరాట ఫలితంగానే ఎనిమిది గంటల పనిదినం ఆచరణలోకి వచ్చింది. రష్యాలో విప్లవం విజయవంతమైన తరువాత లెనిన్ నాయకత్వంలోని కమ్యూనిస్టు ప్రభుత్వం తొలి డిక్రీలోనే ఎనిమిది గంటల పని దినాన్ని అమలులోకి తీసుకువచ్చింది. అలా ఎన్నో త్యాగాలతో హక్కుగా దఖలు పడిన ఎనిమిది గంటల పనిదినానికి కార్పొరేట్ల మితిమీరిన లాభాపేక్ష కారణంగా ఇప్పుడు మళ్లీ ముప్పు ముంచుకొచ్చింది. ఐక్య పోరాటాలతోనే ఆ హక్కును పరిరక్షించుకోగలం.

ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయండి

- రాష్ట్రంలో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి- యంత్రాంగం

విశాఖలో ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు జరగనున్న సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధవారం విస్తృత ప్రచారం జరిగింది. ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. ఉమ్మడి విశాఖలో ప్రచారం ఊపందుకుంటోంది. అనకాపల్లి పట్టణంలో ప్రచారం నిర్వహించడంతోపాటు మహాసభ నిర్వహణకు విరాళాలు సేకరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్ పాల్గొన్నారు. అచ్యుతాపురంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం సాధ్యమన్నారు. ఈ నెల 27 నుంచి సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభమవుతాయని, జనవరి నాలుగున విశాఖలోని ఆర్‌కె బీచ్‌లో లక్ష మందితో బహిరంగ సభ జరగనుందని, సినీ నటులు ప్రకాష్ రాజ్, కమల్ హాసన్, గాయకులు, రచయితలు గోరెటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ, మంగ్లీ తదితర ప్రముఖులు హాజరు కానున్నారని తెలిపారు. కశింకోట మండలం తాళ్లపాలెంలో సిఐటియు మహాసభ పోస్టర్‌ను ముఠా కార్మికులు ఆవిష్కరించారు. రాంబిల్లి మండలంలో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకరరావు పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర, పెనుగొండ మండలాల్లో మహాసభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో వక్తలు మాట్లాడుతూ విశాఖలో జనవరి నాలుగున జరిగే బహిరంగ సభకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలంలోని అంబేద్కర్ కూడలిలోనూ, కంచిలి, కాశీబుగ్గలోనూ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో ప్రజల నుంచి విరాళాలు సేకరిస్తూ ప్రచారం

పెంచలయ్య జీవితం స్ఫూర్తిదాయకం

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-నెల్లూరు

మాదకద్రవ్యాలకు బానిసలు కారాదంటూ తన పాటలతో.. డప్పు వాయిద్యంతో యువతను చైతన్యపరుస్తూ స్ఫూర్తివంతమైన సందేశానిచ్చిన ప్రజానాట్యమండలి కళాకారుడు కె.పెంచలయ్య ఆశయం గొప్పదని, చరిత్రలో నిలిచిపోతారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి. రమాదేవి అన్నారు. కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు ఆర్‌డిటి కాలనీలో సిపిఎం నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో పెంచలయ్య సంతాప సభ నిర్వహించారు. సభకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.పెంచలనర్సయ్య అధ్యక్షత వహించారు. రమాదేవి మాట్లాడుతూ... గంజాయికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ప్రాణాలు కోల్పోయిన పెంచలయ్య జీవితం ఒక స్ఫూర్తిదాయకంగా మారిందన్నారు. గతంలో సారా వ్యతిరేక ఉద్యమం నిర్వహించిన దూబగుంట రోశమ్మ ప్రపంచ వ్యాప్తంగా ఏ విధంగా గుర్తింపు పొందినదో.. అంతటి స్థాయికి పెంచలయ్య చేరుకున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అటువంటి వ్యక్తిని స్మరించుకుంటూ, గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల రహితంగా జిల్లాను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఆ విధంగా జిల్లాను తీర్చిదిద్దిన రోజు పెంచలయ్యకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ.. ప్రజానాట్యమండలి కళాకారుడు దారుణంగా హత్యగావించబడితే రాష్ట్ర ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి ఈ ఘటనపై మాట్లాడకపోవడం దారుణమన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ.. పెంచలయ్య ఆశయ సాధన కోసం, గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కె. పెంచలయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, కె.అజయ్‌కుమార్, ఎం.పుల్లయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, కెవిపిఎస్, ప్రజానాట్యమండలి, డివైఎఫ్ఐ, ఎస్‌సి, ఎస్‌టి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంతాప సభలో మాట్లాడుతున్న రమాదేవి, వేదికపై నాయకులు

కొటియా గ్రామాలకు రక్షణ కల్పించాలి

- అక్రమ మైనింగ్ అనుమతులు రద్దుచేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-పార్వతీపురం

పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఉన్న 21 కొటియా గిరిజన గ్రామాలకు రక్షణ కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు డిమాండ్ చేశారు. .పార్వతీపురం జిల్లాలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎగువసెంబి, దిగువసెంబి, గంజాయిబద్ర గ్రామాల్లో ఉన్న బాక్సైట్ గనులను కొల్లగొట్టడానికి 1,745 ఎకరాల భూమిని దిలీప్ బిల్డ్ కాన్ లిమిటెడ్ అనే ప్రయివేట్ సంస్థకు 50 ఏళ్లకు ఒడిశా ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని తెలిపారు.ఆ భూముల్లో మైనింగ్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం చాలా దుర్మార్గమని అన్నారు. కొటియా సమస్య అనేక సంవత్సరాల నుంచి వివాదాస్పదంగా ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వమూ పరిష్కారం చేయడంలేదని చెప్పారు. ఒడిశాలో బిజెపి, ఆంధ్రాలో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో సమస్య పరిష్కారమవుతుందని కొటియా గిరిజనులు ఆశించారని, కానీ ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడంలేదని విమర్శించారు. దాదాపు ఐదు దశాబ్దాలుగా సుప్రీంకోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు అమల్లో ఉన్నాయని గుర్తుచేశారు. కొటియా సమస్య పరిష్కరించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన స్టేటస్‌కో ఉత్తర్వులు అమలు చేసి, ఒడిశా, ఆంధ్రా ప్రభుత్వాలు ఆ గ్రామాలను అభివృద్ధి చేయాలని సిపిఎం, ఆదివాసీ గిరిజన సంఘం అనేక సందర్భాల్లో.. పాదయాత్రలు, ధర్నాలు చేశాయని గుర్తు చేశారు. స్థానిక మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయలేదన్నారు. కొటియా గ్రామాల ప్రజలు ఒడిశా పథకాలను తిరస్కరించినా ఎపి ప్రభుత్వం దన్నుగా నిలవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొటియా గ్రామాల గిరిజనుల మనోభావాలను పరిగణనలోకి తీసుకొని, వారు ఆంధ్రాలోనే ఉండేలా రక్షణ కల్పించాలని కోరారు. షెడ్యూల్డ్ ప్రాంతమైన కొటియా గ్రామాల్లో ఒడిశా ప్రభుత్వం ఇచ్చిన అక్రమ మైనింగ్ అనుమతులు రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌వై నాయుడు, కె రామస్వామి పాల్గొన్నారు.

31 ప్రభుత్వ శాఖలకు నేటికీ అందని జీతాలు

- ఎపిజిఇఎ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఉద్యోగులు జీతం, పెన్షన్ పైనే ఆధారపడి ఉంటారని, వారికి నెల మొదటి రోజున జీతాలు రాకపోతే పరిస్థితి ఏమిటని ఎపిజిఇఎ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఆర్ సూర్యనారాయణ, ఎం రమేష్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. నెల ప్రారంభమై 10 రోజులైనప్పటికీ నేటికీ 31 ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులకు సుమారు రూ.800 కోట్ల నుంచి రూ.వెయ్యి కోట్ల మేర జీతాలు జమకాలేదన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఎటువంటి వివరణ ఇవ్వలేదని, అధికారిక ప్రకటన చేయలేదని, ఇది ఆర్థికశాఖ బాధ్యతా రాహిత్యమేనని విమర్శించారు. నూటికి 90 శాతం ఉద్యోగులు, పెన్షనర్లు హౌసింగ్ లోన్లు, పిల్లల ఎడ్యుకేషన్ లోన్లు, వెహికల్ లోన్లు, ఇంటి అద్దెలు, ఆరోగ్య సంరక్షణకు వైద్యఖర్చులు ఉంటాయని, నెల మొదటి రోజున జీతాలు రాకపోవడంతో ఉద్యోగుల జీవన ప్రమాణాలపై ప్రభావం పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

జిఎస్‌డిపి పెరిగితే ఖజానా ఖాళీ ఏమిటి?

- వైసిపి నాయకులు సతీష్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర జిఎస్‌డిపి పెరిగితే ఆదాయం పెరగాలని, ప్రభుత్వం మాత్రం ఖజానా ఖాళీ అయిందని చెబుతోందని వైసిపి నాయకులు సతీస్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ అయిందన్నారు. ఎన్నికల హామీల్లో ఒక్కటైనా సక్రమంగా అమలు చేశారా? అని ప్రశ్నించారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారని, నెలకు మూడు వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని, ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. మహిళలకు రూ.1,500 ఇస్తామని చెప్పినా ఇవ్వలేదని తెలిపారు. ఉచిత బస్సు పథకానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు.

18న గవర్నరుతో జగన్ భేటీ

రాష్ట్రంలో కొత్త మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి సేకరించిన కోటి సంతకాలను గవర్నరు అబ్దుల్ నజీర్‌కు ఈ నెల 18న మాజీ సిఎం జగన్ అందజేయనున్నారు. వాస్తవంగా 17న అపాయింట్‌మెంట్ ఇచ్చినా అనివార్య కారణాలు వల్ల 18వ తేదీకి మార్పు చేశారు.

అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

18న గవర్నర్‌కు కోటి సంతకాల సేకరణ పత్రాలు అప్పగింత

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం కాకుండా పోరాడుతాం: బొత్స

ప్రజాశక్తి-కంటోన్మెంట్ (విజయనగరం జిల్లా)

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.2.5 లక్షల కోట్లు అప్పులు చేసిందని, ఆ డబ్బులను వేటికి ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. విజయనగరంలోని వైసిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడం దుర్మార్గమన్నారు.

పేదలకు మెరుగైన వైద్య, విద్య అభ్యసించాలంటే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఈ కళాశాలలకు రూ.ఎనిమిది వేల కోట్లు అవసరమని భావించి రూ.1800 కోట్లు ఖర్చు చేశామని, మిగతా డబ్బులు ఖర్చు చేస్తే ఈ 17 కళాశాలలు ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయని తెలిపారు. ఈ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 175 నియోజకవర్గాల్లో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు, విద్యావేత్తలు, యువత స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేశారన్నారు. గుర్ల మండలంలోని ప్రజలు స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై వ్యతిరేకిస్తే దానిని ఆపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రులకు లేఖ రాశానన్నారు. ఈ స్టీల్‌ప్లాంట్ విషయమై శాసనమండలిలో ప్రస్తావిస్తానని తెలిపారు.

అంగన్వాడీలకు కనీస వేతనాలివ్వాలి : సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య కోరారు. ఈ మేరకు సిఎం చంద్రబాబుకు ఆయన బుధవారం లేఖ రాశారు. 50 ఏళ్లు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడీ వర్కర్లు అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషణ ట్రాకర్, బాల సంజీవిని వంటి యాప్‌ల వల్ల పని భారంతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. రాష్ట్రంలో అంగన్వాడీలకు వేతనాలు నెలకు రూ.11,500 మాత్రమేనన్నారు. వీరికి గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వేతనాల పెంపు సహా సమస్యలను పరిష్కరించాలని కోరారు. టిడిపి ప్రతిక్షంలో ఉండగా అంగన్వాడీల సమ్మెను బలపరిచి, వారి డిమాండ్లు న్యాయమైనవని ప్రకటించారని, అధికారంలోకి వచ్చిన అనంతరం వేతనాల పెంపు, గ్రాట్యూటీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గుజరాత్ తరహాలో అంగన్వాడీ వర్కర్లకు రూ.24,800, హెల్పర్లకు రూ.20,300 వేతనాలు పెంచి చెల్లించాలని లేఖలో కోరారు.

భారత్‌లో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు

- 2030 నాటికి వ్యయం
- ఎఐతో ఎగుమతులకు మద్దతు
- అమెజాన్ ఇండియా వెల్లడి



న్యూఢిల్లీ : దిగ్గజ ఇ-కామర్స్ కంపెనీ అమెజాన్ ఇండియా భారత్‌లో భారీగా విస్తరించనున్నట్లు తెలిపింది. 2030 నాటికి దేశంలో 35 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.3.15 లక్షల కోట్లు) పెట్టుబడులను ప్రకటించింది. దీని ద్వారా అదనంగా 10 లక్షల ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపింది. బుధవారం న్యూఢిల్లీలో నిర్వహించిన అమెజాన్ ఆరో సంభవ్ సమ్మిట్‌లో ఈ మేరకు కీలక ప్రకటన చేసింది.

ఈ కార్యక్రమంలో అమెజాన్ ఎమర్జింగ్ మార్కెట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ అగర్వాల్ మాట్లాడుతూ.. 2010లో భారత మార్కెట్‌లోకి అడుగుపెట్టినప్పటి నుంచి చేసిన సుమారు 40 బిలియన్ డాలర్ల పెట్టుబడికి ఇది అదనంగా ఉంటుందని తెలిపారు. తమ వ్యాపార సంస్థ ప్రస్తుతం 38 లక్షల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధిని కల్పిస్తుందన్నారు. కంపెనీ తన దీర్ఘకాలిక భారత వ్యూహాన్ని కొన్ని ప్రధాన విభాగాల్లో కేంద్రీకరించినట్లు చెప్పారు. అమెజాన్ నేతృత్వంలో ఎఐ, డిజిటలైజేషన్, భారతీయ ఎగుమతులను పెంచడం, ఉపాధి అవకాశాల విస్తరణపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నామన్నారు. ఇది భారతదేశం డిజిటల్, తయారీ ఎకోసిస్టమ్‌ల్లో తమ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేయనుందన్నారు. ఈ ప్రయత్నాలు 1.2 కోట్ల చిన్న వ్యాపారాలను డిజిటలైజేషన్‌వైపు మళ్లించినట్లు చెప్పారు. ఈ క్రమంలో కొత్తగా ప్రకటించిన 10 లక్షల ఉద్యోగాల లక్ష్యం అమెజాన్ విస్తరిస్తున్న డెలివరీ నెట్‌వర్క్‌లు, తయారీ, ప్యాకేజింగ్, రవాణా, సర్వీసులకు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. లక్షలాది మంది భారతీయులకు ఎఐను అందుబాటులోకి తీసుకురావాలని కోరుకుంటున్నామన్నారు. కేవలం ప్యాకేజింగ్, లాజిస్టిక్ విభాగాల్లోనే కాకుండా ఇతర విభాగాల్లోనూ ఉద్యోగాలను కల్పించనున్నట్లు తెలిపారు. 2030 నాటికి మా ఇ-కామర్స్ ఎగుమతులను నాలుగు రెట్లు పెంచి 80 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అమెజాన్ ఇండియా ఉన్నతాధికారులు ఉదిత్ మదన్, సమీర్ కుమార్, ధర్మేష్ మెహత్ పాల్గొన్నారు.

కియా కొత్త సెల్టోస్ ఆవిష్కరణ

- సంక్రాంతి నుంచి డెలివరీలు

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

కియా కొత్త సెల్టోస్‌ను విడుదల చేస్తోన్న అతుల్ సూద్, సన్‌హక్ పార్క్

ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా తన రెండో జనరేషన్ సెల్టోస్‌ను విడుదల చేసింది. బుధవారం హైదరాబాద్‌లో దీనిని కియా ఇండియా చీఫ్ సేల్స్ ఆఫీసర్ సన్‌హక్ పార్క్, మార్కెటింగ్, సేల్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. మిడ్‌సైజ్ ఎస్‌యువిలో ఇది గట్టిపోటీని ఇవ్వనుందన్నారు. గురువారం నుంచి రూ.25వేలు చెల్లించి బుకింగ్ చేసుకోవచ్చన్నారు. డిసెంబర్ మధ్య నుంచి డెలివరీలను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కారు ధరను జనవరి 2న కంపెనీ వెల్లడించనుంది. పాత సెల్టోస్‌కు ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్ పరంగా కొన్ని మార్పులు చేసి.. అధునిక టెక్నాలజీతో తాజాగా తీసుకొచ్చింది. పనోరమిక్ సన్‌రూఫ్, ఇంటిగ్రేటెడ్ రియర్ స్పాయిలర్, షార్క్ ఫిన్ యాంటెన్నా, మొత్తం 10 బాడీ పెయింట్ ఆప్షన్లతో తీసుకొచ్చింది. 1.5 లీటర్ నేచరల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్‌తో ఈ సెగ్మెంట్‌లో 4,460 మిల్లీమీటర్లతో అత్యంత పొడవైన కారు ఇదేనని వారు తెలిపారు. 6 ఎయిర్‌బ్యాగులు, ఈఎస్‌పి, హిల్ స్టార్ట్ అసిస్ట్, అన్ని వీల్స్‌కు డిస్కు బ్రేకులు, 360-డిగ్రీ కెమెరా, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, ఒటిఎ అప్‌డేట్లతో కూడిన రిమోట్ కంట్రోల్ వంటివి ఉన్నాయన్నారు.

మార్కెట్లను వీడని నష్టాలు..

- సెన్సెక్స్ 275 పాయింట్ల పతనం

ముంబయి : భారత స్టాక్ మార్కెట్లలో వరుస నష్టాలు కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల ప్రకటన వేళ అమ్మకాల ఒత్తిడి చోటు చేసుకోవడంతో వరుసగా మూడో రోజూ ప్రతికూలతను చవి చూశాయి. బుధవారం సెషన్‌లో బిఎస్ఇ సెన్సెక్స్ 275.01 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 84,391.27కు పరిమితమయ్యింది, ఎన్ఎస్ఇ నిఫ్టీ 81.65 పాయింట్లు లేదా 0.32 శాతం తగ్గి 25,758 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ట్రెంట్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉండగా.. టాటా స్టీల్, సన్‌ఫార్మా, ఐటిసి, ఎన్‌టిపిసి, రిలయన్స్ షేర్లు లాభపడ్డాయి. నిఫ్టీలో మిడ్‌క్యాప్ సూచీ 1.12 శాతం, స్మాల్ క్యాప్ 0.90 శాతం చొప్పున నష్టపోయాయి.

ఐసిఐసిఐ ప్రూ లైఫ్ 99.33 శాతం క్లెయింల పరిష్కారం

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) ప్రథమార్థంలో తాము 99.33 శాతం క్లెయిమ్‌లను పరిష్కరించామని ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తెలిపింది. ముఖ్యంగా సగటు క్లెయిమ్ సెటిల్మెంట్ నాన్-ఇన్వెస్టిగేటెడ్ క్లెయిమ్‌లకు సంబంధించిన కేవలం 1.1 రోజుల్లోనే పరిష్కరించినట్లు పేర్కొంది. ఇదే వ్యవధిలో మొత్తం రూ.893.38 కోట్ల విలువ చేసే డెత్ క్లెయిమ్‌లను కంపెనీ సెటిల్ చేసిందని ఆ సంస్థ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ అమీష్ బ్యాంకర్ తెలిపారు. తాము ప్రతి క్లెయిమ్ విషయంలోనూ చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తామన్నారు.

KINARA CAPITAL
కినారా క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: 50, సెకండ్ ఫ్లోర్, 100 ఫిట్ రోడ్ ,
హెచ్ఏఎల్ 2వ స్టేజ్, ఇందిరానగర్, బెంగళూరు, కర్ణాటక - 560038
CIN: U74899KA1996PTC068587

పబ్లిక్ నోటీసు - బ్రాంచ్ విలీనం

కస్టమర్ సేవను కొనసాగించే ఉద్దేశ్యముతో ఆంధ్రప్రదేశ్‌లోని ఈ క్రింద కనబరచిన కినారా క్యాపిటల్ శాఖలు 31-03-2026న లేదా అంతకు ముందు విలీనం చేయబడతాయని మేము మా విలువైన కస్టమర్లుకు మరియు ప్రజలకు తెలియజేస్తున్నాము.

విలీనం చేయాల్సిన ప్రస్తుత బ్రాంచీల పేరు	విలీనం చేసిన బ్రాంచీ పేరు, చిరునామా
అనంతపురం, కర్నూలు, మదనపల్లె, నంద్యాల, నెల్లూరు, ప్రొద్దుటూరు	కినారా క్యాపిటల్ - తిరుపతి నెం. 19-3-1/డి/3ఎ, 1వ అంతస్తు, రేణిగుంట రోడ్డు, రెవెన్యూ వార్డు నెం. 19, ఎదురుగా బెస్ట్ వెస్ట్రన్ హోటల్, తిరుపతి, చిత్తూరు జిల్లా, అంధ్రప్రదేశ్ - 517520
భీమవరం, నరసరావుపేట, పొన్నూర్	కినారా క్యాపిటల్ - విజయవాడ ప్లాట్ నెం. 2, ఆర్.ఎస్.నెం. 392/2ఎ, 392/2సి, డి.నెం. 54-14-30, రోడ్ నెం. 1, శ్రీనివాస నగర్, బ్యాంక్ కాలనీ, గుణాదల, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520008.
కాకినాడ, రాజమండ్రి, శ్రీకాకుళం విజయనగర్, తుని	కినారా క్యాపిటల్ - ద్వారకా నగర్ డోర్ నెం. 50-94-6, 1వ అంతస్థు, శాంతిపురం, గురుద్వారా జంక్షన్ దగ్గర, విశాఖపట్నం జిల్లా, అంధ్రప్రదేశ్ - 530013.

మరింత సహాయం లేదా సందేహాల కోసం, సోమవారం - శుక్రవారం ఉదయం 9:30 నుండి సాయంత్రం 6:00 గంటల మధ్య 18001032683కు టోల్ ఫ్రీ కాల్ లేదా ఇమెయిల్ help@kinaracapital.com చేయండి. ప్రస్తుత కస్టమర్లు 9902224000కు వాట్సాప్ సందేశాన్ని కూడా పంపవచ్చు.
మరిన్ని వివరాలు www.kinaracapital.com ని సందర్శించండి.
రిజిస్టర్డ్ ఆఫీస్: బెంగళూరు, కర్ణాటక
తేదీ: 11-12-2025
సం/-
అధీకృత అధికారి

సంపాదకీయం

ఎవరి అభివృద్ధి..!

రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వం చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయి పరిస్థితులకు ఏ మాత్రం పొంతన ఉండటం లేదు. దేశంలోనే అభివృద్ధిలో, సంక్షేమంలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే ప్రకటిస్తున్నారు. గత పాలకులు అన్ని వ్యవస్థలను విధ్వంసం చేస్తే- తాము వాటిని గాడిలో పెట్టి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామని ఆయన చెబుతున్నారు. ఒక సెక్షన్ మీడియా అభివృద్ధి కథనాలను వండి వడ్డిస్తుండటంతో సామాన్యులు గందరగోళంలో చిక్కుకుంటున్నారు. దీంతో రోజువారీ జీవితానుభవాల నుండే నిర్ధారణకు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో గత ప్రభుత్వం ధ్వంసం చేసిన ఎపి బ్రాండ్ ఇమేజ్‌ను తాము పునరుద్ధరించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో పలు కార్పొరేట్ దిగ్గజాలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడాన్ని దీనికి నిదర్శనంగా ప్రభుత్వం చెబుతోంది. ఈ త్రైమాసికంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జిఎస్‌డిపి 11.28 శాతంగా నమోదైందని, అదే సమయంలో జాతీయ సగటు 8.7 శాతమే అని చంద్రబాబు చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 17.11 శాతం జిఎస్‌డిపిని సాధించడం లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తలసరి ఆదాయం, జిఎస్‌డిపిలో అన్ని రంగాల వాటా గణనీయంగా పెరుగుతోంది. దీంతో రానున్న రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకెళ్లడం ఖాయమని ప్రభుత్వం చెబుతోంది.

అదే సమయంలో మరి కొన్ని గణాంకాలు దీనికి భిన్నమైన దృశ్యాన్ని ఆవిష్కరిస్తుండటం గమనార్హం. సర్కారు లెక్కల ప్రకారమే రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి సగటున రూ.92 వేలకు పైగా రుణ భారం ఉంది. రానున్న రోజుల్లో ఇది మరింతగా పెరగనుంది. ఇలా తెస్తున్న అప్పుల్లో అధిక శాతాన్ని సంక్షేమ పథకాల అమలు కోసమే ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. నిజంగా సంక్షేమం కోసమే అని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, ప్రజల జీవన ప్రమాణాలు, కొనుగోలు శక్తి గణనీయంగా పెరగాలి. కానీ, క్షేత్రస్థాయిలో దానికి భిన్నమైన పరిస్థితులు కనపడుతుండటంతో 'సర్కారీ రుణం' లెక్కలు సందేహాస్పదంగా మారుతున్నాయి. లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న మొత్తం సంగతి ఎలా ఉన్నప్పటికీ నిత్యావసర వస్తువుల ధరలు పైపైకే పరుగులు తీస్తున్నాయి. కూరగాయలు, పప్పులు, వంటనూనె ధరలు రెండంకెల పెరుగుదలతో సామాన్యుడిని కుదిపేస్తున్నాయి. పథకాల ద్వారా నెలకు కొద్దిపాటి నగదు చేతికి వచ్చినా, మరోవైపు విద్యా ఖర్చులు, వైద్య ఖర్చులు, ఇంటి అద్దెలు, రవాణా ఖర్చులు ఆ మొత్తాన్ని మింగేస్తున్నాయి. రైతులకు పంట ధరలు గిట్టుబాటు కాకుండా పోతున్నాయి. వరి, టమాటా, ఉల్లి, అరటి ... ఇలా అన్ని పంటల ధరలూ పతనోన్ముఖం పట్టడంతో రైతులు ఆవేదనతో రోడ్డెక్కుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతుల కొరత, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వంటి మౌలిక లోపాలు కొనసాగుతూనే ఉన్నాయి.

ఉద్యోగ, ఉపాధి కల్పనపై ప్రభుత్వం ఎన్ని మాటలు చెబుతున్నప్పటికీ, రాష్ట్రంలో నిరుద్యోగం 20 నుండి 21 శాతం వరకు ఉందని తాజా సర్వేలు చెబుతున్నాయి. ఉన్న ఉద్యోగాలు కూడా అరకొరగానే భద్రత కల్పిస్తున్నాయి. ప్రైవేటు రంగ ఉద్యోగాలు అస్థిరంగా మారుతున్నాయి. గ్రామాల్లో వ్యవసాయ పనిదినాలు ఒకవైపు తగ్గిపోతుండగా, ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే పనులను ప్రభుత్వాలే చేస్తున్నాయి. పనులు లేని యువత గంజాయికి, ఇతర మాదకద్రవ్యాలకు అలవాటు పడి సంఘ వ్యతిరేక శక్తులుగా మారుతున్న సంఘటనలను చూస్తున్నాం. ఈ క్షేత్రస్థాయి వాస్తవాలను పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న వృద్ధి ఎవరికి దక్కుతోందన్న ప్రశ్న ముందుకు వస్తోంది! ఇప్పటికే దేశంలో అంతరాలు పెరుగుతున్నట్లు అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల పరస్పర విమర్శల సంగతి ఎలా ఉన్నప్పటికీ, కీలకమైన విధానాల్లో మార్పు రానంతవరకు క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మెరుగుపడవు.

మహనీయుల మాట



మతాన్ని రాజకీయాన్ని దేనికదిగా వేరువేరుగా వుంచాలి. మతాన్ని రాజకీయాల్లోకి, పబ్లిక్ లోకి తీసుకురాకూడదు. దాన్ని వ్యక్తి యొక్క ప్రైవేటు వ్యవహారంగానే చూడాలి.

- గాంధీజీ

mkgandhi

ఈ తరాన్ని దారి తప్పిస్తున్న 'వందేమాతరం' వివాదం

వి.రాంభూపాల్

విశ్లేషణ

సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో కోట్లమంది భారతీయుల గొంతుల్లో ధ్వనించిన వందేమాతర గీతం నేటి పాలకుల మతతత్వ రాజకీయలకు పాచికగా మారడం విషాదం. 'చరిత్రను నిర్మించలేనివారు చరిత్రను వక్రీకరిస్తారు' అన్నది కళ్ళముందు కనిపిస్తున్న సత్యం. గత పదకొండు సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి సాధించలేదు కాబట్టి ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. దీన్ని పక్కదారి పట్టించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు కొత్త అజెండాలు ముందుకు తెస్తున్నారు. తాజాగా దేశం ఎదుర్కొంటున్న రూపాయి విలువ దారుణ పతనం, విమానయాన ప్రయాణాల సంక్షోభం, పంటల గిట్టుబాటు ధరల గురించి చర్చించాల్సిన పార్లమెంట్‌లో 150 సంవత్సరాల నాటి వందేమాతరం గీతాన్ని పాలకులు చర్చనీయాంశం చేసారు. డిసెంబరు 6వ తేదీ (బాబ్రీమసీదు కూల్చివేత దినం)న దేశ ప్రధాని మోడీ మాట్లాడుతూ, 'వందేమాతరం గీతంలోని కొన్ని చరణాలను తొలగించడమే దేశ విభజనకు బీజం వేసింది. విభజన మనస్తత్వం ఇప్పటికీ దేశానికి ఒక సమస్యగా ఉంది' అన్నారు. ఈ తరం ఎదుర్కొంటున్న ఉపాధి, విద్య, వైద్యం, నివాసం లాంటి కనీస అవసరాలు తీర్చలేని పాలకులు రానున్న పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు, మతతత్వ అజెండాను కొనసాగించేందుకు వందేమాతరం అంశాన్ని మరోసారి తెరమీదికి తెచ్చారు.



పదకొండు సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి సాధించలేదు కాబట్టి ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. దీన్ని పక్కదారి పట్టించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు కొత్త అజెండాలు ముందుకు తెస్తున్నారు. తాజాగా దేశం ఎదుర్కొంటున్న రూపాయి విలువ దారుణ పతనం, విమానయాన ప్రయాణాల సంక్షోభం, పంటల గిట్టుబాటు ధరల గురించి చర్చించాల్సిన పార్లమెంట్‌లో 150 సంవత్సరాల నాటి వందేమాతరం గీతాన్ని పాలకులు చర్చనీయాంశం చేసారు.

చరిత్రలో మాసిపోయిన గాయాలను రగిలించడం కాదు నేటి తరానికి కావలసింది. ఉన్నత విద్య, మెరుగైన వైద్యం, పౌష్టికమైన ఆహారం, భద్రతతో కూడిన ఉపాధి, కుల, మత, లింగ వివక్షలు లేని మంచి భవిష్యత్ కావాలి. అందుకు పాలకుల విధానాలు తోడ్పడాలి. ప్రజావ్యతిరేక పాలకులపై పొరుగు దేశాల్లో ప్రజాగ్రహం చూసైనా మన దేశ పాలకులు గుణపాఠం నేర్చుకోవాలి.

దేశం మొత్తం బ్రిటీష్ పాలన కింద వున్నప్పటికీ అనేక సంస్థానాల కింద దేశ ప్రజలు విభజించబడి వుండేవారు. ప్రజలను ఏకం చేయడం కోసం నాటి రాజకీయ నాయకులు, సంఘ సంస్కర్తలు, రచయితలు, కవులు, కళాకారులు అనేక మార్గాల్లో కృషి చేశారు. అందులో భాగంగా దైవారాధనను ఒక మార్గంగా కొందరు ఎంచుకున్నారు. జాతీయోద్యమ తొలి రోజుల్లో ఇదంతా దేశభక్తిలో భాగంగానే జరిగింది. ఈ నేపథ్యంలోనే 1770 నాటి అతి భయంకరమైన బెంగాల్ కరువు, సన్యాసుల తిరుగుబాటు కథాంశంగా బెంగాల్ కవి బంకించంద్ర ఛటర్జీ 'ఆనంద మఠం' అనే నవలను 1875లో రాసారు. అందులో ఒక సాధువు పాత్ర మాతృభూమిని కాళీ దేవతతో పోల్చి పూజిస్తూ 'బందేమాతరం' గీతాన్ని ఆలపిస్తాడు. (తర్వాతి కాలంలో అది వందేమాతరంగా ప్రసిద్ధి పొందింది) ఈ నవల రాసిన ఏడు సంవత్సరాల తరువాత 1882లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ప్రచురించబడింది. బ్రిటీష్ పాలకులు అనుసరించిన విభజించు, పాలించు కుట్రలో భాగంగా 1905లో బెంగాల్‌ను మతం ఆధారంగా విభజన చేశారు. దీనికి వ్యతిరేకంగా హిందూ, ముస్లింలు పెద్దఎత్తున ఉద్యమించారు. ఈ సందర్భంలో వందేమాతరం ప్రజానినాదంగా మారుమ్రోగింది. ప్రజా ఉద్యమంతో బ్రిటీష్ ప్రభుత్వం బెంగాల్ విభజనను రద్దు చేసుకున్నా- అది ఆశించిన మతతత్వ బీజాలను మాత్రం బలంగా నాటగలిగింది. ఈ పరంపరలో భాగంగా ముస్లింలీగు, హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయక్ సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) అనే మతసంస్థలు ఏర్పడ్డాయి. ప్రజలందరీ ఉమ్మడి నినాదాలు అయిన హిందూ, ముస్లిం భాయి భాయి స్థానంలో కొందరి నుండైనా అల్లాహెూ అక్బర్, వందేమాతరం నినాదాలు ముందుకు రావడానికి ఈ మత సంస్థలే కారణమయ్యాయి.

స్పష్టమైన జాతీయోద్యమ లక్ష్యాలతో 1920లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. మత విశ్వాసాలు, ఆచారాల ఆధారంగా ప్రజలను సమీకరించడానికి భిన్నంగా వర్గ ఉద్యమాలు పెరిగాయి. బొంబాయి, కలకత్తా, మద్రాసు లాంటి ప్రాంతాల్లో కార్మిక పోరాటాలు, అనేక సంస్థానాల్లో భూమి, సామాజిక వివక్షపై ఉధృత పోరాటాలు జరిగాయి. ఈ పరిణామం బ్రిటీష్ పాలకులతో పాటు, దేశంలోని భూస్వామ్య, ధనాఢ్య వర్గాలను కలవరపాటుకు గురిచేసింది. ఈ వర్గాలు మత సంస్థలకు పెద్దఎత్తున విరాళాలు ఇచ్చి పెంచి పోషించాయి.

'వందేమాతర' వివాదం

వందేమాతర గీతం సుమారు 1900 సంవత్సరం వరకు "అమ్మా, నీకు నమస్కరిస్తున్నాను" అనే శీర్షికతోనే పిలవబడేది. మతతత్వ రాజకీయ సమీకరణలు పెరిగేకొద్దీ ప్రతి అంశం హిందూ, ముస్లింల మధ్య ఘర్షణలకు దారితీసింది. 1937లో లక్నోలో జరిగిన ముస్లిం లీగ్ 25వ సమావేశంలో 'ఈ గీతం విగ్రహారాధనతో కూడినదని, ఇది ఇస్లామిక్ విశ్వాసాలకు భిన్నమైందని, భారతదేశంలో నిజమైన జాతీయవాదం పెరుగుదలను ఇది ఖచ్చితంగా దెబ్బతీస్తుంది' అని తీర్మానించింది. ఆ తరువాత కొద్ది నెలలకు నెహ్రూ అధ్యక్షతన 1937 అక్టోబర్ 26న కలకత్తాలో సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 'జాతీయ సమావేశాల్లో వందేమాతరం ఎక్కడ పాడినా, మొదటి రెండు చరణాలను మాత్రమే పాడాలి' అని తీర్మానించింది. మహమ్మద్ ఆలీ జిన్నాను బుజ్జగించేందుకు నెహ్రూ ఈ పని చేసారని విమర్శిస్తున్న ప్రధాని మోడీ ఈ చరణాలను ఎంపిక చేసింది రవీంద్రనాథ్ ఠాగూర్ అనే విషయాన్ని మాత్రం కావాలనే మరుగు పరుస్తున్నారు. జాతీయ కాంగ్రెసు సమావేశంలో మొట్టమొదటిసారి 1896లో రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతాన్ని ఆలపించినప్పుడు ఆ సమావేశానికి అధ్యక్షుడు రహమతుల్లా సయానీ అనే విషయాన్ని గుర్తించాలి. జాతీయోద్యమ నాయకుల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై తీవ్రమైన విబేధాలు, చర్చలు, రాజీలు జరిగాయి. వ్యక్తిగతంగా మహాత్మాగాంధీ- అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్- గాంధీ, గాంధీ- నెహ్రూ, నెహ్రూ- పటేల్‌ల మధ్య; రాజకీయంగా కాంగ్రెసు- కమ్యూనిస్టు పార్టీల మధ్య అనేక అంశాలపై విబేధాలు వచ్చాయి. బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి దేశాన్ని విముక్తి చేయాలనే ఉమ్మడి లక్ష్యం సాధనకు ఇవి ఆటంకం కాకుండా తాత్కాలికంగా అనేక మధ్యే మార్గాలను అనుసరించారు. జాతీయోద్యమ చరిత్రలో ఇలాంటి సంఘటనలు అనేకం వున్నాయి. అందులో వందేమాతర గీతం కూడా ఒకటి.

మతతత్వ రాజకీయాల కోసం ...

నేడు ఈ అంశాన్ని వివాదాస్పదం చేస్తున్న శక్తులే జాతీయోద్యమంలో క్షమాభిక్షలు కోరిన విషయాలు ఆధారాలతో సహా బట్టబయలు అయ్యాయి. నాడు సామ్రాజ్యవాదం అనుసరించిన విభజించు పాలించులో భాగంగా సృష్టించిన మతతత్వాన్ని నేటికీ కొనసాగాలని ఈ శక్తులు కోరుకోవడమే జాతీయోద్యమ స్ఫూర్తికి విరుద్ధం. ఇలాంటి విషయాలపై ప్రజల దృష్టిని మళ్లించి దేశ సంపదను, సహజ వనరులను దేశీయ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడంలో భాగంగానే- వందేమాతరం లాంటి సున్నిత అంశాలు పదేపదే వివాదాస్పదం అవుతున్నాయి. మతోన్మాదం ద్వారా లబ్ధి పొందాలనుకునే హిందుత్వ శక్తులు, ముస్లిం ఛాందసవాదులు ఇలాంటి అనేక అంశాలను వివిధ సందర్భాల్లో రెచ్చగొడుతూ, ప్రజల ఐక్యతను దెబ్బ తీసే ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. 2009లో ఉత్తరప్రదేశ్‌లోని దేవ్‌బంద్‌లోని జమియత్ ఉలామా-ఇ-హింద్ ముస్లింలు జాతీయ గీతాన్ని పాడవద్దని కోరుతూ ఫత్వా జారీ చేసారు. ఈ ఫత్వాను నసీరుద్దీన్ షా, జావేద్ అక్తర్, షబానా అజ్మీ, సయీద్ అక్తర్ మీర్జా వంటి 100 మందికి పైగా ముస్లిం పండితులు, నటులు, రచయితలు వ్యతిరేకిస్తూ ప్రకటన చేశారు. 1992-93 మధ్య ముంబైలో జరిగిన మతఘర్షణల సందర్భంగా హిందుత్వవాదులు 'ఈజ్ దేశ్ మే రహ్నా హై తో వందే మాతరం కహ్నా హెూగా' (మీరు ఈ దేశంలో నివసించాలనుకుంటే వందేమాతరం పాడాలి) అని నినాదాలు చేశారు.

చరిత్రలో మాసిపోయిన గాయాలను రగిలించడం కాదు నేటి తరానికి కావలసింది. ఉన్నత విద్య, మెరుగైన వైద్యం, పౌష్టికాహారం, భద్రతతో కూడిన ఉపాధి, కుల, మత, లింగ వివక్షలు లేని మంచి భవిష్యత్తు కావాలి. అందుకు పాలకుల విధానాలు తోడ్పడాలి. ప్రజావ్యతిరేక పాలకులపై పొరుగు దేశాల్లో ప్రజాగ్రహం చూసి అయినా మన దేశ పాలకులు గుణపాఠం నేర్చుకోవాలి.

'ఉపాధి' ఉసురు తీస్తున్న ఎన్‌డిఏ

సమస్య

స్వాతంత్ర్యానంతరం గ్రామీణ పేదల కోసం వచ్చిన అతి కొద్ది చట్టాల్లో ఉపాధి హామీ చట్టం ఒకటి. ఈ చట్టం బాగా అమలు జరిగిన చోట పేదల వలసలు తగ్గాయి. కొనుగోలు శక్తి పెరిగింది. భూస్వామ్య వర్గాలతో పేదలకు బేరమాడే శక్తి వచ్చింది. వెరసి భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుండా కొంత నిలబె ట్టగలిగింది. ఈ చట్టం యొక్క ప్రాధాన్యతను భారతదేశంలో అనేకమంది ఆర్థికవేత్తలు, మేధావులు కొనియాడారు. ప్రపంచ బ్యాంకు సైతం ప్రశంసించిందంటే ఈ చట్టం యొక్క ప్రాధాన్యత విదితమవుతుంది.

గ్రామీణ పేదలకు పని లేని సమయంలో పని చూపించి పస్తుల నుంచి కాపాడడానికి ఉపాధి హామీ చట్టం దోహదపడింది. మన రాష్ట్రంలో లక్షలాది ఎకరాల సన్న, చిన్న కారు రైతుల భూములు అభివృద్ధి కావడానికి ఉపకరించింది. చదువుకున్న లక్షలాదిమంది యువతీ యువకులకు కొంత ఉపాధి చూపించగలిగింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన పాలకులే పీక నొక్కడానికి పూనుకున్నారు.

2005లో చట్టం రూపుదిద్దుకున్నప్పుడు పేదలకు ఉపయోగ పడే అనేక అంశాలను చేర్చారు. గ్రామీణ ప్రాంతంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ఎవరైనా ఈ జాబు కార్డు పొందవచ్చు. కార్డు పొందిన ప్రతి కుటుంబం ఏడాదికి వంద రోజులు పని చేయవచ్చు. చేసిన పనికి వారం వారం వేతనాలు చెల్లించాలి. పనిచేసే చోట మంచినీళ్లు, నీడ, 5 మంది పిల్లలు ఉంటే - ఒక ఆయాను ఏర్పాటు చేయాలి. ఆ నియామకంలో ఒంటరి మహిళలకు, వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించింది. గ్రామీణ ఉపాధి నిధులను 90% వ్యవసాయ కార్మికులకు, 10 శాతం మాత్రమే మెటీరియల్ వర్క్‌కు కేటాయించాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో యంత్రాలను ఉపయోగించరాదు. కాంట్రాక్ట్ విధానం నిషేధం ఈ చట్టాన్ని గడిచిన పదేళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం నీరుగారుస్తూ వచ్చింది. బడ్జెట్లో కేటాయింపులు తగ్గింపు మొదలు అనేక మార్పులు చేర్పులు చేసింది. 10 శాతం ఉన్న మెటీరియల్ కాంపోనెంటును 40 శాతానికి పెంచింది. యంత్రాలు ఉపయోగించరాదన్న రాజీ లేని సూత్రాన్ని ఎత్తేసి యంత్రాలను ప్రవేశపెట్టింది. సిమెంటు రోడ్లు, పక్కా భవనాలు పేరుతో కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు దోచుకోవడానికి అవకాశం కల్పించింది. ఈ పనిలో రోజువారీ వేతనం కాకుండా క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) ఎంత పని చేస్తే అంత వేతనం వచ్చేది. ఎండాకాలంలో నేల గట్టిగా ఉండడం వల్ల 20 నుంచి 40% అదనంగా సమ్మర్ అలవెన్స్ కల్పించి కూలీలకు వేతనాలు గిట్టుబాటు అయ్యేవి. పీస్ రేటు వల్ల కూలీలు తెల్లవారకముందే ఉపాధి హామీ పనులకు వెళ్లి చేయగలిగినంత చేసి ఇంటికొచ్చిన తర్వాత తమ సొంత పొలంలోనూ లేదా తమ జీవనం కోసం ఇతర పనికి వెళ్లి పొట్ట పోసుకునేవాళ్లు. తద్వారా రెండు రకాల ఉపయోగం జరిగేది.



వి.వెంకటేశ్వర్లు

గ్రామీణ పేదలకు పని లేని సమయంలో పని చూపించి పస్తుల నుంచి కాపాడడానికి ఉపాధి హామీ చట్టం దోహదపడింది. మన రాష్ట్రంలో లక్షలాది ఎకరాల సన్న, చిన్న కారు రైతుల భూములు అభివృద్ధి కావడానికి ఉపకరించింది. చదువుకున్న లక్షలాదిమంది యువతీ యువకులకు కొంత ఉపాధి చూపించగలిగింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన పాలకులే పీక నొక్కడానికి పూనుకున్నారు.

గత మూడేళ్ళుగా మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో భారీగా నిధులు తగ్గించింది. రూ.194 వేతనాలు ఉన్నప్పుడు కేంద్ర బడ్జెట్లో రూ.80 వేల కోట్ల నుండి లక్ష పది వేల కోట్లు కేటాయించింది. ఆనాడు సుమారుగా ఐదున్నర కోట్ల కుటుంబాలు దేశవ్యాప్తంగా పనిచేశాయి. నేడు రోజు వేతనం మన రాష్ట్రంలో 217 రూపాయలు. ఈ లెక్కన కేంద్ర బడ్జెట్లో సుమారు రెండు లక్షల కోట్లు కేటాయించాలి. కానీ ఈ ఏడాది మరింత తగ్గించి రూ.81 వేల కోట్లకు కుదించారు. ఈ కారణంగా మన రాష్ట్రంలోనే 17 లక్షల కుటుంబాలు సుమారు 3 కోట్ల పనిదినాలను కోల్పోయాయి. గతంలో 100 రోజులు చేసిన కుటుంబాలు 15 శాతం ఉంటే నేడు 4 శాతానికి మించి లేవు. అవినీతి జరుగుతుందనే నెపంతో మన రాష్ట్రంలో 82 లక్షల జాబుకార్డులు ఉంటే గ్రామంలో నివాసం లేరని నెపంతో వలసబోయిన కూలీల కార్డులను, ఏడాదికి పది రోజులు మించి పనిచేయని కూలీల కార్డులను, ఇంకా రాజకీయ కారణాలతోనూ తొలగించింది. సుమారు 40 లక్షల మంది కార్మికులకు పని ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్డులను రద్దు చేశాయి. దీనివల్ల ఆయా పేద కుటుంబాలు రూ.630 కోట్లను నష్టపోయాయి.

ప్రస్తుతం ఉపాధిలో అవినీతి జరుగుతుందనే పేరుతో సుమారు 17 లక్షల 50 వేల కార్డులను తొలగించింది. 2024కు ముందు మన రాష్ట్రంలో 82 లక్షల పైచిలుకు జాబు కార్డులు ఉంటే నేడు 65 లక్షల జాబు కార్డులు ఉన్నాయి. ఇందులో పని కల్పించిన కుటుంబాలు 54 లక్షలు మాత్రమే. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్లో 81 వేల కోట్లు కేటాయిస్తే, రూ.20 వేల కోట్లు పాత బకాయిలకు పోగా, మిగిలింది రూ.61 వేల కోట్లు. ఇందులో కూడా రూ.24 వేల కోట్లు మెటీరియల్‌కు పోగా, కూలీలకు మిగిలింది కేవలం 37 వేల కోట్లు. ఈ డబ్బుతో దేశమంతా 4.50 కోట్ల కుటుంబాలకు పని చూపాలి. అంటే కుటుంబానికి 10 రోజులు కూడా పని రాదన్నమాట. కాగా, మన రాష్ట్రంలోనే సుమారు రూ.434 కోట్ల వేతన బకాయిలు ఉన్నాయి. పొమ్మనకుండా పొగ పెట్టినట్టు వ్యవసాయ కార్మికులే ఈ పని మాకొద్దు అనేలా కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త విధానాలు తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టానికి ఎసరు పెట్టటానికి పూనుకున్నది.

ఉపాధి హామీలో కొత్త విధానాలు తీసుకురావడానికి దేశంలో మూడు జిల్లాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. అందులో మన రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం జిల్లా ఉంది. రెండు పూటలా పనిచేయాలని, ప్రతి నాలుగు గంటలకు ఒకసారి హాజరు వేయాలని, పనిచేసే చోట ఫేస్ యాప్ ద్వారా హాజరు తీసుకోవాలని, ఆధార్ కార్డు ద్వారా బ్యాంకుకు ఈ కేవైసీ లింకు చేసి తద్వారా వేతనాలు చెల్లించాలని కొత్త నిబంధనలు రూపొందించారు. ఉపాధి హామీలో ఇచ్చేది రోజు వేతనం కాదు; క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) పని చూపిస్తారు. కాబట్టి పేదలు ఉదయాన్నే పనికి వెళ్లి 11, 12 గంటలకల్లా తమ పని ముగించు కొని ఇంటికి వచ్చి ముద్ద తిని, పశువుల పోషణ వంటి ఇతరత్రా చిన్న చిన్న పనులకు సమయం కేటాయించుకునేవారు. నేడు రెండు పూటలా పని అంటే ఉదయం 6 గంటలకు వెళ్లి 11 గంటలకు తిరిగి రావాలి. మరి 3 గంటలకు వెళ్లి సాయంత్రం 5 గంటలు దాకా పనిచేయాలి. ఉపాధి పనికి వెళ్లాలంటే రెండు నుండి ఐదు కిలోమీటర్లు దూరం వెళ్లాలి. రెండు పూటలు పని చేయాలంటే రోజుకు 10 నుండి 20 కిలోమీటర్లు నడిచి వెళ్లాలి. లేదా ఉదయం ఆరు గంటల నుండి సాయం త్రం ఐదు గంటల దాకా పని ప్రదేశంలోని ఎర్రటి ఎండలో ఉండాలి. ఇంకో పని చేసుకోవడానికి అవకాశం లేదు. పోనీ రెండు పూటలు పనిచేసినా గిట్టుబాటు వేతనం వస్తుందా అంటే అదీ లేదు. రోజుకు రెండుసార్లు ఫేస్ యాప్ ద్వారా హాజరు వేయాలంటే- నెట్ సౌకర్యం అందుబాట్లో ఉండాలి. మారుమూల ప్రాంతాల్లో అదెలా సాధ్యం? పనిలోకి వెళ్లినా నెట్‌వర్క్ అందక ఆ రోజు ఆబ్సెంట్ పడుతుంది. కేవైసీ ద్వారా బ్యాంకుకు అనుసంధానం చేయటం కూడా సమస్యే. ఇవన్నీ ఉపాధి చట్టాన్ని నీరు కార్చడంలో భాగమేనని పరిశీలకులు భావిస్తున్నారు. పేదలే ఈ పని మనకు వద్దు అనేలా కొత్త కొత్త నిబంధనలు విధించి చట్టాన్ని రద్దు చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ వెబ్సైట్లో చట్టానికి బదులుగా స్కీమ్ అని పేరు మార్చింది. దీనినిబట్టే ఎన్డీఏ ఉపాధి హామీ చట్టం ఉసురు తీయడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని పోరాడి నిలబెట్టుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలపై ఉంది.

/వ్యాసకర్త ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, 94900 98980/

జనవాక్యం

పిల్లల్లో నేర ప్రవృత్తిని అరికట్టాలి

ఈ మధ్యకాలంలో పిల్లల్లో నేర ప్రవత్తి విపరీతంగా పెరిగిపోతోంది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కొంతమంది పిల్లలు చేసిన అకత్యాలు, హింసాత్మక, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడటం వంటి చర్యలు అందుకు ఉదాహరణగా నిలుస్తున్నాయి. పిల్లలు తెలిసో తెలియకో, సోషల్ మీడియా ప్రభావం వల్లనో లేక మత్తు పదార్థాలు సేవించడం వల్లనో- తమకు మంచి చెప్పేందుకు ప్రయత్నించిన ఉపాధ్యాయులపై సైతదాడులకు పాల్పడటం దారుణం. మద్యం సేవించి క్లాస్ రూమ్‌లోకి అడుగుపెట్టడం, ఆడపిల్లలపై లైంగిక దాడులకు పాల్పడటం, ఉపాధ్యాయులు మందలించారనే నెపంతో ఆత్మహత్యయత్నాలు చేయడం ఆందోళనకరం. స్మార్ట్ ఫోన్ల ప్రభావం, తల్లిదండ్రుల నిర్లక్ష్యం, ఉపాధ్యాయుల అలసత్వం వెరసి నేటి పిల్లలు ఇలా చెడు పంథాలో వెళుతుండడం కనిపిస్తోంది. పిల్లలు ఏదైనా తప్పు చేస్తే వారిని ఉపాధ్యాయులు మందలించటం అనేది వారి విధి, బాధ్యత. అయితే కొంతమంది తల్లిదండ్రులు తప్పు చేసిన తమ పిల్లలకు నచ్చజెప్పాల్సింది పోయి తమ పిల్లల్ని దండించిన ఉపాధ్యాయుల మీదకే దండెత్తుతున్న సంఘటనలూ జరుగుతున్నాయి. ఇది ఏ మాత్రం భావ్యమో, సమంజసమో విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాలి. ఒక్కొక్కసారి ఉపాధ్యాయులు సైతం తమ గురుతర బాధ్యతను మరచి కొంతమంది పిల్లలపై చీటికీ మాటికీ దండనకు పాల్పడటం సరైంది కిదు. దీని మూలాన కూడా ఆ పిల్లల హృదయాలు గాయపడి వారు నేరస్థులుగా మారే ప్రమాదం వుంది. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రవర్తనను నిత్యం గమనిస్తూ, పర్యవేక్షిస్తూ ఉండాలి. ఏవైనా తమ పిల్లల వ్యవహారశైలిలో మార్పులు చోటు చేసుకుంటే తక్షణమే వారిని సైకాలజిస్టుల దగ్గరకు తీసుకెళ్లి వారి చెడు ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు కృషి సల్పాలి.

పిల్లలకు మద్యం, సిగరెట్లు, బీడీలు అమ్మకుండా చర్యలు తీసుకోవడంతో పాటు చైనా, ఆస్ట్రేలియా దేశాల మాదిరిగా పిల్లలకు అశ్లీల సైట్స్, సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్స్ వంటివి అందుబాటులో లేకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఈ బాధ్యత మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భుజస్కంధాలపై వుంది. పిల్లల్లో మానవతా విలువలను పెంపొందింపజేసేలా, తమ పిల్లలకు ఏమైనా చెడు స్నేహాలు, వ్యసనాలు ఉంటే తక్షణమే వాటిని వారు వదిలించుకునేలా చేసే బాధ్యత తల్లిదండ్రులపై వుంది. చెడు పంథాలో వెళుతున్న పిల్లల నడవడికలో మార్పు తెచ్చేందుకు ఒక వైపు తల్లిదండ్రులు, మరో వైపు ఉపాధ్యాయులు కృషి చేయాలి. చీకట్లు కమ్ముకున్న పిల్లల జీవితాల్లో మనమంతా వెలుగులు నింపే ప్రయత్నం చేయడమే కాదు; వారికి ఉజ్వల భవిష్యత్‌ను ప్రసాదించేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నం చేయాలి. నేటి పిల్లలు ఓ బాధ్యత గల రేపటి భారత పౌరులుగా ఎదగాలి. విధ్వంసకర శక్తులుగా ఎలాంటి పరిస్థితుల్లో ఎదగకూడదు.

- బుగ్గన మధుసూదనరెడ్డి, 90003 69660

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

సిఐసి ఎంపికపై ప్రధాని మోడీ , రాహుల్ భేటీ

న్యూఢిల్లీ : తదుపరి ప్రధాన సమాచార కమిషనర్ (సిఐసి) ఎంపికపై బుధవారం సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. కేంద్ర సమాచార కమిషన్ (సిఐసి)లో సిఐసి, కమిషనర్లతో పాటు మొత్తం ఎనిమిది ఖాళీల భర్తీ కోసం ఈ సమావేశంలో చర్చించారు. దాదాపు ఒక గంటపాటు ఈ సమావేశం జరిగింది.

ICICI Home Finance

కార్పొరేట్ కార్యాలయం : ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (తూర్పు), ముంబై-400059, ఇండియా
శాఖ కార్యాలయం : 54-20-1బి, యూనిట్ నం.4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డు నం.2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007.

ప్రైవేటు సంధి ద్వారా స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) రూల్ 8(8) కు నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి) క్రింద పేర్కొన్న తనఖా ఆస్తి అమ్మకం కొరకు అనేక వేలాలు నిర్వహించారు, అయితే, ఆ వేలములు అన్నీ విఫలమైనాయి. ఇప్పుడు, ఆసక్తిగల కొనుగోలుదారు ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సిని సంప్రదించి రూ.1,80,00,000/- మొత్తానికి పేర్కొన్న ఆస్తిని కొనుగోలు చేసే ఆఫర్‌తో ఉన్నారు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖాపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన ప్రైవేటు సంధి ద్వారా విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం.	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టబద్ధ వారసుల పేరు లోను ఖాతా నం.	ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు,	మొత్తం బకాయి	రిజర్వ్ ధర/ బయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం	వేలం తేదికి ఒక రోజు ముందు	సర్ఫేసీ స్టేజ్
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)	(H)	(I)
1.	1. విజయ్ కుమార్ కె.ఆర్.వి.ఎల్.గజవల్లి (రుణగ్రహీత), గజవల్లి ఎస్.వి.ఎస్.ఆర్. అజయ్ కుమార్ (సహ రుణగ్రహీత) మహాలక్ష్మి గజవల్లి (సహ రుణగ్రహీతలు) లోన్ నం.: NHVJW00000738981	డో.నం.27-19-8, వార్డు నం.9, బ్లాక్ నం.10, మూల్యాంకనం నం.181371, దర్గా వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002, విజయవాడ ఆంధ్రప్రదేశ్-520002.	Rs. 9,63,99, 620/- డిసెంబరు 05, 2025	Rs. 1,80,00, 000/- Rs. 18,00, 000/-	డిసెంబరు 19, 2025 11:00 AM To 03:00 PM	డిసెంబరు 26, 2025 02:00 PM To 03:00 PM	డిసెంబరు 24, 2025 before 04:00 PM	లాంఛనప్రాయ స్వాధీనత

మా వేలం ఏజెన్సీ వాల్యూ ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎమ్‌డి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) 24 డిసెంబరు, 2025న సా.04:00 గం. లేదా అంతకు ముందు టాప్ ఆఫ్ ఆర్టికల్ పై పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, శాఖ కార్యాలయ చిరునామా వద్ద దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ 24 డిసెంబరు, 2025న సా.05:00 గం. లేదా అంతకు ముందు టాప్ ఆఫ్ ఆర్టికల్ పై పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, శాఖ కార్యాలయ చిరునామా వద్ద దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి టాప్ ఆఫ్ ఆర్టికల్ పై పేర్కొన్న శాఖ కార్యాలయ చిరునామా వద్ద చెల్లించాలి.
పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువగా తమ బిడ్‌లను సమర్పించవలసిందిగా సాధారణ ప్రజలను అభ్యర్థించారు. ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి ద్వారా పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లు అందకపోతే, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(8) రూల్ 9(1) తో చదువుతూ తనఖా పెట్టబడిన ఆస్తిని పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారుకు విక్రయించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 9920807300 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్నీ బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది : 11 డిసెంబరు, 2025
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106

డిసిబి బ్యాంక్ లిమిటెడ్,
జ్యోతి మ్యాజిస్టిక్, బంజారా హిల్స్, హైదరాబాద్-తెలంగాణ-500 034.
(కార్పోరేట్ అండ్ రిజిస్టర్డ్ ఆఫీస్ : 6వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, సేనాపతి బాపట్ మార్గ్. లోయర్ పరేల్, ముంబై-400 013

DCB BANK

ఇ-వేలం విక్రయ నోటీసు

సాధారణ ప్రజలు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులకు నోటీసు ఇవ్వడమేమనగా డిసిబి బ్యాంక్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టబడిన దిగువ పేర్కొన్న ఆస్తిని బ్యాంక్ అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 యొక్క నిబంధన క్రింద లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. దిగువ పేర్కొన్న వివరాల ప్రకారం క్రింద పేర్కొన్న బకాయి మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు దానిపై ఖర్చులు మొదలైన వాటి రికవరీ కొరకు ఇ వేలం ద్వారా అమ్మబడును.
ఆస్తి **"ఏది ఎక్కడ ఉందో" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" "ఏది ఎక్కడ ఉందో ఆ విధంగా"** ప్రాతిపదికన ప్రాతిపదికన/ నిబంధన ప్రకారం విక్రయం జరుగుతుంది. ఈ రుణం తీసుకున్న రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతకు, వారి బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించకపోతే, క్రింద పేర్కొన్న ఆస్తి వేలం అమ్మకాన్ని నిర్వహించడం గురించి నోటీసు కూడా ఇది.

రుణగ్రహీత(లు) మరియు హామీదారుల పేరు: శ్రీ.భీమిరెడ్డి నాగచౌదర్ రెడ్డి మరియు శ్రీమతి భీమిరెడ్డి ప్రియాంక మరియు శ్రీ భీమిరెడ్డి శరణ్ కుమార్ రెడ్డి మరియు ప్రాతినిధ్యం వహించిన ఎమ్/ఎస్.మల్లేశ్వరి డైరీ ఫామ్. భీమిరెడ్డి నాగచౌదర్ రెడ్డి మరియు శ్రీమతి. భీమిరెడ్డి రాణి నివాసం చిరునామా: డో.నెం.3-162, కొత్తూరు రామాలయం వీధి తాడేపల్లి గుంటూరు ఆంధ్ర ప్రదేశ్ 522501.

తనఖా ఆస్తుల వివరణ: ఆస్తి-1-మొత్తం ఆ స్థలం 69.4 చదరపు గజాలు లేదా మొత్తం విస్తీర్ణంలో 58.02 చదరపు మీటర్లు 484.0 చదరపు గజాలు లేదా 404.67 చదరపు మీటర్లు, ఫ్లాట్ నెం. ఎ-3 తో పాటు రెండవ అంతస్తులో 1737.5 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ స్థలం, తాడేపల్లి మునిసిపాలిటీ పరిధిలోని తాడేపల్లి 3వ బ్లాక్‌లోని ఎస్.నెం.203/బి పరిధిలోకి వస్తుంది. మంగళగిరి రిజిస్ట్రేషన్ ఉప జిల్లాలో గుంటూరు జిల్లా మరియు సరిహద్దులో **తూర్పు**-లిఫ్ట్ మరియు ఆకాశానికి తెరవబడింది. **పడమర**-ఆకాశానికి తెరవబడింది. **ఉత్తరం**-ఆకాశానికి తెరవబడింది. **దక్షిణం**-ఆకాశానికి తెరవబడింది.
ఆస్తి-2-మొత్తం ఆ స్థలం 69.4 చదరపు గజాలు లేదా మొత్తం విస్తీర్ణంలో 58.02 చదరపు మీటర్లు 484.0 చదరపు గజాలు లేదా 404.67 చదరపు మీటర్లు, ఫ్లాట్ నెం. బి-3 తో పాటు రెండవ అంతస్తులో 1737.5 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ స్థలం, తాడేపల్లి మునిసిపాలిటీ పరిధిలోని తాడేపల్లి 3వ బ్లాక్‌లోని ఎస్.నెం.203/బి ద్వారా కవర్ చేయబడిన "గణపతి హెూమ్స్" ఆర్.సి.సి భవనం యొక్క స్టిల్ట్ ఫ్లోర్‌లో ఉంది. మంగళగిరి రిజిస్ట్రేషన్ ఉప జిల్లాలో గుంటూరు జిల్లా మరియు సరిహద్దులో **తూర్పు**-ఆకాశానికి తెరవబడింది. **దక్షిణ**-ఆకాశానికి తెరవబడింది. **పడమర**-ఎత్తు మరియు ఆకాశానికి తెరవబడింది. **ఉత్తరం**-ఆకాశానికి తెరవబడింది.

బకాయి మొత్తం	రిజర్వు ధర (రూ.)	ఇఎమ్‌డి (రూ.)	తనిఖీ తేది, సమయం	విక్రయ తేది, సమయం
30 డిసెంబర్ 2025 నాటికి రూ.1,11,32,893/- (ఒక కోటి పదకొండు లక్షల ముప్పై రెండు వేల ఎనిమిది వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే)	Rs.1,09,62,000/-	Rs.10,96,000/-	20-12-2025 11.00 am to 4.00 pm	From 11.30 on 30-12-2025

రుణగ్రహీత(లు) మరియు హామీదారుల పేరు: శ్రీ నేలకుడిటి రాకేష్ మరియు శ్రీమతి నల్లని నళిని మరియు ఎమ్/ఎస్.ఎస్‌బిఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ మెయిన్ బ్రాంచ్ (దాని యజమాని శ్రీ నెలకుడిటి రాకేష్ ద్వారా) డోర్ నెం 1-6 కేతవీరునిపాడు నందిగామ విజయవాడ 12 ఆంధ్రప్రదేశ్ పిన్ కోడ్-521185.

తనఖా ఆస్తుల వివరణ: ఆర్.ఎస్.నెం.93/1, డో.నెం.1-49, అసెస్‌మెంట్ నం.49, 567 చదరపు గజాల ఇంటి స్థలం మరియు ఆర్‌సిసి టెర్రేస్డ్ భవనం కేతవీరునిపాడు గ్రామం మరియు పంచాయితీ నందిగామ మండలం కృష్ణా జిల్లా అన్ని సౌలభ్యం హక్కుతో. **సరిహద్దులు-: తూర్పు-:** నేలకుడిటి మాధవి బజార్ మరియు ఆస్తి, **దక్షిణం-:** నేలకుడిటి మాధవి మరియు కంచేటి వెంకటేశ్వరరావు ఆస్తి, **పశ్చిమం :** ముక్కపాటి ఏడుకొండలు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** ముక్కపాటి రాజేశ్వరరావు ఆస్తి.

బకాయి మొత్తం	రిజర్వు ధర (రూ.)	ఇఎమ్‌డి (రూ.)	తనిఖీ తేది, సమయం	విక్రయ తేది, సమయం
30 డిసెంబర్ 2025 నాటికి రూ.38,58,949/- (ముప్పై ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల నలభై తొమ్మిది మాత్రమే)	Rs.35,08,000/-	Rs.3,51,000/-	20-12-2025 11.00 am to 4.00 pm	From 11.30 on 30-12-2025

రుణగ్రహీత(లు) మరియు హామీదారుల పేరు: శ్రీ తోటకూర ఆదినారాయణ మరియు శ్రీమతి. తోటకూర కళ్యాణి మరియు శ్రీ తోటకూర మణికంఠ డో.నెం 6-132/1-5 బజాజ్ షోరూమ్ రోడ్ విజయవాడ-521185 ఎదురుగా ఆంజనేయ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో నివసిస్తున్నారు.

తనఖా ఆస్తుల వివరణ: విజయవాడ జిల్లా నందిగామ నగర్ పంచాయితీ వద్ద ఉన్న ఆర్.ఎస్.నెం 634/3 లో శ్రీ ఆంజనేయ అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో 981 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఫ్లాట్ నెం జి-5 యొక్క మొత్తం భాగం మరియు పార్సిల్. **సరిహద్దు: తూర్పు వైపు:** ఆకాశానికి తెరిచి ఉంది **దక్షిణం వైపు:** ఫ్లాట్ నెం జి-6 వైపు **పశ్చిమం వైపు:** ఉమ్మడి కారిడార్ వైపు **ఉత్తరం:** ఫ్లాట్ నెం జి-4.

బకాయి మొత్తం	రిజర్వు ధర (రూ.)	ఇఎమ్‌డి (రూ.)	తనిఖీ తేది, సమయం	విక్రయ తేది, సమయం
30 డిసెంబర్ 2025 నాటికి రూ.22,97,109.27/- (ఇరవై రెండు లక్షల తొంభై ఏడు వేల నూట తొమ్మిది మాత్రమే)	Rs.26,38,000/-	Rs.2,64,000/-	20-12-2025 11.00 am to 4.00 pm	From 11.30 on 30-12-2025

రుణగ్రహీత(లు) మరియు హామీదారుల పేరు: శ్రీ షేక్ అథవుల్లా మరియు శ్రీమతి థముసం గోల్డ్ కవరింగ్ వర్క్స్ మరియు శ్రీమతి ఖాజా షేక్ ఆంధ్రప్రదేశ్ -521001 లోని కరెంట్ సబ్ స్టేషన్ దగ్గర మిగ్ 192-1 వద్ద నివసిస్తున్నారు.

తనఖా ఆస్తుల వివరణ: ఆ మొత్తం భాగం మరియు భూమి యొక్క పార్సిల్ 158.44 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. దానిపై ఉన్న ఆర్.సి.సి భవనం డో.నెం.15/546-ఎమ్‌ఐజి-192-1, ఫ్లాట్ నెం.22, ఆర్.ఎస్.నెం.206,207 మరియు 208, హౌసింగ్ బోర్డు మచిలీపట్నం, కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఉంది మరియు సరిహద్దుగా ఉంది. **తూర్పు:** ఫ్లాట్ నెం.23 ఆస్తి, **పడమర:** ప్రైవేట్ భూమి మరియు రోడ్డు, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఇతర ఆస్తి.

బకాయి మొత్తం	రిజర్వు ధర (రూ.)	ఇఎమ్‌డి (రూ.)	తనిఖీ తేది, సమయం	విక్రయ తేది, సమయం
30 డిసెంబర్ 2025 నాటికి రూ.33,15,330.00/- (ముప్పై మూడు లక్షల పదిహేను వేల మూడు వందల ముప్పై మాత్రమే)	Rs. 35,89,000/-	Rs.3,58,000 /-	20-12-2025 11.00 am to 4.00 pm	From 11.30 on 30-12-2025

రుణగ్రహీత(లు) మరియు హామీదారుల పేరు: 1) శ్రీ పఠాన్ ఇస్మాయిల్ఖాన్ మరియు శ్రీ బాబు సైకిల్ మరియు స్పెయర్ పార్ట్స్ ఫ్లాట్ నెం. 169 న్యూ రాజ రాజేశ్వరిపేట విజయవాడ - 520003 వద్ద నివసిస్తున్నారు. ఇంకా ఇక్కడ నివసిస్తున్నారు: ఫ్లాట్ నెం. 168 మరియు 169, డోర్ నెం. 20-4/1-10 దగ్గర (డీడ్, పోలీస్ స్టేషన్ దగ్గర, వాటర్ ట్యాంక్ రోడ్, న్యూ రాజరాజేశ్వరిపేట, విజయవాడ-520015).
2) శ్రీమతి పఠాన్ మస్తాన్బీ మరియు శ్రీమతి పఠాన్ మున్ని ఫ్లాట్ నెం. 110,210 ఆదిత్య ఎంప్రెస్ హైట్స్ షేక్‌పేట్ హైదరాబాద్-500008లో నివసిస్తున్నారు. అలాగే నివాసం: ఫ్లాట్ నెం.902, బ్లాక్-డిలోని తొమ్మిదవ అంతస్తులో, "ఆసియానా అపార్ట్‌మెంట్స్", సర్వే నెం. 41, 42, 48, 49, 50, మరియు 53, కొత్తగూడ గ్రామంలో, శేరిలింగంపల్లి మండలం, ఆర్.ఆర్, హైదరాబాద్-500084లో ఉంది.

తనఖా ఆస్తుల వివరణ: ఫ్లాట్ నెం. 168 యొక్క మొత్తం భాగం మరియు పార్సిల్ 40 చదరపు గజాలు లేదా 33.44 చదరపు మీటర్లు సమీపంలో డోర్ నెం.20-4/1-10 ఎల్.పి నెం.1/2001 రెవెన్యూ వార్డ్ నెం.14 బ్లాక్ నెం.5 కొత్త రాజరాజేశ్వరి యొక్క నంబర్ 3 విజయవాడ గ్రామం గ్రామంలో ఉంది విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ భాగం విజయవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్‌లో **ఉత్తర**-ఫ్లాట్ నెం. 139 **దక్షిణ**-రోడ్డు **తూర్పు**-ఫ్లాట్ నెం. 167 **పశ్చిమ**-ఫ్లాట్ నెం. 169 సరిహద్దులో ఉంది.

బకాయి మొత్తం	రిజర్వు ధర (రూ.)	ఇఎమ్‌డి (రూ.)	తనిఖీ తేది, సమయం	విక్రయ తేది, సమయం
30 డిసెంబర్ 2025 నాటికి రూ.38,83,211.00 /- (ముప్పై ఎనిమిది లక్షల ఎనభై మూడు వేల రెండు వందల పదకొండు మాత్రమే)	Rs.44,28,000/-	Rs.4,43,000/-	20-12-2025 11.00 am to 4.00 pm	From 11.30 on 30-12-2025

రుణగ్రహీత(లు) మరియు హామీదారుల పేరు: శ్రీ కట్టా జోజమ్మ మరియు శ్రీ కట్టా మహేశ్ డోర్ నెం. 1-3/4-4, ఎన్.టి.ఎస్.నెం. 387/25 పార్ట్, సమీపంలో, నాలుగు పిల్లర్స్ సెంటర్ మరియు బాలాజీ టిఫిన్ హెూటల్, హిల్ రోడ్, కుమ్మరిపాలెం సెంటర్, విద్యాధరపురం, విజయవాడ-520012.

తనఖా ఆస్తుల వివరణ: ఆ స్థలం అంతా 121-0 చదరపు గజాలు లేదా 104-17 చదరపు మీటర్ల స్థలంతో పాటు ఆర్‌సిసి రూఫ్డ్ షెడ్ రెవెన్యూ వార్డ్ నెం.1 బ్లాక్ నెం.8 ఎన్‌టిఎస్ నెం.387/25 పార్ట్ అసిస్టెంట్ నెం. 1073002647 డోర్ నెం.1-3/4-4 కుమ్మరిపాలెం సెంటర్ వద్ద విద్యాధరపురం విజయవాడ ఎన్‌టిఆర్ జిల్లా సరిహద్దులో ఉంది. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా ఎన్‌టిఆర్ జిల్లా సరిహద్దులో ఉంది. **తూర్పు**-కొంత పి. కృష్ణ మరియు జాయింట్ పాసేజ్-22'-8" **దక్షిణ**-కొప్పుల కరుణానందమూర్తి-49'-6" **పశ్చిమ**-కొప్పుల పెరయ్య-21'0" కట్ట జోజమ్మ-50'3 **ఉత్తర**-ఆస్తి".

బకాయి మొత్తం	రిజర్వు ధర (రూ.)	ఇఎమ్‌డి (రూ.)	తనిఖీ తేది, సమయం	విక్రయ తేది, సమయం
రూ.17,76,818.00/- 30 డిసెంబర్ 2025 నాటికి (పదిహేడు లక్షల డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే)	Rs.41,98,000/-	Rs.4,20,000/-	03-01-2026 11.00 am to 4.00 pm	From 11.30 on 13-01-2026

రుణగ్రహీత(లు) మరియు హామీదారుల పేరు: శ్రీ జ్యోతిరమేష్ మురళీబాబు చెన్నంశెట్టి మరియు శ్రీమతి రత్నజ్యోతి చెన్నంశెట్టి డోర్ నెం: 7-15 రూ సం: 168, కోరుకొల్లు గ్రామం మరియు గ్రామ పంచాయితీ క్రిషన్ కైకలూరు 521343.

తనఖా ఆస్తుల వివరణ: ఆస్తి యొక్క అన్ని భాగాలు మరియు పార్సిల్ 242 చదరపు గజాల విస్తీర్ణంలో 13-13 సెం.మీ. విస్తీర్ణంలో ఉన్నాయి. ఆర్.ఎస్.నెం.168 కింది సరిహద్దులలో కృష్ణా జిల్లా కోరుకొల్లు కలిదిండి మండలం చన్నంశెట్టి వెంకయ్య యొక్క **తూర్పు**-స్థలం గ్రామంలో ఉంది **దక్షిణం**-పాపకాయల సుబ్బారావు యొక్క స్థలం పశ్చిమం: పాపకాయల సుబ్బారావు యొక్క స్థలం కొంత వరకు మరియు కొంత వరకు చెన్నంశెట్టి సత్యనారాయణ వైపు, చన్నంశెట్టి జ్యోతి రమేష్ మురళి బాబు యొక్క స్థలం.

బకాయి మొత్తం	రిజర్వు ధర (రూ.)	ఇఎమ్‌డి (రూ.)	తనిఖీ తేది, సమయం	విక్రయ తేది, సమయం
30 డిసెంబర్ 2025 నాటికి రూ.10,41,820.00 /- (పది లక్షల నలభై ఒక వేల ఎనిమిది వందల ఇరవై మాత్రమే)	Rs.24,77,000/-	Rs.2,48,000/-	03-01-2026 11.00 am to 4.00 pm	From 11.30 on 13-01-2026

ఇఎమ్‌డి సమర్పించిన తేదీ మరియు సమయం 1 నుండి 5 వరకు 20-12-2025 మరియు 6 మరియు 7 12-01-2026 సాయంత్రం 5 గంటలకు ముందు అభ్యర్థించే కెవైసి లేఖ, పాన్ కార్డ్, ఇఎమ్‌డి రుజువు, కాంటాక్ట్ పర్సన్ - యార్లగడ్డ హరి సందీప్-7032770025.

ఆశక్తి ఉన్న కొనుగోలుదారు/బిడ్డరు అవసరం మేరకు డిడి/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజియస్ ద్వారా వారి పేరుతోటి, డిసిబి బ్యాంక్ లిమిటెడ్ పేరుతో బయానాను డిపాజిట్ చేయగలరు. డిసిబి బ్యాంక్, అకౌంట్ పేరు డిసిబి బ్యాంక్ లోన్ రీపేమెంట్, అకౌంట్ నంబరు. 90020900000170, ఐఎఫ్‌యస్‌సి కోడ్ : DCBL0000037 లోవర్ పారెల్ శాఖ.

ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు క్రింద విధంగా :

1. ఇ-వేలం అనేది **"ఆన్ లైన్"** లో **"ఏది ఎక్కడ ఉన్నదో" "అది అక్కడ అలాగే"** జరుపబడును. వేలం అనేది బ్యాంక్ వారు ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ ద్వారా మెసెర్స్.ఫోర్‌క్లోజర్ ఇండియా (సంప్రదించాల్సిన నెం. ..... వద్ద వెబ్ పోర్టల్ **https://www.bankauctions.in** ద్వారా జరుపబడును. ఇ-వేలం టెండర్ డాక్యుమెంటులో ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, సాధారణ నియమాలు మరియు నిబంధనలు కలిగి వేలం మరియు అమ్మకం వెబ్‌సైట్ **https://www.bankeauctons.com** ద్వారా అందుబాటులో ఉంటాయి.
2. ఆధీకృత అధికారి యొక్క వివరణ మేరకు, ఆస్తులకు సంబందించి ఎటువంటి గొడవలు లేవు. ఏదైతే ఆసక్తి ఉన్న బిడ్డరుదారు సొంత పరిధిని ఉపయోగించి ఆస్తికి సంబందించిన ఎలాంటి గొడవలు ఉన్నాయో బిడ్ దాఖలుకు ముందుగానే ఆస్తులకు సంబందించిన వేలం మరియు గొడవలు/హక్కులు/బకాయిలు/ ఆస్తిని పాడుచేసే విభాగాలును మీరు తెలుసుకొనగలరు, ఇ-వేలం యొక్క ప్రకటన తెలియపరచలేదు మరియు ఎటువంటి కమిట్‌మెంట్‌కు ఆధారపడలేదు మరియు బ్యాంకు వారు తరుపు నుంచి కూడా. ఆస్తికి సంబందించి అన్ని ఉన్న మరియు లేని భవిష్యత్‌కు సంబందించిన గొడవలు బ్యాంకు వారికి తెలిసినవి మరియు తెలియనివి అమ్మబడును. ఆధీకృత అదికారికి మరియు / సెక్యూర్డ్ క్రెడిటార్‌కు మూడవ వ్యక్తి ద్వారా వచ్చిన గొడవలు/హక్కులు/బకాయిలకు ఎటువంటి సంబందం లేదు.
3. బిడ్ విజయవంతం కాకపోతే వడ్డీ లేకుండానే బయానా తిరిగి ఇవ్వబడుతుంది. దిగువసంతకాదారుకు అన్ని ఆఫర్లను ఆమోదించే మరియు తిరస్కరనించే హక్కు కలిగి ఉంటుంది మరియు వేలం యొక్క అమ్మకం ఎటువంటి కారణం తెలుపకుండానే పోస్ట్ పోన్ చేసే అధికారం ఉంటుంది. ఆఫర్ కనుక ఆమోదించబడితే కొనుగోలుదారు 25 శాతం (బయానా మొత్తం కాకుండా) ను అమ్మకం ధరను వేలం రోజునే డిపాసిట్ చేయాలి మరియు లేదా కొనుగోలుదారు డిపాజిట్ చేయని యెడల బయానాను బహిష్కరించవలసి ఉంటది మరియు ఆస్తి అనేది మరలా తిరిగి వేలం వేయబడుతుంది. కొనుగోలు ధర యొక్క మిగతా ధర అమ్మకం అనేది పూర్తయిన 15 రోజుల తర్వాత కట్టవలసి ఉంటుంది మరియు ఉన్న సమయములో మీరు కట్టకపోతే బయానాను బహిష్కరించవలసి ఉంటుంది మరియు ఆస్తి అనేది మరలా తిరిగి వేలం వేయబడుతుంది. ఇతర స్టాట్యూటరీ బకాయిలు/పన్నులు/స్టాంప్ డ్యూటీ/ రిజిస్ట్రేషన్ ఫీజు/ ఇతర బదిలీ ఫీజులు కొనుగోలుదారు కట్టవలసి ఉంటుంది.
4. అమ్మకం అనేది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002

తేది : 11.12.2025న, ప్రదేశం : విజయవాడ.
సం/- అధీకృత అధికారి **డిసిబి బ్యాంక్ లిమిటెడ్**

మానవాళి మనుగడకు దిక్సూచి

- ఆధునిక కాలంలో స్పేస్ అప్లికేషన్ సెంటర్ కీలకపాత్ర

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి-అహ్మదాబాద్

ఆధునిక కాలంలో మానవ మనుగడలో అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తోంది. ఏది కావాలన్నా చేతిలో సెల్‌ఫోన్ నుంచే అన్ని తెప్పించుకునే స్థితిలో వున్నాం. దీని వెనుక శాస్త్రవేత్తల కృషి, పరిశోధనల ఫలితాలున్నాయి. ఇందులో భాగంగా అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్లో జరుగుతోన్న పరిశోధనలు ఎన్నో ప్రయోజనాలు అందిస్తున్నాయి. తుపానులు సమయాల్లో ముందుగానే ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణాపాయం జరగకుండా కాపాడగలుగుతున్నారంటే ఈ సాంకేతిక పరిజ్ఞానం స్పేస్ సెంటర్ నుంచే అందుతోంది. కమ్యూనికేషన్, నావిగేషన్, భూమి, గ్రహాల పరిశీలన, వాతావరణంలోని మార్పులను నిరంతరం గమనిస్తూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తోంది. బుధవారం నాడు ఎపి మీడియా ప్రతినిధులు స్పేస్ సెంటర్‌ను సందర్శించగా.. అక్కడ శాస్త్రవేత్తలు ప్రస్తుతం జరిగే పరిశోధనలను వివరించారు. ల్యాబ్‌లలో చేస్తున్న నూతన ఆవిష్కరణలు, సెమికండక్టర్ వంటి వాటిని విశదీకరించి వెల్లడించారు. ప్రత్యక్షంగా చూపించారు. తొలుత స్పేస్ సెంటర్ ఎగ్జిబిషన్ కేంద్రంలో ఛాయా చిత్రాల్లో స్పేస్ సెంటర్ ఆవిష్కరణలను వివరించారు. అనంతరం స్పేస్ సెంటర్ డైరెక్టర్ నీలేష్ ఎం దేశాయ్ ఎపి మీడియా ప్రతినిధులతో భేటీ అయ్యారు. అక్క ఇప్పటి వరకూ జరిగిన పరిశోధనల ఫలాలు ప్రజలకు ఎలా ఉపయోగపడుతున్నాయో వివరించారు. శాటిలైట్‌కు అవసరమైన అన్ని రకాల కీలక పరికరాలు అక్కడే తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఇస్రో కింది వున్న ముఖ్యమైన కేంద్రాల్లో ఇదొకటిగా పేర్కొన్నారు. సాటిలైట్లో వాడే కెమెరాలు, మాడ్యులర్స్ తయారు చేస్తామన్నారు. అక్కడ నుంచి వాటిని తరలించి వివిధ కేంద్రాల్లో అవసరమైన పరికరాలు అమర్చాకే చివరికి లాంచింగ్ కేంద్రానికి వెళ్తుందన్నారు. ప్రస్తుతం అక్కడ సెమికండక్టర్లు కూడా తయారవుతున్నాయన్నారు. ఇప్పటి వరకూ థాయిలాండ్, చైనాపైనే వీటి కోసం ఆధారపడినట్లు చెప్పారు. ఇప్పుడు సొంత టెక్నాలజీతో అక్కడే తయారు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని రకాల శాస్త్రాలకు స్పేస్ సెంటర్ నుంచి సాంకేతికతను అందిస్తున్నామన్నారు. వ్యవసాయం స్థితిగతుల అధ్యయనానికి, వాతావరణ పరిస్థితుల అంచనాలు అక్కడ్నుంచే జరుగుతాయని చెప్పారు. నావిగేషన్ ఎంతో కీలకంగా మారిందని, అది కూడా అక్కడే తయారుచేసిన అప్లికేషన్ అన్నారు. ప్రభుత్వాలకు కావాల్సిన అన్ని రకాల సేవలకు అక్కడ నుంచి సాంకేతికత రూపొందిస్తున్నామన్నారు. గగనయాన్ ప్రయోగం ప్రధాన కర్తవ్యంగా చెప్పారు. 2027లో ప్రయోగించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు. అన్నీ సిద్ధంగానే ఉన్నాయన్నారు. అయితే వ్యోమగాములు వెళ్లాల్సి ఉన్నందున తర్జనభర్జనలు సాగుతున్నాయని తెలిపారు. ఇది దశలవారీ జరగాల్సిన ప్రక్రియగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పేస్ సెంటర్ శాస్త్రవేత్తలు డాక్టర్ అభా చాబ్రా, శాంతను సిన్హా, రాష్ట్రానికి చెందిన శాస్త్రవేత్తలు సునీల జోగేశ్వరావు, వెంకట రమణ, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఎపి డైరెక్టర్ సురేష్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం జోక్యం చేసుకోవాలి

న్యూఢిల్లీ : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి వైసిపి ఎంపిలు వినతి పత్రం అందజేశారు. బుధవారం పార్లమెంట్‌లో మంత్రి కార్యాలయంలో కలిసి వినతీపత్రం అందజేశారు. ఎంపిలు వైవి సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, అయోధ్య రామిరెడ్డి, మద్దిల గురుమూర్తి, తనూజ రాణి తదితరులు పాల్గొన్నారు.

గాజాలో అందని మానవతా సాయం

- కాల్పుల విరమణ నిబంధనల అనంతరం ఇజ్రాయిల్ అడ్డంకులు

జెరూసలేం : గాజాలో ఇజ్రాయిల్ దుందుడుకు చర్యలు మానటం లేదు. రెండోవిడత శాంతి చర్యలు జరుపుతామంటూనే నెతాన్యాహు బరితెగింపుపై అంతర్జాతీయ సమాజం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అలాగే గాజాలో అందించే సాయంలో ఆహార సరఫరా మరింతగా తగ్గినట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఇజ్రాయిల్, హమాస్ మధ్య అక్టోబర్ కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం..ఇజ్రాయిల్ ప్రతిరోజూ గాజాలో 600 ట్రక్కుల సహాయాన్ని అనుమతించడానికి అంగీకరించింది. కానీ సహాయ ప్రవాహం పునఃప్రారంభమైన అక్టోబర్ 12 నుంచి డిసెంబర్ 7 వరకు సగటున రోజుకు 459 ట్రక్కులు మాత్రమే గాజాలోకి ప్రవేశించాయి. కాల్పుల విరమణ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి (ఈ ఆదివారం) వరకు సుమారు 18,000 ట్రక్కుల ఆహార సహాయం గాజాలోకి ప్రవేశించిందని సిఓజిఎటి తెలిపింది. కాల్పుల విరమణ తర్వాత భూభాగంలోకి ప్రవేశించిన మొత్తం సహాయంలో ఆ సంఖ్య 70 శాతంగా ఉన్నదని వెల్లడించింది. ఈ లెక్కన మొత్తం 25,700 ట్రక్కులకు పైగా సహాయం గాజాలోకి ప్రవేశించింది. ఆదివారం నాటికి కాల్పుల విరమణ నిబంధనల ప్రకారం ప్రవేశించాల్సిన 33,600 ట్రక్కుల కంటే ఇది చాలా తక్కువ. కాల్పుల విరమణ అనంతరం డిసెంబర్ 7 మధ్య గాజా క్రాసింగ్‌ల వద్ద 6,545 ట్రక్కులను మాత్రమే అప్‌లోడ్ చేశారు. అంటే రోజుకు 113 ట్రక్కులు మాత్రమేనని అమెరికా కూడా ధ్రువీకరించింది.

ఆకలితో అలమటిస్తున్న తల్లులు

యుద్ధ సమయంలో గాజాలోని కొన్ని ప్రాంతాలను తాకిన కరువు నుంచి పాలస్తీనా భూభాగం కోలుకోవడానికి కష్టపడుతుండగా ఆహారం కొరతగా తీవ్రంగా ఉంది. ముఖ్యంగా గాజాలో ఆకలితో ఉన్న తల్లులు పోషకాహార లోపంతో బాధపడుతున్న శిశువులకు జన్మనిస్తున్నారు. వీరిలో కొందరు ఆస్పత్రిలో మరణించారని యూనిసెఫ్ నివేదిక పేర్కొంది.

వర్షాలు...తీవ్రమైన చలి

ఇక్కడ శీతాకాల వర్షాలు కురుస్తున్న కొద్దీ..తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డేరాలలో నివసిస్తున్న కుటుంబాల బాధలు వర్ణనాతీతం. ఓవైపు వరదలు, మరోవైపు తీవ్రమైన చలిని తట్టుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇజ్రాయిల్‌పై మరింత అంతర్జాతీయ ఒత్తిడి కోసం హమాస్ పిలుపునిచ్చింది. కీలక సరిహద్దు క్రాసింగ్‌లను తెరవడానికి, భూభాగంపై ప్రాణాంతక దాడులను నిలిపివేయాలని హమాస్ కోరుతున్నది. అలాగే స్ట్రిప్‌లోకి మరింత సహాయాన్ని అనుమతించడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

నెం.టిఓ/176 టు 178/2025-26, తేది: 05.12.2025
కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స విభాగమే, మచిలీపట్నం వారిచే కృష్ణా జిల్లా, పరిధిలో PAMJAY నిధుల నుండి మంజూరు కాబడిన 3 త్రాగునీటి సరఫరా పనులకు రూ.50.50 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ డాక్యుమెంట్లు ది.12.12.2025, ఉ.11 గం.ల నుండి అందుబాటులో ఉండును. వివరాలను https://tender.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్.9100121319.
DIPRNo: 18338/CL/ADVT/1/1/2021-22
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స విభాగము, మచిలీపట్నం

స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడం ఏమనగా,

దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద **సమ్మాన్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్ (CIN:U65923DL2006PLC150632) (గతంలో ఇండియాబుల్స్ కమర్షియల్ క్రెడిట్ లిమిటెడ్ అని పిలిచేవారు)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HDLAVJW00489922** లో తేదీ **28.05.2025** నాటికి నోటీసులో పేర్కొన్న **రూ. 75,96,190.60 (డెబ్బై ఐదు లక్షల తొంభై ఆరు వేల నూట తొంభై రూపాయల అరవై పైసలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **మద్దిరాల భాస్కరరావు మరియు మద్దిరాల నాగమణి అలియాస్ మద్దిరాల నాగమిని** లను కోరుతూ తేదీ **29.05.2025** నాడు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

రుణగ్రహీత (లు) మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకం చేసిన వ్యక్తి సబ్ కింద అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా దిగువ వివరించిన ఆస్తిని **ఆస్తిని స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీత (లు) మరియు సాధారణ ప్రజలకు దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. చట్టంలోని సెక్షన్ 13(4) **08.12.2025** నాటి భద్రతా ఆసక్తి (అమలు) రూల్స్, 2002లోని 8వ నిబంధనతో చదవబడింది.

ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేదీ **28.05.2025** నాటికి **సమ్మాన్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్ (గతంలో ఇండియాబుల్స్ కమర్షియల్ క్రెడిట్ లిమిటెడ్ అని పిలిచేవారు)** కి **రూ. 75,96,190.60 (డెబ్బై ఐదు లక్షల తొంభై ఆరు వేల నూట తొంభై రూపాయల అరవై పైసలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ అస్తులని రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

ఆస్తి యొక్క ఆ భాగం మరియు పార్శిల్ అంతా, నేల మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్.సి.సి. పైకప్పు గల నివాస భవనం, 764 చదరపు గజాలు లేదా 638.79 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించబడింది. నరసపురం గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఇంటి స్థలం, విస్సన్నపేట ఆదాయం, నరసపురం గ్రామం ద్వారా కప్పబడిన ఆస్తి దాని సైట్ నెం: 374/7, ఆస్తి బేరింగ్ డోర్ నెం: 3-12, (కొత్త డి. నెం.) & 3-131 (పాత) యాస్ నెం: 689, విస్సన్నపేట సరోవర పరిధిలోని ఆస్తి, గతంలో కృష్ణ జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా దిగువ సరిహద్దులతో:-
తూర్పు : పసుపులేటి నాగేశ్వరరావు ఆస్తి- 66లింక్స్
పశ్చిమం : రోడ్ 63 లింకులు
ఉత్తరం : కంచర్ల వెంకట స్వామి ఆస్తి-234 లింకులు
దక్షిణం : పసుపులేటి సీతారామయ్య ఆస్తి సైట్ 256 లింక్‌లు

తేదీ : 08.12.2025
స్థలం : కృష్ణ
అధికృత అధికారి
సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్
(గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు)

homefirst We'll take you home
Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 180030008425
Email ID: loanfirst@homefirstindia.com

స్వాధీనతా నోటీసు
రెఫ్ : సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 యొక్క సబ్ రూల్ (1) కింద స్వాధీనతా నోటీసు

ఏదైతే, **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు, క్రింద ఇవ్వబడిన దాని సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసుకు అనుగుణంగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క యాక్ట్ నం.54) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(2) క్రింద అతని అందించబడిన అధికారాలను ఉపయోగిస్తూ సంబంధిత నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోపట మిగిలిన బకాయిలు చెల్లించమని పేరు క్రింద మిమ్మల్ని/రుణగ్రహీతలను కోరడమైనది. మీరు/రుణగ్రహీతలు, ఏది ఏమైనా నిర్ణీత సమయంలోపట మిగిలిన బకాయిలు చెల్లించుటలో విఫలం చెందినారు, కావునా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారు అధ్యాయనం చేసి మరియు ఆక్కడ క్రింద రూల్స్‌తో చదువుతూ SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) నిబంధనల క్రింద నిర్ణయించే హక్కులు కలిగి ఉండి, ఇక్కడ దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనం చేసుకోవడమైనది:

క్ర సం.	రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	తనఖా ఆస్తి వివరణ	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి మొత్తం బకాయిలు (రూ.లో)	స్వాధీనతా తేది
1.	రాజేశ్వరి వలేటి, రవితేజ వలేటి, కృష్ణ తేజ వలేటి, శ్రీనివాస రావు వలేటి	ఇల్లు-డోర్.నం.213-16, డోర్.నం.4-106,మూల్యాంకనం నం.706, హైస్కూల్ రోడ్, గణపవరం గ్రామం జిపి, నాదెండ్ల మండలం, పల్నాడు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522619. **సరిహద్దులు:** తూర్పు వైపు- వలేటి సుబ్బా రావు ఆస్తి, దక్షిణం వైపు - పంచాయతీ బజార్, పడమర వైపు- వాలేటి రాఘవ రావు ఆస్తి, ఉత్తరం వైపు - కరి శివ కుమారి ఆస్తి.	03-10-2025	16,30,955	08-12-2025
2.	ప్రతిపాటి శీలయ్య, ప్రతిపాటి నాగరత్నం	ఇంటి-డోర్ నెం:9-104, మూల్యాంకనం నం:1176, డోర్ నం:395-ఎ1, పాటిబండ్ల గ్రామ పంచాయతీ ప్రాంతం, పెదకూర మండలం, పెదకూరపాడు ఉప జిల్లా, ఎల్లక, నరసరావుపేట రీ జిల్లా, పల్నాడు జిల్లా:522402,గుంటూరు,ఆంధ్రప్రదేశ్-522402. సరిహద్దు: తూర్పు వైపు - పాటిబండ్ల ఎన్నయ ఆస్తి, దక్షిణం వైపు - ప్రతిపాటి జోసు ఆస్తి, పడమర వైపు - ప్రతిపాటి మణి కుమార్ ఆస్తి, ఉత్తరం వైపు - పంచాయతీ బజార్.	03-10-2025	7,91,186	08-12-2025

రుణగ్రహీత మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా **రుణగ్రహీత/హామీదారుడు మరియు సాధారణ ప్రజలకు** నోటీసు ఇవ్వడమేమనగా, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతను అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా పైన సూచించిన ఆస్తులు/సెక్యూర్డ్ అసెట్స్ ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు పూర్తి మొత్తం చెల్లింపు వరకు తదుపరి వడ్డీతో ఆస్తులు/సెక్యూర్డ్ అసెట్స్ ఎదురుగా పైన పేర్కొన్న మొత్తం **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** చార్జ్‌కు లోబడి ఉండవలెను. సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలు అహ్వానించడమైనదని రుణగ్రహీతలు శ్రద్ధ వహించవలెను.

తేది : 11-12-2025
ప్రదేశం : విజయవాడ
సం/- ఆధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

HDFC BANK
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచ్: 1వ అంతస్తు, శ్రీ హరి టవర్స్, నెం.59ఏ-1-5/1, మేరీ స్టెల్లా కాలేజీ పక్కన, విజయవాడ-520008.
CIN L65920MH1994PLC080618, Website: www.hdfcbank.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడుతూ సెక్షన్ 13(2) క్రింద.

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** (తేది: 17 మార్చి, 2023 నాటి గౌ॥ ఎన్‌సిఎల్‌టి-ముంబై వారి ఉత్తర్వు ద్వారా ఆమోదం పొందిన విలీన పథకం క్రింద హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో పూర్వపు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ వారు విలీనమైనారు) (హెచ్‌డిఎఫ్‌సి) యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము క్రింద తెలియజేసినట్లు సంబంధిత నోటీసు/లుల తేది నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీసు/లలలో తెలిపిన బకాయి మొత్తమును తిరిగి చెల్లించమని ఋణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)లను కోరుతూ వివరములు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది. ఈ క్రింది సంతకందారు సదరు ఋణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) తెలియబర్చిన ఆఖరి చిరునామాల యొక్క ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించడమైనది. అంతేగాక సదరు నోటీసు కాపీలు ఈ క్రింది సంతకందారు వద్ద లభ్యమగును మరియు ఋణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) సంబంధిత సదరు కాపీలు కావల్సిన వారు ఈ క్రింది సంతకందారు నుండి ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలయందు పొందవచ్చును. ఇందుకు సంబంధించి సదరు ఋణ ఒప్పందము మరియు ఇతర డాక్యుమెంట్లు/ వ్రాసిన దాని ప్రకారము ఏవైనా ఉన్నచో వీటితో చదువబడే బకాయి మొత్తము చెల్లింపు తేదీ మరియు/ లేదా రాబట్టుకొను వరకు కాలమ్ (సి) నందు దిగువ తెలియజేయబడిన సంబంధిత తేదీల నుండి సదరు డిమాండ్ నోటీసులలో వివరించబడిన ప్రకారము తదుపరి వడ్డీతో సహా వారి సంబంధిత పేర్లతో క్రింది తెలయజేబడిన మొత్తములను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా **హెచ్‌డిఎఫ్‌సికి** చెల్లించవల్సిందిగా సదరు ఋణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)కు మరొక పర్యాయము ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. సదరు ఋణగ్రహీత(లు)చే వరుసగా **హెచ్‌డిఎఫ్‌సికి** దిగువ సెక్యూర్డ్ చేయబడిన ఆస్తి(లు) ఋణం తిరిగి చెల్లించుటకు తగిన విధంగా సెక్యూరిటీగా తనఖా పెట్టబడినవి. సెక్యూర్డ్ ఆస్తి/లను విడిపించుటలో లభ్యతనందు గల సమయమునకు సంబంధించి చట్టము యొక్క సెక్షన్ 13 నందలి ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా ఋణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)ల దృష్టికి తేవడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ చట్టపరమైన వారసులు/ చట్టపరమైన ప్రతినిధుల పేరు	మొత్తం బకాయి	డిమాండ్ నోటీసు తేది	సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తి(లు) వివరణ
(a)	(b)	(c)	(d)	(e)
1	శ్రీ పటాన్ సత్తార్ ఖాన్ (రుణగ్రహీత)	31 ఆగస్టు 2025* నాటికి 32,22,025/-	23-అక్టోబర్ -2025	**షెడ్యూల్-ఎ:-** గుంటూరు జిల్లా, గుంటూరు ఉప-జిల్లాలో ఉన్న ఆస్తి యొక్క ఏదైనా భాగం లేదా పార్శిల్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, గుంటూరు నగరం, నందివెలుగు రోడ్, వెంకట్రామ థియేటర్ దగ్గర, పట్టా నెం.22, గుంటూరు గ్రామం యొక్క డో.నెం.670/1 సర్వే ప్రకారం డో.నెం.670 కలిగి ఉంది, దీనిలో ఫ్లాట్ నెం. 1, 2, 3, 4, 5, 6, సౌత్ ఎమ్ వైపున 81.50 చదరపు గజాలు మరియు సైట్ యొక్క వెస్ట్ ఎమ్ వైపున 166.52 చదరపు గజాలు మరియు గ్రౌండ్ లో అందుబాటులో ఉన్న విస్తీర్ణాన్ని కలిగి ఉన్న 2751.86 చదరపు గజాలు, సమీప డోర్ నెం. 16-33-3 తో **సరిహద్దులుగా ఉన్నాయి: తూర్పు:** ప్రైవేట్ గల్లి, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు గల మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, **పశ్చిమం:** 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** ఆస్తి షేక్ బషీర్, ఎస్/ఓ కి చెందినది. అబ్దుల్లా గ్రౌండ్‌లోని కొలతల ప్రకారం ఈ సరిహద్దుల లోపల 2751.86 చదరపు గజాలు లేదా 2300.91 చదరపు మీటర్లు, అందులోని స్థలం మరియు ఈజ్‌మెంట్‌లు మరియు ఉపకరణాలు మొదలైన వాటి యొక్క అన్ని హక్కులను కలిగి ఉంటుంది, దీనిలో. **షెడ్యూల్-బి:-** 'ఎ' షెడ్యూల్ సైట్ యొక్క మొత్తం 2751.86 చదరపు గజాల విస్తీర్ణంలో 39.31 చదరపు గజాలు లేదా 32.86 చదరపు మీటర్లు కొలిచే విభజించబడని మరియు పేర్కొనబడని వాటా మరియు "సీతారామ్ సఫైర్" యొక్క రెండవ అంతస్తులో 1050 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో (సాధారణ ప్రాంతాలు మరియు ఒక కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా) ఉన్న ఒక రెండు పడకల గదుల ఫ్లాట్ బేరింగ్ నెం.311తో పాటు, పైన పేర్కొన్న సైట్ వాటా కోసం మొత్తం నిర్మాణంలో నిర్మించబడిన ఈ స్థలాన్ని ఈ క్రింది విధంగా **సరిహద్దులుగా కలిగి ఉంది: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.310 మధ్య, **పశ్చిమం:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై మరియు కామన్ లిఫ్ట్ ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.312 మధ్య. ఈ సరిహద్దులలో రెండవ అంతస్తులో, అంటే, చెప్పబడిన "సీతారామ్ సఫైర్" యొక్క స్టిల్ట్, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుల పైన ఉన్న ఒక ఫ్లాట్ నెం.311 మరియు సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు, ఈజ్‌మెంట్స్, అపార్టెన్స్‌లు మొదలైన వాటి హక్కులు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ప్రాంతం కేటాయింపు.
2	మిస్టర్ పటాన్ సత్తార్ ఖాన్ (రుణగ్రహీత)	31 ఆగస్టు 2025* నాటికి రూ.31,37,821/-	23-అక్టోబర్ -2025	**షెడ్యూల్-ఎ:-** గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గుంటూరు నగరం, నందివెలుగు రోడ్డు, వెంకట్రామ థియేటర్ దగ్గర, పట్టా నంబర్ 022 వద్ద ఉన్న ఆస్తి మొత్తం, గుంటూరు గ్రామం యొక్క డో.నెం.670/1 సర్వే ప్రకారం డో.నెం.670 కలిగి ఉంది, దీనిలో ఫ్లాట్ నంబర్ 1, 2, 3, 4, 5, 6 దక్షిణం వైపున 81.50 చదరపు గజాలు మరియు సైట్ యొక్క పశ్చిమం వైపున 166.52 చదరపు గజాలు మరియు గ్రౌండ్‌లో అందుబాటులో ఉన్న 2751.86 చదరపు గజాల స్థలం, సమీప డోర్ నంబర్ 16-33-3తో **సరిహద్దులుగా ఉన్నాయి: తూర్పు:** ప్రైవేట్ గల్లి, దక్షిణం: 40 అడుగుల వెడల్పు గల మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: 20 అడుగులు వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ఆస్తి షేక్ బషీర్, ఎస్/ఓ కి చెందినది. అబ్దుల్లా ఈ సరిహద్దులలో గ్రౌండ్ 2751.86 చదరపు గజాలు లేదా 2300.91 చదరపు మీటర్ల కొలతల ప్రకారం, దానిలోని సైట్ మరియు ఈజ్‌మెంట్‌లు మరియు అప్రెంటెనెన్స్‌ల యొక్క అన్ని హక్కులతో సహా, దీనిలో., **షెడ్యూల్-బి:-** 'ఎ' షెడ్యూల్ సైట్ యొక్క మొత్తం 2751.86 చదరపు గజాల విస్తీర్ణంలో 39.31 చదరపు గజాలు లేదా 32.86 చదరపు మీటర్ల కొలతలు కలిగిన విభజించబడని మరియు పేర్కొనబడని వాటా మరియు **"సీతారామ్ సఫైర్"** యొక్క 2వ అంతస్తులో 1050 చదరపు అడుగుల స్తంభ ప్రాంతంతో (సాధారణ ప్రాంతాలు మరియు ఒక కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా) ఉన్న ఒక సెమీ-ఫినిష్డ్ రెండు బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.312తో పాటు, పైన పేర్కొన్న సైట్ వాటా కోసం మొత్తం నిర్మాణంలో కేటాయించబడినది: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పశ్చిమం:** సాధారణ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. ఈ సరిహద్దుల లోపల ఒక సెమీ-ఫినిష్డ్ ఫ్లాట్ నెం.312, రెండవ అంతస్తులో అంటే, చెప్పబడిన **"సీతారామ్ సఫైర్"** యొక్క స్టిల్ట్, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుల పైన మరియు అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు, సడలింపులు, ఉపకరణాలు మొదలైన హక్కులు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ప్రాంతం కేటాయింపుతో సహా ఉంది.

*చెల్లింపు తేది వరకు మరియు/లేదా వసూలయ్యేంతవరకు అయిన తదుపరి వడ్డీ, వ్యయాలు, చార్జీలు మొదలైన వాటీతో.
సదరు ఋణగ్రహీతలు పైన తెలిపిన విధంగా **హెచ్‌డిఎఫ్‌సికి** చెల్లింపుచేయడంలో విఫలమైతే, ఖర్చులు మరియు పరిణామాలకు పూర్తిగా సదరు ఋణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)ల బాధ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించు నియమాల క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి (ఆస్తులు)/ స్థిరాస్తి (స్థిరాస్తులపై) **హెచ్‌డిఎఫ్‌సి** ముందుకు సాగుతుంది.
హెచ్‌డిఎఫ్‌సి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి (ఆస్తులు)/ స్థిరాస్తి (స్థిరాస్తులు)లను అమ్మకం, లీజు, ఇతరత్రా ఏ విధంగానైనా బదిలీ చేయటానికి సదరు చట్టం క్రింద సదరు ఋణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) నిరోధించబడినారు. ఏ వ్యక్తి అయినా సదరు చట్టంలోని నిబంధనలను లేదా దాని క్రింద రూపొందించిన నియమాలను ఉల్లంఘించేందుకు ప్రేరేపిస్తే చట్టం క్రింద ఏర్పాటు చేసిన విధంగా కారాగార శిక్ష మరియు/ లేదా జరిమానా విధించబడుటకు బాధ్యులవుతారు.

తేది: 11-12-2025
ప్రదేశం: విజయవాడ
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
అధీకృత అధికారి
నమోదిత కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్ (వెస్ట్), ముంబై-400020.

హెచ్-1బి వీసా ఇంటర్వ్యూల వాయిదా

న్యూఢిల్లీ : అమెరికా విదేశాంగ శాఖ కొత్తగా చేపట్టిన సోషల్ మీడియా తనిఖీ విధానంతో మన దేశంలో హెచ్-1బి వీసా దరఖాస్తుదారులు పెద్ద ఎత్తున ఇబ్బందులు పడుతున్నారు. అనేకమంది దరఖాస్తుదారుల ఇంటర్వ్యూలు వచ్చే సంవత్సరానికి వాయిదా పడ్డాయి. భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం మంగళవారం రాత్రి ఈ విషయాన్ని వెల్లడించింది. 'వీసా నియామకం రీషెడ్యూల్ అయిందంటూ మీకు ఈ-మెయిల్ వచ్చిన పక్షంలో నూతన నియామక తేదీ విషయంలో కార్యాలయం మీకు సహాయం చేస్తుంది' అని దరఖాస్తుదారులకు తెలిపింది. అలాగే, రీషెడ్యూల్ గురించి తెలియజేసిన తర్వాత కూడా గతంలో తెలియజేసిన ఇంటర్వ్యూ తేదీ రోజున కాన్సులేట్‌కు వస్తే ప్రవేశం నిరాకరించడం జరుగుతుందని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరించింది. గతంలో తెలియజేసిన నియామక తేదీ రోజు వస్తే ఎంబసీ లేదా కాన్సులేట్‌లో ప్రవేశించడానికి అనుమతించబోమని స్పష్టం చేసింది. దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను తనిఖీ చేసే నిమిత్తం వచ్చే వారాలకు అనేక ఇంటర్వ్యూలను రీషెడ్యూల్ చేశారని ఓ అటార్నీ చెప్పారు. హెచ్-1బి వీసా దరఖాస్తుదారులు, వారిపై ఆధారపడిన హెచ్-4 వ్యక్తుల కోసం స్క్రీనింగ్, పరిశీలన చర్యలను అమెరికా ప్రభుత్వం కఠినతరం చేసిన సంగతి తెలిసిందే. ఈ చర్యల్లో భాగంగా ఈ వ్యక్తుల అన్ని సోషల్ మీడియా ఖాతాల ప్రొఫైల్స్ యొక్క గోప్యతా సెట్టింగ్‌లను 'పబ్లిక్'గా మార్చాలని ఆదేశించింది. ఈ నెల 15 నుంచి దరఖాస్తుదారుల ఆన్‌లైన్ సమాచారాన్ని అధికారులు సమీక్షిస్తారు.

వందేమాతరం దేశ ప్రజల ఐక్యతకు దిక్సూచి

- బిజెపి చరిత్రను వక్రీకరిస్తోంది
- వందేమాతర ఉద్యమంలో బిజెపి, సంఘపరివార్ వ్యక్తులు ఒక్కరైనా అరెస్టయ్యారా?
- రాజ్యసభలో అధికార బిజెపిని నిలదీసిన ప్రతిపక్షాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వందేమాతరం దేశ ప్రజల ఐక్యతకు దిక్సూచి అని, అయితే దాన్ని బిజెపి రాజకీయం చేస్తోందని ప్రతిపక్ష నేతలు ధ్వజమెత్తారు. అలాగే చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు. దేశం బ్రిటీష్ పాలనలో ఉన్నప్పుడు వందేమాతరం పాడినందుకు అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ప్రజలు అరెస్టయ్యారని గుర్తుచేశారు. ఇలా ఒక్కరైనా బిజెపి, నాటి సంఘపరివార్ వ్యక్తులు అరెస్టయ్యారా? అంటూ అధికార బిజెపిని ప్రతిపక్ష నేతలు నిలదీశారు. వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక చర్చ రాజ్యసభలో బుధవారం రెండో రోజూ కొనసాగింది. కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ మాట్లాడుతూ.. జవహర్‌లాల్ నెహ్రూను అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా ఈ చర్చను నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న చర్య అని విమర్శించారు. బిజెపి నేతలు నెహ్రూను అవమానించినప్పుడు, స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన ప్రతి ఒక్కరినీ అవమానిస్తున్నారని ఆయన అన్నారు. మన రాజకీయాల్లో చరిత్ర చాలా తక్కువ, మన చరిత్రలో రాజకీయాలు చాలా ఎక్కువని అన్నారు. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, ప్రభుత్వం వైపు ఉన్న ఇతర వ్యక్తులను ప్రస్తావిస్తూ, వారు చరిత్రకారులుగా మారాలని నిర్ణయించుకున్నారని, కానీ 'వక్రీకరించేవారు' అయ్యారని ఎద్దేవా చేశారు. మహాత్మా గాంధీ, మౌలానా ఆజాద్, రవీంద్రనాథ్ ఠాగూర్, జవహర్‌లాల్ నెహ్రూ, ఇతర నాయకులతో సహా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమిష్టి నిర్ణయం ప్రకారం వందేమాతరం ప్రస్తుత వెర్షన్‌ను ఉపయోగించారని అన్నారు. బిజెపి మతం ఆధారంగా ప్రజలను విభజిస్తోందని సిపిఎం ఎంపి ఎఎ రహీం అన్నారు. దేశం ఐక్యతతో వలసవాదానికి వ్యతిరేకంగా పోరాడిందని, ఆనాడు 'మతం ఆధారంగా విభజన జరగలేదు' అని ఆయన అన్నారు. కానీ బిజెపి మతం ఆధారంగా ప్రజలను విభజిస్తోందని విమర్శించారు.

వందేమాతరం రాజకీయ ప్రచారం కోసం రాయలేదు

వందేమాతరం రాజకీయంగా తప్పుడు సందర్భంలో ఉపయోగించబడుతోందని ఎంపి కపిల్ సిబల్ అన్నారు. వందేమాతరం, ఆనందమఠం చారిత్రక సందర్భాన్ని మనం అర్థం చేసుకోవాలన్నారు. 'ఇది పశ్చిమ బెంగాల్‌లో కరువు నేపథ్యంలో రాయబడింది' అని ఆయన చెప్పారు. 'అణచివేత ఉన్నచోట తిరుగుబాటు ఉంటుంది అనే అర్థంలో ఆనంద్‌మఠం రాయబడింది' అని అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా వందేమాతరం మన హక్కు అని ఆయన అన్నారు. వందేమాతరం రాజకీయ ప్రచారం కోసం రాయలేదని కేరళ కాంగ్రెస్ ఎంపి జోస్ కె మణి అన్నారు. పార్లమెంటులో సంబంధిత చర్చలు జరపడానికి బదులుగా బిజెపి దీనిని రాజకీయ ప్రచారంగా మారుస్తోందని విమర్శించారు.

ఈ పాట ప్రభుత్వ వైఫల్యాలను దాచదని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం, స్వాతంత్ర్య పోరాటంపై కూడా ఇలాంటి చర్చ జరగాలని శివసేన ఎంపి ప్రియాంక చతుర్వేది డిమాండ్ చేశారు. సరైన చరిత్ర నమోదు కావడానికి వందేమాతరంపై జరిగే ఈ చర్చను దేశ ప్రజలు ఆసక్తిగా వినాలని విజ్ఞప్తి చేశారు. వాట్సాప్ ద్వారా చరిత్ర నేర్చుకునే వారు ఆగిపోయేలా క్విట్ ఇండియా ఉద్యమం, స్వాతంత్ర్య పోరాటంపై చర్చలు జరపాలని కూడా ఆమె డిమాండ్ చేశారు. వందేమాతరం పాడినందుకు హిందూ మహాసభ నాయకులు ఒక్కరూ అరెస్టు కాలేదని కాంగ్రెస్ ఎంపి సయ్యద్ నసీర్ హుస్సేన్ అన్నారు.

అందరూ హిందువులుగానే నమోదు చేసుకోండి

- విహెచ్‌పి నేత వివాదాస్పద వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : రాబోయే జనగణనలో ప్రతి ఒక్కరూ తమ మతాన్ని హిందూ మతంగా నమోదు చేసుకోవాలని విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) అధ్యక్షుడు అలోక్ కుమార్ మంగళవారం వ్యాఖ్యానించారు. తమ కోసం విడిగా మతం కోడ్‌ను రూపొందించాలంటూ ఆదివాసీలు సహా సమాజంలో వివిధ వర్గాల నుండి డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో ఈ విపరీత వ్యాఖ్యలు వెలువడ్డాయి. కర్ణాటకలోని లింగాయత్‌లకు చెందిన కొన్ని వర్గాలు, గిరిజన ప్రాంతాల్లో సర్నాలు, జాతవ్‌లు, ఎస్‌సి, ఎస్‌టిల్లోని కొంతమంది తమను హిందువులతో కలపకుండా ప్రత్యేకంగా పేర్కొనాలని కోరుతున్నారు. హిందూ సమాజాన్ని చీల్చడానికి జరిగే అటువంటి ప్రయత్నాలు విఫలం చేసి, అందరం ఒకటిగా నిలిచేలా చూస్తామని ఆయన అన్నారు. విహెచ్‌పి సెంట్రల్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. మతపరమైన మైనారిటీలను నిర్వచించే ప్రమాణాలను పున:పరిశీలించాలంటూ రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ద్వారా దేశ ప్రజలు తమ పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సి వస్తుందని ప్రతిపక్షాలు ఆందోళనలు చేస్తున్న తరుణంలో విహెచ్‌పి నేత ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

SBFC

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం:- యూనిట్ నం.103, ఒకటవ అంతస్తు, సి & బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, చాకల గ్రామం, ఆందేరి-కుర్ల రోడ్, ఆందేరి (తూర్పు), ముంబాయి-400059.

స్వాధీనతా నోటీసు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(2) ప్రకారం

ఏదైతే దిగువసంతకందారు అయిన **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద అతనికి అందించిన అధికారలను ఉపయోగించడం ద్వారా సెక్యూర్డ్ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, లోని 8వ నిబంధనతో చదవబడిన సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసును జారీ చేస్తూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలపై, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించాలి.
రుణగ్రహీత/సహ రుణగ్రహీతలు ఆ మొత్తాన్ని తిరిగి చెలించడంలో విఫలమైతే, రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా పేర్కొన్న చట్టంలోని రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా పేర్కొన్న తేదీలలో క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారు స్వాధీనం చేసుకున్నారు.
ముఖ్యంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని హెచ్చరిస్తున్నారు. మరియు వడ్డీకి సంబంధించిన ఏదైనా లావాదేవీలు **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క చార్జీకి లోబడి జరుపవలెనని తెలపడమైనది.

క్ర. సం.	రుణగ్రహీతల పేరు/చిరునామా మరియు డిమాండ్ నోటీసు తేది మరియు లోన్ ఖాతా నం.	ఆస్తుల (లు) వివరణ మరియు స్వాధీనతా తేది	స్వాధీనతా నోటీసులో డిమాండ్ చేయబడిన మొత్తం (రూ.)
1	1. శ్రీ. రావుల వెంకట కృష్ణ నారాయణ, 2. శ్రీమతి. కోటేశ్వరి రావుల 3. శ్రీమతి. దాక్షాయిని రావుల వారి చిరునామా: ఆర్.ఎస్. నెం. 157/5, డోర్ నెం.6- 189/1, మూల్యాంకనం నెం. 2127, గంపలగూడెం, మండల్ ఎన్. టి. ఆర్. జిల్లా ఆంధ్రప్రదేశ్ 521 403 లోన్ నం.: SBFcIAP0000149875 (PR01698680) & '0000103727 (PR01634010).	ఆర్‌సిసి రూఫ్ ఇంటి యొక్క ఆ భాగం మరియు పార్శిల్ బేరింగ్ నం.6-189/1.,(మూల్యాంకనం నం.2127), భూమి కొలతల విస్తీర్ణత ఎకరాలు.0-04 సెంట్లు లేదా 193-6 చ.గజాలు, షెడ్యూల్ ఆస్తి ఎస్‌వై.నం.157/5 లోపల మరియు వెలుపల ఉంది. గంపలగూడెం, రెవెన్యూ గ్రామం మరియు గ్రామపంచాయతీ యొక్క, గంపలగూడెం మండలం, తిరువూరు ఎస్ఆర్ఒ, ఎన్టీఆర్ జిల్లా పరిమితుల్లో ఆంధ్రప్రదేశ్ - 521 403 వద్ద ఉంది. మరియు **సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం**-గోపిశెట్టి సర్వేశ్వరరావు మరియు గోపిశెట్టి పూర్ణ చంద్రరావు స్థలం, **దక్షిణం**-గోపిశెట్టి సర్వేశ్వరరావు మరియు గోపిశెట్టి పూర్ణ చంద్రరావు స్థలం **తూర్పు**-9'-00" అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర**-కతారు సత్యనారాయణ స్థలం మరియు ఇల్లు. **లాంఛనాప్రాయ స్వాధీనత తేది: 8 డిసెంబర్ 2025**	రూ.23,59,865/- (ఇరవై మూడు లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది వందల అరవై ఐదు రూపాయాలు మాత్రమే) జూన్ 27 2025 నాటికి

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆకర్షించడమైనది.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 11.12.2025

సం/- (అధీకృత అధికారి)
ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

మా భూములకు గ్యారంటీ ఏమిటి ?

- మంత్రిని ప్రశ్నించిన రెండోదశ పూలింగు రైతులు
- సిఎం దృష్టికి తీసుకెళ్తానన్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పూలింగుకు ఇచ్చే భూములు ఎప్పటిలోపు అభివృద్ధి చేస్తారో చెప్పాలని, చెప్పిన సమయంలో చేయకపోతే కౌలు పరిహారంతోపాటు రైతుకు రూ.5 లక్షలు అదనంగా ఇవ్వాలని రెండోదశ పూలింగు రైతులు కోరారు. ఎకరాకు ప్రస్తుతం 1,250 గజాల భూమి ఇస్తామంటున్నారని, దాన్ని 1400 గజాలకు పెంచాలనీ కోరారు. రెండోదశ పూలింగుకు తీసుకునే గ్రామాల్లో పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పర్యటనలో భాగంగా బుధవారం వడ్డమానులో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అనుమానాలను లేవనెత్తడంతోపాటు పలు అంశాలను మంత్రి ముందు ప్రస్తావించారు. పూలింగుకు తీసుకున్న భూములు ఎప్పటిలోపు అభివృద్ధి చేస్తారో చెప్పాలని కోరారు. తాము ప్రభుత్వానికి ఇస్తున్నామని, వ్యక్తులకు కాదని, కనుక అగ్రిమెంటులోనే ఎప్పటిలోపు అభివృద్ధి చేస్తామనే అంశాన్ని స్పష్టంగా పేర్కొనాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రి నారాయణ మూడేళ్లలో అన్ని సదుపాయాలూ కల్పిస్తామని అన్నారు. అప్పటిలోపు చేయకపోతే పరిస్థితి ఏమిటని రైతులు మరలా ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారతాయి, పాలకులు మారుతుంటారని అలా మారితే తమకు గ్యారంటీ ఏమిటో చెప్పాలని కోరారు. మూడేళ్లు లేదా నాలుగేళ్లలో అభివృద్ధి చేయకపోతే పూలింగుకు ఇచ్చిన రైతుకు రూ.5 లక్షలు అదనపు పరిహారం ఇచ్చేలా అగ్రిమెంటులోనే చేర్చాలని కోరారు. ఇది తమచేతుల్లో లేదని ముఖ్యమంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళతామని అన్నారు. అలాగే రిటర్నబుల్ ప్లాట్లను 1,250 గజాల నుండి 1,400 గజాలకు పెంచి ఇవ్వాలని కోరారు. దీనిపై ఇప్పటికే జిఓ ఇచ్చామని, గతంలోనూ అమలు చేశామని, కనుక మార్చే ఆలోచన లేదని మంత్రి స్పష్టం చేశారు. వడ్డమాను గ్రామంలో రైతుల భూముల కాగితాలకు తనఖా పెట్టి వ్యవసాయ లోన్లు తీసుకున్నారని, కనుక లోన్లను రద్దు చేయాలని కోరారు. అలా అయితేనే బ్యాంకుల్లో ఉన్న తమ డాక్యుమెంట్లు చేతికి వస్తాయని తెలిపారు. లేనిపక్షంలో రైతులు అప్పులు చేయాల్సి ఉంటుందని మంత్రికి తెలిపారు. ముఖ్యంగా కౌలు పరిహారం రూ.30 వేలు అంటున్నారని, అయితే నెలకు రూ.5 వేలు భూమిలేని వారికి ఇస్తున్న పెన్షన్ మాదిరి ఏడాదికి రూ.60 వేలు ఇవ్వాలని, లేనిపక్షంలో కనీసం రూ.50 వేలు అన్నా కౌలు పరిహారం ఇవ్వాలని మంత్రిని కోరారు. పూలింగుకు ఇచ్చే తమ భూములకు గ్యారంటీ కావాలని, ప్రభుత్వాలు మారితే నిర్ణయాలు మారకుండా ఉండేలా అగ్రిమెంట్లు ఉండాలని రైతులు కోరారు. దీనికి స్పందించిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరలో పరిష్కారం అయ్యేలా చూస్తామని అన్నారు. సదుపాయాల కల్పనకు సంబంధించి వీలైనంత తొందరగా రోడ్లను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు ధనేకుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మైనేని సత్యనారాయణ ఐదు ఎకరాలు, పిన్నక తరుణ్‌సాయి రెండు ఎకరాలు, నిడదవోలు శివపార్వతి నాలుగు ఎకరాలు పూలింగుకు ఇచ్చారు. వీటికి సంబంధించిన పత్రాలను మంత్రి నారాయణకు అందజేశారు.

రాష్ట్రానికి పెట్టుబడుల వరద : కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కూటమి పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏడాదిన్నర కాలంలో రూ.25లక్షల కోట్లకు అంగీకారం కుదుర్చుకోవడం, ఎంఒయులు చేసుకోవడం జరిగిందన్నారు. వీటిద్వారా 26లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పెట్టుబడులు రాబట్టడంతో మంత్రి నారా లోకేష్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. పరాకమణి కేసును చిన్న దొంగతనంగా అభివర్ణించిన మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వ్యాఖ్యలు అభ్యంతరకరమని ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మరో సమావేశంలో అన్నారు. పరాకమణి సిట్ నివేదికను హైకోర్టు పరిగణనలోకి తీసుకోవడంతో ఆ కేసు నిందితులకు శిక్షలు పడతాయని టిడిపి అధికార ప్రతినిధి నీలాయంపాలెం విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రవికుమార్ ఆస్తులపై ఎసిబి విచారణను కొనసాగించాలని కోర్టు ఆదేశించడం గమనార్హమని తెలిపారు.

టెట్ సమస్య పరిష్కారానికి జాతీయ స్థాయిలో ఉమ్మడి పోరాటం

- ఉపాధ్యాయ సంఘాల నిర్ణయం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణత నుండి మినహాయింపు ఇవ్వాలని, అందుకు అవసరమైన చర్యలను తక్షణమే తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జాతీయ స్థాయిలో ఉమ్మడి పోరాటం నిర్వహించాలని అఖిల భారత స్థాయిలో ఉపాధ్యాయ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది. బుధవారం నాడిక్కడ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) ఆధ్వర్యాన హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్ నందు ఎస్‌టిఎఫ్ఐ అధ్యక్షులు సిఎన్ భార్తి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఎనిమిది జాతీయ ఉపాధ్యాయ సంఘాల నుంచి 15 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన 15 ఏళ్ల తరువాత అంతకుముందు నియామకమైన ఉపాధ్యాయులు కూడా రెండేళ్లలో టెట్ పాస్ కావాలని సెప్టెంబరు 1న సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమన్నారు. సుప్రీం తీర్పు వచ్చి మూడు నెలలు గడుస్తున్నా, దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్దయెత్తున ఆందోళనలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. టెట్ సమస్యతో పాటు ఎన్‌పిఎస్, యుపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల విలీనం, మూసివేతలను నిలిపేయాలని, ఉపాధ్యాయులపై బోధనేతర పనులను తగ్గించి బోధనకు పరిమితం చేయాలని, విద్యారంగంలో తాత్కాలిక, ఒప్పంద ఉద్యోగుల స్థానంలో రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని, కనీస వేతనాలు అమలు తదితర డిమాండ్లపై జాతీయ స్థాయిలో ఐక్యంగా పోరాడాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ సమావేశంలో చావ రవి, మహవీర్ సింగ్ సిహాగ్, ప్రభు సింగ్ (ఎస్‌టిఎఫ్ఐ), కత్తి నరసింహారెడ్డి (ఎఐఎస్‌టిఎఫ్), బసవరాజ్ గురికార్, ఉమాశంకర్ సింగ్ (ఎఐపిటిఎఫ్), సుధాకర్ సావంత్, రామ్మూర్తి స్వామి (ఎఐఎఫ్ఇటిఒ), మధుప్రసాద్ (ఎఐఎఫ్ఆర్‌టిఇ), శారదా దీక్షిత్ (ఎఐఎస్ఇసి), సుభాష్ లాంబ (ఎఐఎస్‌జిఇఎఫ్), నందితా నారాయణ్ (జెఎఫ్ఎంఇ) పాల్గొన్నారు.

ARKA FINCAP LIMITED

నమోదిత కార్యాలయం : 2504, 25వ అంతస్తు, వన్ లోధా ప్లేస్, సేనాపతి బాపత్ మార్గ్, లోవర్ ప్యారెల్, ముంబై-400013, మహారాష్ట్ర. ఇ మెయిల్ : customercare@arkaholdings.com

స్వాధీనతా నోటీసు

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(2) ప్రకారం)

నేను, దిగువసంతకందారు అయిన ఆర్కా ఫిన్‌కాప్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ పేర్కొన్న నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేయడమైనది.
రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుతూ పేర్కొన్న చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు అందించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారు స్వాధీనపరచుకోవడమైనది.
ముఖ్యంగా రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు ఆర్కా ఫిన్‌కాప్ లిమిటెడ్ కు మొత్తాన్ని దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు.
రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/తనఖాదారులు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

రుణగ్రహీత/ సహ రుణగ్రహీత పేరు	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది	స్వాధీనతా నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)
1. మెసెర్స్.వంశీ ట్రేడర్స్ (రుణగ్రహీత), 2. శ్రీ.అరిమంద వంశీధర్ రెడ్డి (సహ రుణగ్రహీత), 3. శ్రీమతి. అరిమంద రాజ్యలక్ష్మి (సహ రుణగ్రహీత)	07 జులై, 2025	10 డిసెంబర్, 2025	రూ.41,06,320.83/- (నలభై ఒక్క లక్షల ఆరు వేల మూడు వందల ఇరవై రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే)

ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా, నల్లపాడు, గుంటూరు మున్సిపల్ ఏరియా, నల్లపాడు, ప్లాట్ నం.లు. 26 నుండి 33, డో.నం.175/ఎలో ఉన్న "పద్మజ టవర్స్" లోని 3వ అంతస్తులో బేరింగ్ ఫ్లాట్ నం.403 రెసిడెన్షియల్ ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ తో ఫ్లింత్ ఏరియా 950 చ.అ.లు. తో పాటు స్థలం అవిభక్త మరియు పేర్కొనబడని వాటా పరిధి 39.75 చ.గ.లు. రెసిడెన్షియల్ సైట్ మొత్తం పరిధి 513.939 చ.గ.లు. బయట 868.4 చ.గ.లు. తో కలిపి ఆర్‌సిసి రూఫ్ట్ రెసిడెన్షియల్ భవనం అందులోని సాధారణ ఏరియాలతో అన్నీ సౌలభ్య హక్కులు మరియు అనుబంధ ఫిక్చర్లు మరియు హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : సాధారణ లిఫ్ట్ మరియు కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

అనువాదంలో వ్యత్యాసం ఉంటే, ఆంగ్ల అనువాదం ప్రబలంగా ఉంటుంది.

ప్రదేశం : విజయవాడ
తేది : 11 డిసెంబర్, 2025

సం/- (అధీకృత అధికారి)
ఆర్కా ఫిన్‌కాప్ లిమిటెడ్

A Kirloskar Group Company
The mark 'Kirloskar' in the status line is owned by Kirloskar Proprietary Limited and Arka Fincap Limited is the permitted user.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం.VII

Ref: B1/13/2025 — ది.09-12-2025

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్ధిష్టపరిచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాశితులు వరరామచంద్రపురం మండలం, చొక్కనపల్లి గ్రామం, చింతూరు డివిజన్, అల్లూరి సీతారామరాజు జిల్లా నిర్వాశితులకు భూమికి భూమి కేటాయించు నిమిత్తం **ఏలూరు** జిల్లా, **బుట్టాయిగూడెం** మండలం, **చీమలవారిగూడెం** గ్రామములో అవసరమై ఉన్నదని శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2025-26నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనములకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాశితులు వరరామచంద్రపురం మండలం, చొక్కనపల్లి గ్రామం, చింతూరు డివిజన్, అల్లూరి సీతారామరాజు జిల్లా నిర్వాశితులకు భూమికి భూమి కేటాయించు నిమిత్తం ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం, చీమలవారిగూడెం గ్రామములో అవసరమైనవని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: ఏలూరు — మండలం: బుట్టాయిగూడెం — గ్రామం: చీమలవారిగూడెం

వ. సం.	ఎల్.పి. నెం.	సర్వే నెం.	వివరణ	భూసేకరణ క్రింద విస్తీర్ణం	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	2	3	4	5	6	7				8
1	186	51/1	స.పుంజ	1.07	పాకనాటి విజయభాస్కర్ తండ్రి: ఆదినారాయణ	ఎల్.పి. నెం.157, 173	ఎల్.పి. నెం. 189	కురస కన్నప్ప గూడెం గ్రామం	ఎల్.పి. నెం. 156, 158	ఖాళీ స్థలం
2		51/2	స.పుంజ							
3	188	51/3	స.పుంజ	0.88	పాకనాటి రాజశేఖర్ తండ్రి: ఆదినారాయణ	ఎల్.పి. నెం. 189	ఎల్.పి. నెం. 166	ఎల్.పి. నెం. 191	ఎల్.పి. నెం. 187	ఖాళీ స్థలం బోరు-1, పైపులైను-1, ఎలక్ట్రికల్ పోల్-1, డ్రిప్-1
4		51/6								
5	187	51/6	స.పుంజ	0.87	పాకనాటి చంద్రశేఖర్ తండ్రి: ఆదినారాయణ	ఎల్.పి. నెం. 189	ఎల్.పి. నెం. 166	ఎల్.పి. నెం. 188	ఎల్.పి. నెం. 165	డ్రిప్, కొబ్బరి-5
6	191	51/6	స.పుంజ	2.71	రెడ్డెం కృష్ణారావు తండ్రి: లక్ష్మయ్య	ఎల్.పి. నెం. 189	ఎల్.పి. నెం. 171	ఎల్.పి. నెం. 172	ఎల్.పి. నెం. 188, 166, 167, 168	ఖాళీ స్థలం
మొత్తం:				5.53						

ఈ భూముల ప్లాను శ్రీ ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-1, కొవ్వూరు వారి కార్యాలయంలో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును. చట్టములో అంశములను అనుసరించి ఈ ప్రతిపాదిత భూసేకరణ జరిగిన ఆర్ అండ్ ఆర్ గ్రామము నందు నూతన భూసేకరణ మరియు పునరావాస పున:స్థాపన న్యాయమైన, పారదర్శక నష్టపరిహారం పొందే హక్కు చట్టం, 2013 అనుసరించి ఇంటింటికి వెళ్ళి సర్వే జరిపి ఇందు అర్హులైన నిర్వాశిత కుటుంబములు గాని, ప్రభావిత కుటుంబములు లేవని నివేదిక ఆధారంగా నిర్ధారించడమైనది.

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **కె.సతీష్**
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ),
ఆర్.ఎం.సి. యూనిట్-1, కొవ్వూరు

సం/- **యస్.సరళావందనం,** భూసేకరణాధికారి మరియు
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం.VII

Ref: B1/99/2025 — ది.09-12-2025

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్ధిష్టపరిచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాశితులు వరరామచంద్రపురం మండలం, చొక్కనపల్లి గ్రామం, చింతూరు డివిజన్, అల్లూరి సీతారామరాజు జిల్లా నిర్వాశితులకు భూమికి భూమి కేటాయించు నిమిత్తం **ఏలూరు** జిల్లా, **బుట్టాయిగూడెం** మండలం, **కొవ్వాడ** గ్రామములో అవసరమై ఉన్నదని శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2025-26నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనములకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాశితులు వరరామచంద్రపురం మండలం, చొక్కనపల్లి గ్రామం, చింతూరు డివిజన్, అల్లూరి సీతారామరాజు జిల్లా నిర్వాశితులకు భూమికి భూమి కేటాయించు నిమిత్తం ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం, కొవ్వాడ గ్రామములో అవసరమైనవని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: ఏలూరు — మండలం: బుట్టాయిగూడెం — గ్రామం: కొవ్వాడ

వ. సం.	ఎల్.పి. నెం.	సర్వే నెం.	వివరణ	భూసేకరణ క్రింద విస్తీర్ణం	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	2	3	4	5	6	7				8
1	11	4/1	స.పుంజ	7.00	మల్లిన మంగరాజు భర్త: రామచంద్రరావు	స.నెం. 1	రాజా నగరం గ్రామం	స.నెం. 4/2ఎ, 4/2బి, 13	ఆర్.ఎస్. నెం. 2, 3	పామాయిల్-479 (2 సం॥ వయస్సు), కొబ్బరి-16 (పెద్దవి), కొబ్బరి-58 (చిన్నవి) టేకు-4, వెదురు-10, బోరు-1, డ్రిప్-1, ఫెన్సింగ్, కరెంటు సర్వీస్-1, షెడ్-1
మొత్తం:				7.00						

ఈ భూముల ప్లాను శ్రీ ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-1, కొవ్వూరు వారి కార్యాలయంలో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును. చట్టములో అంశములను అనుసరించి ఈ ప్రతిపాదిత భూసేకరణ జరిగిన ఆర్ అండ్ ఆర్ గ్రామము నందు నూతన భూసేకరణ మరియు పునరావాస పున:స్థాపన న్యాయమైన, పారదర్శక నష్టపరిహారం పొందే హక్కు చట్టం, 2013 అనుసరించి ఇంటింటికి వెళ్ళి సర్వే జరిపి ఇందు అర్హులైన నిర్వాశిత కుటుంబములు గాని, ప్రభావిత కుటుంబములు లేవని నివేదిక ఆధారంగా నిర్ధారించడమైనది.

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **కె.సతీష్**
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ),
ఆర్.ఎం.సి. యూనిట్-1, కొవ్వూరు

సం/- **యస్.సరళావందనం,** భూసేకరణాధికారి మరియు
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం.VII

Ref: B1/101/2025 — ది.09-12-2025

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్ధిష్టపరిచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాశితులు వరరామచంద్రపురం మండలం, చొక్కనపల్లి గ్రామం, చింతూరు డివిజన్, అల్లూరి సీతారామరాజు జిల్లా నిర్వాశితులకు భూమికి భూమి కేటాయించు నిమిత్తం **ఏలూరు** జిల్లా, **బుట్టాయిగూడెం** మండలం, **కోటరామచంద్రపురం** గ్రామములో అవసరమై ఉన్నదని శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2025-26నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనములకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాశితులు వరరామచంద్రపురం మండలం, చొక్కనపల్లి గ్రామం, చింతూరు డివిజన్, అల్లూరి సీతారామరాజు జిల్లా నిర్వాశితులకు భూమికి భూమి కేటాయించు నిమిత్తం ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం, కోటరామచంద్రపురం గ్రామములో అవసరమైనవని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: ఏలూరు — మండలం: బుట్టాయిగూడెం — గ్రామం: కోటరామచంద్రపురం

వ. సం.	ఎల్.పి. నెం.	సర్వే నెం.	వివరణ	భూసేకరణ క్రింద విస్తీర్ణం	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	2	3	4	5	6	7				8
1	71	37	స.పుంజ	3.597	పాకనాటి రాజశేఖర్ తండ్రి: ఆదినారాయణ	ఎల్.పి. నెం. 70	ఎల్.పి. నెం. 73	ఎల్.పి. నెం. 72	ఎల్.పి. నెం. 70, 74	నిమ్మ-527, కొబ్బరి-268, ఆరంజ్-10, సపోట-1, మామిడి-6, మునగ-8, పనస-8, తాడి-13, టేకు-6, బోర్లు-2, సీతాఫలం-6, కరెంటు స్తంభాలు-4, పైపులైన్, డ్రిప్ తైవాన్ జామ-4, షెడ్-1
2	72	37	స.పుంజ	0.947	పాకనాటి రాజశేఖర్ తండ్రి: ఆదినారాయణ	ఎల్.పి. నెం. 71	ఎల్.పి. నెం. 71	ఎల్.పి. నెం. 199	ఎల్.పి. నెం. 73	వేప-110, కొబ్బరి-60, మునగ-2, ఆరంజ్-3, బోరు-1, డ్రిప్, పైపులైన్, మామిడి-9, పనస-6, తైవాన్ జామ-2
3	269	23	స.పుంజ	3.42	యండాపు సత్యవతి భర్త: వెంకటరావు	ఎల్.పి. నెం. 59	ఎల్.పి. నెం. 57	ఎల్.పి. నెం. 77, 78	ఎల్.పి. నెం. 55	మామిడి-1, సీతాఫలం-9, తాడి-8, వేప-1, నెమలి-1, బోరు-1, పైపులైను-1
4	59	23	స.పుంజ	3.65	నక్క వరలక్ష్మి భర్త: అప్పారావు	ఎల్.పి. నెం. 63, 60	ఎల్.పి. నెం. 58	ఎల్.పి. నెం. 77	ఎల్.పి. నెం. 55	తాడి-4, సీతాఫలం-6, నెమలి-1, టేకు-4, వేప-2
5	257	110	స.పుంజ	5.993	వల్లభనేని సుబ్బారావు తండ్రి: సూర్యనారాయణ	ఎల్.పి. నెం. 256, 253, 252	ఎల్.పి. నెం. 258	ఎల్.పి. నెం. 261	ఎల్.పి. నెం. 180	తాడి-16, మామిడి-1, బోరు-2, షెడ్-1
6	258	110	స.పుంజ	2.88	వల్లభనేని నాగేశ్వరరావు తండ్రి: సూర్యనారాయణ	ఎల్.పి. నెం. 257	ఎల్.పి. నెం. 260	ఎల్.పి. నెం. 261	ఎల్.పి. నెం. 155	వేప-2, తాడి-9
మొత్తం:				20.487						

ఈ భూముల ప్లాను శ్రీ ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-1, కొవ్వూరు వారి కార్యాలయంలో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును. చట్టములో అంశములను అనుసరించి ఈ ప్రతిపాదిత భూసేకరణ జరిగిన ఆర్ అండ్ ఆర్ గ్రామము నందు నూతన భూసేకరణ మరియు పునరావాస పున:స్థాపన న్యాయమైన, పారదర్శక నష్టపరిహారం పొందే హక్కు చట్టం, 2013 అనుసరించి ఇంటింటికి వెళ్ళి సర్వే జరిపి ఇందు అర్హులైన నిర్వాశిత కుటుంబములు గాని, ప్రభావిత కుటుంబములు లేవని నివేదిక ఆధారంగా నిర్ధారించడమైనది.

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **కె.సతీష్**
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ),
ఆర్.ఎం.సి. యూనిట్-1, కొవ్వూరు

సం/- **యస్.సరళావందనం,** భూసేకరణాధికారి మరియు
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

విమాన ఛార్జీలు అలా ఎలా పెంచేస్తారు ?

- కేంద్రాన్ని, విమానయాన సంస్థలను ప్రశ్నించిన న్యాయస్థానం
- వెంటనే నష్టపరిహారం చెల్లింపు చర్యలు చేపట్టండి
- ఇండిగోను ఆదేశించిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : విమానాలు పెద్ద సంఖ్యలో రద్దు కావడంతో నష్టపోయిన ప్రయాణికులకు తక్షణమే తగిన పరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టు బుధవారం ఇండిగోను ఆదేశించింది. ఇండిగో సంక్షోభం ఎరుగని రీతిలో నెలకొన్న సమయంలో ఇతర విమానయాన సంస్థలు అనూహ్యంగా ఛార్జీలను ఎలా పెంచేస్తాయని ప్రశ్నించింది. ప్రయాణికులకు నష్టపరిహారం చెల్లించే విషయమై 2010 ఆగస్టు 6న డిజిసిఎ జారీ చేసిన సర్క్యులర్‌ను చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావుతో కూడిన బెంచ్ ఈ సందర్భంగా ప్రస్తావించింది.

బోర్డింగ్‌ను తిరస్కరించిన, విమానాలు రద్దయిన, ఆలస్యమైన సందర్భాల్లో ప్రయాణికులకు కల్పించే సౌకర్యాలు, నష్టపరిహారం గురించి ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. పరిహారం చెల్లింపు నిబంధనకు ప్రతివాది 3 (ఇండిగో) కచ్చితంగా కట్టుబడి వుండాలని, అలాగే కేంద్ర పౌర విమానయాన శాఖ, డిజిసిఎలు నిర్ధారించాలని కోర్టు ఆదేశించింది. సర్క్యులర్‌లో పేర్కొన్న వాటికి అదనంగా నష్టపరిహారం చెల్లింపు చర్యలేవైనా అందుబాటులో వున్నట్లైతే వాటిని కూడా అధికారులు నిర్ధారించాలని కోర్టు పేర్కొంది. వెంటనే నష్టపరిహారం చెల్లింపు చర్యలను ప్రారంభించాలని ఎయిర్‌లైన్స్‌ను బెంచ్ ఆదేశించింది. కేవలం విమానాలు రద్దయితేనే కాదు, ఇతరత్రా ప్రయాణికులు పడిన ఇబ్బందులకు కూడా చెల్లించాలని పేర్కొంది. దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో వందల సంఖ్యలో ప్రయాణికులు గంటల కొద్దీ పడిగాపులు పడడాన్ని ప్రస్తావించింది. ఏళ్ల తరబడి తాము పెంచుకుంటూ వచ్చిన పేరు ప్రతిష్టలు ఈ సంఘటన దెబ్బతీసిందని ఇండిగో అంగీకరించింది. అయితే ఇలాంటి అంగీకారాల వల్ల ప్రయోజనమేమీ లేదని, దీనికి ఎలాంటి చట్ట ప్రాతిపదిక లేదని బెంచ్ పేర్కొంది.

విచ్చలవిడి ప్రైవేటీకరణ ఫలితమే ఇది

ఇండిగో సంక్షోభంపై రాజ్యసభలో మాట్లాడుతున్న సిపిఎం ఎంపి ఎ ఎ రహీమ్

న్యూఢిల్లీ : ఇండిగో సంక్షోభం నేపథ్యంలో పలు విమానయాన సంస్థలు అత్యధికంగా ఛార్జీలు పెంచడంపై కేంద్రం పరిమితులను విధించినప్పటికీ అవి అమలు కావడం లేదని, వాటిని నిరూపిస్తున్నారని సిపిఎం పార్లమెంట్ సభ్యులు ఎ.ఎ.రహీమ్ పేర్కొన్నారు. రాజ్యసభలో జీరో అవర్‌లో మాట్లాడుతూ ఆయన, 1500 కిలోమీటర్లకు పైన గల మార్గాల్లో రూ.18వేల వరకు పెంచుకోవచ్చంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, కానీ అవి ఎక్కడా అమలు కావడం లేదని విమర్శించారు. 11వ తేదీ నాటికి ఢిల్లీ-తిరువనంతపురానికి ఎకానమీ క్లాస్ టిక్కెట్ ఏకంగా రూ.64,783 పలికిందని, ఇది తన స్వానుభవమని చెప్పారు. మొత్తంగా ఈ సంక్షోభానికి కారణం ప్రభుత్వమేనని రహీమ్ పేర్కొన్నారు. అడ్డూ అదుపు లేని రీతిలో ప్రైవేటీకరణ, నియంత్రణలు ఎత్తివేయడం వంటి చర్యల ఫలితంగా భారతదేశ పౌర విమానయాన రంగంలో ఈ సంక్షోభం తలెత్తిందని ఆయన విమర్శించారు. 65.6 శాతం విమానాలు ఇండిగో నడుపుతుండగా, 25.7 శాతం విమానాలు ఎయిర్ ఇండియా అధీనంలో వున్నాయని, ఆ రకంగా 90శాతానికి పైగా భారత విమానయాన రంగం కేవలం ఇద్దరు బాస్‌ల ఇండిగో, టాటాల చేతుల్లో చిక్కుకుపోయిందని రహీమ్ పేర్కొన్నారు. ఈ సంక్షోభం కేవలం ఇండిగోది ఒక్కటే కాదని అన్నారు. ఈ మొత్తం వెనుక ఏకైక దోషి కేంద్ర ప్రభుత్వమని చెప్పారు. ఎయిర్ ఇండియాను ప్రైవేటీకరిస్తే భద్రత, సేవల నాణ్యత, విమాన నాణ్యత వంటి విషయాల్లో పరిస్థితులు మారతాయని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు పరిస్థితులు మరీ దారుణంగా వున్నాయన్నారు. ప్రభుత్వ రంగం వల్ల ఉపయోగం లేదని, అద్భుతాలు సృష్టించలేదని ప్రైవేటు రంగంలోనే సాధ్యమని ఒక తప్పుడు అభిప్రాయాన్ని ప్రభుత్వం సృష్టించిందన్నారు. ఇండిగో సంక్షోభ సమయంలో టాటా ఎయిర్ ఇండియా దోపిడీకి పాల్పడిందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలకు కలిగిన ఇబ్బందుల నుండి లాభాలు పొందాలని చూసిందన్నారు. ఇక ప్రభుత్వానికి నియంత్రణ ఎక్కడుంది? ప్రైవేటు సంస్థలపై ప్రభుత్వానికి ఎలాంటి నియంత్రణ లేదని అన్నారు.

రూ.40వేలకు ఛార్జీ ఎలా పెంచుతారు ?

ఇంతటి సంక్షోభం ఒకపక్క కొనసాగుతూ వుంటే మరోపక్క ఇతర విమానయాన సంస్థలు ఇష్టమొచ్చినట్టు ఛార్జీలను పెంచుతూ పోయాయని, అలా ఎలా చేస్తారని న్యాయస్థానం ప్రశ్నించింది. రూ.4వేల నుండి రూ.5 వేలకు అందుబాటులో వుండే విమాన టిక్కెట్లు రూ.25 వేల నుండి రూ.30 వేలకు వెళ్లాయని, ఏకంగా రూ.39 వేల నుండి రూ.40 వేలకు ఎలా పెంచేస్తారు, అసలు ఇది ఎలా జరుగుతుందని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పరిస్థితులను అవకాశంగా తీసుకోవడానికి ఇతర విమానయాన సంస్థలను ఎలా అనుమతించారని ప్రశ్నించింది. ఈ దశలో కేంద్రం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ కలగజేసుకుంటూ మొదటిసారిగా విమానాశ్రయాల్లో పరిమితులు విధించడం ద్వారా కేంద్రం జోక్యం చేసుకుందని చెప్పారు.

ప్రధానమంత్రి కార్యాలయం సమీక్ష

ఇండిగో విమాన అంతరాయాలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ప్రధానమంత్రి కార్యాలయం మంగళవారం రాత్రి సమీక్ష జరిపింది. డిజిసిఎ, కేంద్ర పౌర విమానయాన శాఖ, ఎఎఐ (ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆ కంపెనీ సిఇఒ పీటర్ ఎల్బర్సన్‌కు డిజిసిఎ నోటీసులు జారీ చేసింది. భారీ ఎత్తున విమానాలు రద్దు కావడానికి గల కారణాలను వివరించాలని ఆదేశించింది. దీనిపై పూర్తి నివేదికతో డిసెంబర్ 11న తమ ఎదుట హాజరు కావాలని తెలిపింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, రిఫండ్‌లు, సిబ్బంది రిక్రూట్‌మెంట్, విధులు తదితర సమస్యలపై పూర్తి నివేదికతో రావాలని పీటర్‌ను ఆదేశించింది. విమానాల్లో తక్షణమే క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించింది. ఇండిగో సంక్షోభాన్ని విచారించేందుకు డిజిసిఎ ఇప్పటికే నలుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

ఢిల్లీ అల్లర్ల కేసులో ఉమర్ ఖలీద్, ఇతరుల బెయిల్ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

న్యూఢిల్లీ : 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో అరెస్టయిన ఉమర్‌ఖలీద్, షార్జీల్ ఇమామ్, ఇతరులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై సుప్రీంకోర్టులో మంగళవారం వాదనలు ముగిశాయి. తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఈ కేసులో విద్వేష ప్రసంగం, ఇతర అభియోగాలతో ఉపా, ఇతర సెక్షన్ల కింద ఉమర్ ఖలీద్, షార్జీల్ ఇమామ్, గుల్ఫిషా ఫాతిమా, మీరాన్ హైదర్, షిఫా-ఉర్-రెహ్మాన్, మొహమ్మద్ సలీం ఖాన్, షాదాబ్ అహ్మద్‌లను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వీరు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారించింది. ఢిల్లీ పోలీసుల తరుపున అదనపు సొలిసిటర్ జనరల్ (ఎఎస్‌జి) రాజు వాదనలు వినిపించారు. జామియా కోఆర్డినేషన్ కమిటీ (జెసిసి) సమావేశాల్లో ఉమర్ ఖలీద్ చురుగ్గా పాల్గొనేవాడని, ఈ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసేవాడని వాదించారు. నిందితుల తరుపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు. నిందితులంతా సుదీర్ఘ కాలంగా జైల్లో నిర్బంధించబడి ఉన్నారని, వీరిపై అభియోగాలకు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు తెలిపారు. అలాగే, వీరంతా ఢిల్లీ అల్లర్లలో పాల్గొన లేదని, కేవలం వీరు చేసిన ప్రసంగాల ఆధారంగానే ఢిల్లీ పోలీసులు వీరిపై ఉపా కేసు నమోదు చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఉపా కేసు నమోదు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ వాదనలు విన్న సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

ఇంటికో పారిశ్రామికవేత్త సరే... ఉన్న వారిని ఆదుకోండి

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వవలసిన సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సబ్సిడీలు విడుదల కాకపోవడంతో వారు ఆందోళనబాట పట్టారని వివరించారు. వారి న్యాయమైన పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సబ్సిడీలు చెల్లిస్తుందని ఆశపడ్డారని, ఇప్పుడు వారి ఆశలు ఆవిరైపోయాయని వివరించారు. పారిశ్రామికవేత్తలుగా ఉన్న ఎస్‌సి, ఎస్‌టి మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఈ దుర్భర పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. చంటి పిల్లలతో వారు ఇక్కడకు వచ్చి ఆందోళన చేస్తోన్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా చెల్లింపులు జరగకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇక్కడ ఆందోళన చేస్తున్న వారిని వాష్ రూములకు కూడా పోనివ్వకుండా అధికారులు వారిపై జులుం ప్రదర్శించడం దారుణమని, కులవివక్ష చూపుతున్నారని అన్నారు. కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, ఇక్కడ కూర్చొని అన్నం తింటున్న వారి ప్లేట్లను విసిరి వేయడం దారుణమని తెలిపారు. కనీస మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్న ఇక్కడి అధికారి యంత్రాంగంపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం పెద్ద కంపెనీలకు వందల కోట్ల రూపాయల రాయితీలను పూర్తిగా చెల్లించడం, ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు బకాయిలు చెల్లించకపోవడం దారుణమన్నారు. దీన్నిబట్టి సామాజికంగా అణచివేసేందుకు ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. రూ.600 కోట్లు చెల్లించడానికి డబ్బులు లేకపోవడం దారుణమన్నారు. గూగుల్‌కు రూ.22 వేల కోట్లు ఇవ్వడానికి ఎక్కడ నుంచి వచ్చాయని శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రాజకీయాలకతీతంగా పరిపాలన చేస్తున్నామని చెప్తున్న రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. నెల్లూరులో జరిగిన పెంచలయ్య హత్యను ఖండించలేని పరిస్థితిలో రాష్ట్ర హోం మంత్రి ఉన్నారని పేర్కొన్నారు. మహిళలను అవమానపరుస్తున్నా హోంమంత్రి అనిత పట్టించుకునే పరిస్థితిలో లేరన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు వంద శాతం రాయితీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనే కెవిపిఎస్, సిపిఎం తరపున ఈ శాఖ ఉన్నతాధికారులకు లేఖలు రాశామని తెలిపారు. రాయితీలు విడుదల చేసే వరకు ఇక్కడే ఉండి సాధించుకోవాలని కోరారు.

భిక్షాటనతో నిరసన

ఏడు రోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో ధర్నా శిబిరంలో ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. 'మా డబ్బులు మాకు ఇవ్వండి' అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి జెఎసి నాయకులు రమేష్, శ్రీనివాసరావు, రామ్మోహన్‌నాయుడు, మహిళ పారిశ్రామికవేత్తలు కె.సత్యనారాయణమ్మ, నాగలక్ష్మి, మేరీ, మరియమ్మ, నవమి, బి.కుమారి, వి.కావ్య, వి.శ్వేత పాల్గొన్నారు. బిఎస్‌పి రాష్ట్ర నాయకులు కూరపాటి సుబ్బారావు, సిపిఎం మంగళగిరి పట్టణ కమిటీ నాయకులు ఈ ధర్నా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.

రీసర్వేతో తగ్గిన భూ విస్తీర్ణం

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి 1,97,915 ఫిర్యాదులు ప్రభుత్వానికి అందగా, అందులో క్లాసిఫికేషన్ సంబంధిత దరఖాస్తులు 1,00,835 రాగా, భూముల వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఇబ్బడి ముబ్బడిగా వస్తుండటంతోపాటు ఒకే అంశానికి సంబంధించి వరుసగా ఫిర్యాదులు అందుతుండటం పట్ల రెవెన్యూశాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు ఆ శాఖ ఉద్యోగుల పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఉద్యోగుల వ్యవహారశైలి మారాలని, వివాదాల్లేకుండా సమస్యను సున్నితంగా పరిష్కరించకుండా దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచి ఆలస్యం చేయడం దేనికని అధికారులను సిఎం ప్రశ్నించారు. ఇది ఇలా ఉంటే మరో వైపు జాయింట్ ఎల్‌పిఎమ్‌లపై కూడా 2,40,479 ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయి. జాయింట్ ఎల్‌పిఎమ్‌లు టార్గెట్లు పూర్తి చేసే ప్రక్రియలో సిబ్బంది జాయింట్ ఎల్‌పిఎమ్‌లు సృష్టించడంతో రైతన్నల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. జాయింట్ ఎల్‌పిఎమ్‌లను విభజించి ఆ సర్వే నెంబరులోని భూ యజమానికి వాస్తవంగా ఎంత విస్తీర్ణం ఉందో అంతే విస్తీర్ణానికి సబ్ డివిజన్ చేసి పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయాల్సి ఉండగా, అందుకు భిన్నంగా క్షేత్రస్థాయిలో వ్యవహరించడంతో సమస్య మరింత జఠిలంగా మారింది. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక క్యాంపులు నిర్వహించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

182 రోజుల యాక్షన్ ప్లాన్

భూముల రీసర్వేకు సంబంధించి 6 నెలలకు సరిపడా యాక్షన్ ప్లాన్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది. 2026 జనవరి 2 నుంచి మార్చి 24 వరకు 82 రోజుల పాటు గ్రౌండ్‌ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్, మార్చి 25 నుంచి ఏప్రిల్ 3 వరకు ల్యాండ్‌పార్సిల్ మ్యాపింగ్‌లో తప్పులు సవరించడం, ఏప్రిల్ 4 నుంచి 8వ తేదీ వరకు (4 రోజులు) ప్రాంతాల వారీ స్టేట్‌మెంట్లను తయారు చేయడం, 9 నుంచి 18వ తేదీ వరకు విలేజ్‌సెక్రటరీ లాగిన్‌లో డేటా ఎంట్రీ చేయాల్సి ఉంటుంది. 19.04.2026 నుంచి 23.04.26 వరకు విఆర్‌ఒ లాగిన్‌లో ఎంట్రీలు చేయాలి. అదే నెల 24 నుంచి 28 వరకు తహశీల్దార్ లాగిన్‌లో ల్యాండ్ రికార్డు గురించి డేటా నమోదు చేయాల్సి ఉంటుంది. 29.04.26 నుంచి మే 3 వరకు భూ యజమానులకు ఇవ్వాల్సిన నోటీసులు 9(2), 10(2) జారీ చేయడం, మే 4 నుంచి 28 వరకు అప్పీల్స్, 29 నుంచి జూన్ 2 వరకు రికార్డులు అప్‌డేషన్, జూన్ 3 నుంచి 7 వరకు ఆర్‌డిఒ లాగిన్‌లో నమోదు, జూన్ 8 నుంచి 12 వరకు జెసి లాగిన్ అవ్వడంతో పాటు ఫారం 13 నోటిఫికేషన్ జారీ చేయడం, జూన్ 13 నుంచి జులై 2 వరకు 20 రోజులు గడువులో ఫైనల్ ఆర్‌ఒఆర్ విడుదల చేయాలి.

సిఐసి ఎంపికపై ప్రధాని మోడీ , రాహుల్ భేటీ

న్యూఢిల్లీ : తదుపరి ప్రధాన సమాచార కమిషనర్ (సిఐసి) ఎంపికపై బుధవారం సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. కేంద్ర సమాచార కమిషన్ (సిఐసి)లో సిఐసి, కమిషనర్లతో పాటు మొత్తం ఎనిమిది ఖాళీల భర్తీ కోసం ఈ సమావేశంలో చర్చించారు. దాదాపు ఒక గంటపాటు ఈ సమావేశం జరిగింది. సిఐసితో సహా అనేక రాష్ట్రాల్లోని రాష్ట్ర సమాచార కమిషన్‌లో కమిషనర్ల పదవులు ఖాళీగా ఉన్నాయని, వీటి నియామకాలు జరిపాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలయింది. ఈ విచారణ సందర్భంగా డిసెంబర్ 10న మోడీ అధ్యక్షతన ప్యానెల్ సమావేశం జరుగుతుందని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. దీని ప్రకారమే ఈ భేటీ జరిగింది. కేంద్ర సమాచార కమిషన్‌లో చివరి సిఐసిగా హీరాలాల్ సమారియా పని చేశారు. ఆయన ఈ ఏడాది సెప్టెంబర్ 13న పదవీ విరమణ చేశారు. అప్పట్నుంచి ఈ పదవి ఖాళీగా ఉంది. సిఐసి పదవీ కోసం 161 దరఖాస్తులు వచ్చాయని కేంద్రం తెలిపింది.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE LIMITED
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015

అనుబంధం -IV [నియమం 8(1)] స్వాధీన నోటీసు (స్థిర ఆస్తి కోసం)

కింద సంతకం చేసిన వ్యక్తి హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం.54 ఆఫ్ 2002) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో కలిపి సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు/హామీదారులకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులు పూర్తయిన తర్వాత, రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకం చేసిన వ్యక్తి క్రింద వివరించిన ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్నారని, ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద వారికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, ఈ నిబంధనలలోని నియమం 8 తో పాటు తీసుకున్నారని రుణగ్రహీతలు/హామీదారులు/హామీదారులు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.

రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/ హామీదారు/ ఎల్ఎఎన్ నం.	డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తము	నాటికి ఉన్న మొత్తం బకాయి	శారీరక స్వాధీన తేది
1. శ్రీ శ్రీను షేక్, ... రుణగ్రహీత 2. శ్రీ రంజాన్ బి షేక్, ... సహ-రుణగ్రహీత డి.నో. 6-112-365, రాజీవ్ గాంధీ కాలనీ, నాదెండ్ల, గణపవరం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522619. Loan No. AP/VWD/VJDA/A000000819	26-03-2025 Rs.6,32,557/- (ఆరు లక్షల ముప్పై రెండు లక్షల ఐదు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే)	10-12-2025 Rs. 6,81,933	06-12-2025

ఆస్తి వివరణ : పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉప జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామ పంచాయతీ పరిధి, గణపవరం వి లాగే, డి.నెం. 151, 95.33 చ.గ.ల స్థలం మరియు 240 చ.అ.లు ఆర్.సి.సి. ఇల్లు సరిహద్దులుగా ఉంది: డోర్ నెం. 6-122-302. తూర్పు: పటాన్ రఫీ సైట్ 33 అడుగులు, దక్షిణం: గుర్రం బుజ్జీ ఇల్లు 26 అడుగులు, పశ్చిమం: పంచాయతీ బజార్ -33 అడుగులు, ఉత్తరం: పు లగురా రమేష్ హౌస్ 26 అడుగులు

రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/ హామీదారు/ ఎల్ఎఎన్ నం.	డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తము	నాటికి ఉన్న మొత్తం బకాయి	శారీరక స్వాధీన తేది
1. శ్రీ చంటి నాగండ్ల ..... రుణగ్రహీత 2. శ్రీమతి రాణి నాగండ్ల .....సహ రుణగ్రహీత, డోర్.నం.1-160, వార్డ్ నం.3, పక్కన అంగన్‌వాడీ స్కూల్, ఎదురుగా: ర్.సి.ఎం.చర్చ్, గొట్టిపాడు గ్రామం, చిలకలూరిపేట మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522616. Loan No. AP/VWD/VJDA/A000000630	23-12-2024 Rs. 8,18,211/- (ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల రెండు వందల పదకొండు రూపాయలు మాత్రమే)	10-12-2025 Rs. 9,08,494	05-12-2025

ఆస్తి వివరణ: 185.16 చదరపు గజాలు లేదా 154.79 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంలో ఉన్న భూమి మరియు ఆర్.సి.సి.భవనం అంతా, డోర్.నం.133, డోర్ నంబర్ 1-48 అసిస్టెంట్ నంబర్ 148, గో టిపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం, గో టిపాడు విలేజ్, చిలకలూరిపేట మండలం, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట, నరసరావుపేట రిజిస్ట్రార్ జిల్లా, గుంటూరు జిల్లా మరియు అన్ని హక్కులతో సహా:-సరిహద్దులు:- తూర్పు: స్థలం తుమ్మలగుంట దయామణికి చెందినది -33 అడుగులు, దక్షిణం: సర్కార్ బజార్ - 50.06 అడుగులు, పశ్చిమం: సర్కార్ బజార్ - 33 అడుగులు, ఉత్తరం: నాగండ్ల చిన్న రాజుకి చెందిన ఇల్లు - 50.6 అడుగులు.

స్థలం: విజయవాడ
తేది : 10.12.2025
సం/- అధీకృత అధికారి
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
IDFC FIRST Bank
CIN : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
Chetpet, Chennai-600031. TEL: +91 44 4564 4000 | FAX: +91 44 4564 4022.

అనుబంధం- IV (రూల్ 8(1) స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, తేది: **10.09.2025** న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1. శ్రీ భాస్కర్ కాంట్రాక్టర్స్ కంపెనీ, 2. రేగళ్ల సునంద, 3. రేగళ్ల ప్రతాపరెడ్డి, 4. రాచమల్లు అశోక్ రెడ్డి, 5.వినీల రేగళ్ల, 6. చెన్నారెడ్డి మద్దిరెడ్డి** లను నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న మొత్తం **రూ.4,28,40,158.87/-** (నాలుగు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల నలభై వేల ఒక వందా యాభై ఎనిమిది రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) 09.09.2025 నాటికి పేర్కొన్న నోటీసు రసీదు తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **08 డిసెంబర్, 2025న స్వాధీనం** చేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపేందుకు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో సమ్మిళితమైంది)** కు మొత్తం **రూ.4,28,40,158.87/-** (నాలుగు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల నలభై వేల ఒక వందా యాభై ఎనిమిది రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించి జరుపవలెను.

రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ

అంశం-1 : ఆంధ్రప్రదేశ్-520010, కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట, అశోక్ నగర్ యొక్క ఆర్.ఎస్.నం.2/2 (191.33 చ.గ.లు.) ఆర్.ఎస్.నం.3/5 (496 చ.గ.లు.), డో.నం.30-3-27/2 లో ఉన్న అవిభక్త వాటా మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ పరిధి 120 చ.గ.లు. (100.332 చ.మీ.లు.) సైట్ మొత్తం పరిధి 646.33 చ.గ.లు. (540.40 చ.మీ.లు.) తో పాటు "శ్రీ సాయి అనికేత్ అపార్టుమెంట్స్" యొక్క గ్రౌండ్ ఫ్లోర్ లో మూడుపడక గదుల ఫ్లాట్లు అందులో బేరింగ్ ఫ్లాట్ నం.101 మరియు 102 తో ప్లింత్ ఏరియా 3514.1 చ.అ.లు., సాధారణ ఏరియా 200 చ.అ.లు., కార్ పార్కింగ్ ఏరియా 400 చ.అ.లు. తో అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న హద్దులు : సైట్ సరిహద్దులు : తూర్పు : దివ్యసాయి టవర్స్ అపార్టుమెంట్ల ఆస్తి, పడమర : డా.బొప్పన సుధమయీ ఆస్తి, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు, దక్షిణం : కారుమూరి లలితాదేవి ఆస్తి. ఫ్లాట్ సరిహద్దులు : గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం.101 మరియు 102 : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టుస్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై

అంశం-2 : ఆంధ్రప్రదేశ్-520010, కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట, అశోక్ నగర్ యొక్క ఆర్.ఎస్.నం.3/5, ఆర్.ఎస్.నం.2/2, కొత్త మూల్యాంకనం నం.263601 (పాత మూల్యాంకనం నం.1064 పాత డో.నం.60-3-27, పాత మూల్యాంకనం నం.34585ఎ), డో.నం.30-3-27/2 లో ఉన్న సైట్ అవిభక్త వాటా మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ పరిధి 60 చ.గ.లు. (50.16 చ.మీ.లు.) మొత్తం పరిధి 1110.33 చ.గ.లు. (928.38 చ.మీ.లు.) తోపాటు "శ్రీ సాయి అనికేత్ అపార్టుమెంట్స్" యొక్క రెండవ అంతస్తులో బేరింగ్ ఫ్లాట్ నం.301 తో ప్లింత్ ఏరియా 2084.96 చ.అ.లు., సాధారణ ఏరియా 100 చ.అ.లు. కార్ పార్కింగ్ ఏరియా 200 చ.అ.లు. తో అందులోని అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న హద్దులు : సైట్ సరిహద్దులు : తూర్పు : దివ్యసాయి టవర్స్ అపార్టుమెంట్స్ ఆస్తి, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు, దక్షిణం : కారుమూరి లలితా దేవి మరియు కెవి.ఎస్.రాజు మొదలైనవారి ఆస్తి. ఫ్లాట్ సరిహద్దులు : రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.301 : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై.

అంశం-3 : ఆంధ్రప్రదేశ్-520010, కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట, అశోక్ నగర్ యొక్క ఆర్.ఎస్.నం.3/5, ఆర్.ఎస్.నం.2/2, కొత్త మూల్యాంకనం నం.263601 (పాత మూల్యాంకనం నం.1064 పాత డో.నం.60-3-27, పాత మూల్యాంకనం నం.34585ఎ), డో.నం.30-3-27/2 లో ఉన్న సైట్ అవిభక్త వాటా మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ పరిధి 60 చ.గ.లు. (50.16 చ.మీ.లు.) తోపాటు "శ్రీ సాయి అనికేత్ అపార్టుమెంట్స్" యొక్క నాలుగవ అంతస్తులో బేరింగ్ ఫ్లాట్ నం.502 తో ప్లింత్ ఏరియా 3272.65 చ.అ.లు. సాధారణ ఏరియా 100 చ.అ.లు. కార్ పార్కింగ్ ఏరియా 200 చ.అ.లు. తో అందులోని అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న హద్దులు : సైట్ సరిహద్దులు : తూర్పు : దివ్యసాయి టవర్స్ అపార్టుమెంట్స్ ఆస్తి, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు, దక్షిణ ం: కారుమూరి లలిత దేవి మరియు కెవిఎస్ రాజు మొదలైనవారి ఆస్తి. ఫ్లాట్ సరిహద్దులు : నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నం.502 : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కారిడార్, ఉత్తర ం: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై.

తేది : 08.12.2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
Loan Account No: 10237408, 10395854, 10397588 & 10397652
సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత సరకార్ కా ఉపక్రమ | భారత ప్రభుత్వ రంగ సంస్థ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
UMFB - గాజువాక బ్రాంచ్
పంతులుగారి మేడ ఎదురుగా, గాజువాక-530026, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
ఫోన్: 93725 10511. ఇ-మెయిల్ : ubin0810517@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలుచేయుటకు సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

ఋణగ్రహీత: **(1).** M/s. **లక్ష్మి ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీమతి రుత్తుల లక్ష్మి దుర్గ,** 16-23-F/4A, FF-F-D, పల్లంరాజు నగర్ రోడ్ నెం.3, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001. **(2).** M/s. **లక్ష్మి ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీమతి రుత్తుల లక్ష్మి దుర్గ,** ఫ్లాట్ నెం.105, గ్రీన్ సిటీ హైట్స్, యాదవ, జగ్గ రాజ పేట, దువ్వాడ, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్-530046. **(3).** M/s. **లక్ష్మి ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీమతి రుత్తుల లక్ష్మి దుర్గ,** 4D, 5వ అంతస్తు, B-బ్లాక్, పవన్ గార్డెన్స్, పల్లంరాజు నగర్, రోడ్ నెం.3, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001. **(4).** M/s. **లక్ష్మి ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీమతి రుత్తుల లక్ష్మి దుర్గ,** డి. నెం. విల్లా నెం.C2, ఐటి సెజ్ దగ్గర, రుషికొండ రో విల్లాస్, హిల్స్ నెం.3, రుషికొండ గ్రామం, విశాఖపట్నం-530045. **(5).** M/s. **లక్ష్మి ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీమతి రుత్తుల లక్ష్మి దుర్గ,** #గోడౌన్ సర్వే నెం.36/21, రామస్వామిపేట గ్రామం, వేపాడ మండలం, విజయనగరం జిల్లా-535145. **(6).** M/s. **లక్ష్మి ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీమతి రుత్తుల లక్ష్మి దుర్గ,** డి నెం.19-16-125, బుడంపాడు బైపాస్ జంక్షన్, అన్నపూర్ణ కాంప్లెక్స్ దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522017. హామీదారు : **శ్రీమతి రుత్తుల లక్ష్మి దుర్గ,** 4డి, 5వ అంతస్తు, బి-బ్లాక్, పవన్ గార్డెన్స్, పల్లంరాజు నగర్, రోడ్డు నెం.3, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001.

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3)తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.

పైన తెలిపిన చిరునామాదారులు నెం. 1 అయిన మీరు మా UMFB **గాజువాక బ్రాంచ్‌లలో** దిగువ తెలిపిన రుణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ రుణఖాతాను **తేది 27.11.2025**న నిరర్థక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. నెం.1 నుండి క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు **తేది 28.11.2025 నాటికి రూ. 2,05,16,797.98 (అక్షరాల రెండు కోట్ల ఐదు లక్షల పదహారు వేల ఏడు వందల తొంభై ఏడు రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే)** మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది. వివరములు దిగువున తెలుపబడినవి:

రుణ స్వభావం	లిమిట్ (రూ॥)	తేది.28.11.2025 నాటికి మొత్తం బకాయి (వసూలు కాని వడ్డీతో)
క్యాష్ క్రెడిట్ (105115130000002)	రూ.2,00,00,000/-	రూ. 2,05,16,797.98/-

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు **శ్రీమతి రుత్తుల లక్ష్మి దుర్గ** ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా **తేది 26.02.2024 న డాక్యుమెంట్ నెం.1781/2024, ఉమ్మడి ఎస్ఆర్ఓ సర్పవరం** పత్రాలను అమలు చేశారు మరియు దీని ద్వారా భద్రతా ఆసక్తిని కల్పించారు.

(ఎ) తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరములు దిగువున తెలుపబడినవి:

షెడ్యూల్-ఎ : కాకినాడ జిల్లా, కాకినాడ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, బ్లాక్ నెం.16, L.P. నెం. 731/84, సర్వే నెం.135/2A, 3, ఫ్లాట్ నెం.14 వద్ద విస్తీర్ణం 444 1/2 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటా 98.66 చ॥గ॥లు స్థలం నందు అన్ని సంబంధిత సూపర్‌స్ట్రక్చర్స్, సాధారణ దారులు, నీటి దారులు మరియు ఈజిమెంట్ హక్కులు మొ॥వితో కలదు. **హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** పిల్లి సత్యనారాయణ గారికి చెందిన స్థలం, **పడమర:** మన్నార్ మనోహర్ నాయుడు గారి ఫ్లాట్ నెం.2 తో ఉన్న స్థలం, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.15 తో ఉన్న స్థలం.

షెడ్యూల్-బి : **తనఖా ఆస్తి-1 :** పైన చెప్పబడిన షెడ్యూల్-ఎ నందు మొత్తం స్థలంలోని నిర్మించబడిన ''యర్రా విజయ ఎన్‌క్లేవ్'' అని పిలువబడే అపార్ట్‌మెంట్స్ కాంప్లెక్స్ 2వ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1250 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ స్పేస్‌తో కలిపి) డబుల్ బెడ్ రూమ్డ్ ఫ్లాట్ నెం.SF-1 డి నెం.16-23-68/SF-1, అసెస్‌మెంట్ నెం.1060067300 తో కలదు. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నెం.S-2, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. **(సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.14435/2022 తేది.07.11.2022, ఉమ్మడి ఎస్ఆర్ఓ కాకినాడ మరియు రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.356/2024 తేది.27.01.2024, ఉమ్మడి ఎస్ఆర్ఓ సర్పవరం ప్రకారం శ్రీమతి రుత్తుల లక్ష్మి దుర్గ గారి పేరున కలదు.)**

తనఖా ఆస్తి-2 : పైన చెప్పబడిన షెడ్యూల్-ఎ నందు మొత్తం స్థలంలోని నిర్మించబడిన "యర్రా విజయ ఎన్‌క్లేవ్" అని పిలువబడే అపార్ట్‌మెంట్స్ కాంప్లెక్స్ 3వ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1250 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ స్పేస్‌తో కలిపి) డబుల్ బెడ్ రూమ్డ్ ఫ్లాట్ నెం.TF-1 డి నెం.16-23-68/TF-1, అసెస్‌మెంట్ నెం.1060067302 తో కలదు. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నెం.TF-2, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. **(సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.14435/2022 తేది.07.11.2022, ఉమ్మడి ఎస్ఆర్ఓ కాకినాడ మరియు రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.356/2024 తేది.27.01.2024, ఉమ్మడి ఎస్ఆర్ఓ సర్పవరం ప్రకారం శ్రీమతి రుత్తుల లక్ష్మి దుర్గ గారి పేరున కలదు.)**

బి) హైపోథికేషన్ చేయబడిన చరాస్తి వివరములు దిగువున తెలుపబడినవి:

ప్రైమరీ సెక్యూరిటీ : **1.** నిల్వలు & పుస్తక ఋణములు మరియు ఇతర ప్రస్తుత ఆస్తులు హైపోథికేషన్ చేయబడినవి.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13(2) పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ. 2,05,16,797.98 (అక్షరాల రెండు కోట్ల ఐదు లక్షల పదహారు వేల ఏడు వందల తొంభై ఏడు రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే)** తో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు వడ్డీని కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 28.11.2025, స్థలం: విశాఖపట్నం
సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇ-వేలం విక్రయ నోటీసు
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రీటైల్ సెంట్రల్ మరియు నమోదిత కార్యాలయం : ఈడెల్‌వీస్ హౌజ్, ఒయఫ్‌యఫ్ సి.ఎస్.టి రోడ్ , కలిన, ముంబై-400098

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, (తర్వాత "సర్ఫేసీ యాక్ట్" సూచించబడుతుంది) క్రింద సెక్యూర్డ్ అసెట్స్ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

ఇక్కడ పేర్కొన్న అసైనర్ (ఇకపై ("అసైనర్/ఒరిజినల్ లెండర్" గా సూచిస్తారు) యొక్క ఆర్థిక సౌకర్యాలు ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ కు కేటాయించబడ్డాయి, అందించిన కాలమ్‌లో స్పష్టంగా పేర్కొన్న వివిధ ట్రస్టుల ట్రస్టీగా దాని సామర్థ్యంలో పనిచేస్తుంది. చెప్పిన నియామకానికి అనుగుణంగా, ఇఎఆర్‌సి అసైన్ చేసేవారి స్థానంలో అడుగుపెట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్‌గా తన హక్కులను వినియోగించుకుంటుంది. ఆ ఇఎఆర్‌సి, సురక్షిత రుణదాతగా తన సామర్థ్యంలో, సర్ఫేసీ యాక్ట్ 13(4) క్రింద దిగువ పేర్కొన్న స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనం చేసుకుంది.

15 రోజుల నోటీసు దీని ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు(లు)కి ఇవ్వబడింది, క్రింద వివరించిన స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి అనుకూలంగా తనఖా పెట్టబడ్డాయి, దాని భౌతిక స్వాధీనాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి (ఎఓ) తీసుకున్నారు. "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించబడిన ఏదైనా డబ్బు కోసం తీసివేయబడిన తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు /ఖర్చులతో పాటు ఇఎఆర్‌సి కారణంగా దిగువ పేర్కొన్న మొత్తాలను తిరిగి పొందడం కోసం. ప్రతి ఆస్తికి రిజర్వ్ ధర మరియు బయానా మొత్తం క్రింద పేర్కొనబడ్డాయి.

వేలానికి ఉంచిన సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు:

క్ర. సం.	లోన్ అకౌంట్ నెం./ విక్రయ సంస్థ పేరు	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు	ట్రస్ట్ పేరు	08.12.2025 & 09.12.2025 నాటికి మొత్తం బకాయి ఐఎన్ఆర్	రిజర్వ్ ధర (రూ.లో)	ధరావత్తు (ఇఎమ్‌డి) రూ. లో	వేలం యొక్క తేది మరియు సమయం	స్వాధీనతా విధానం
6.	PR00402847 / మెసెర్స్.కార్వీ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్	1) శ్రీ.గజ్జరపు లక్ష్మీ నారాయణ ("రుణగ్రహీత") 2) శ్రీమతి. గజ్జరపు నాగదేవి ("సహ-రుణగ్రహీత")	EARC TRUST SC 424	Rs. 39,83,474.24	Rs. 15,60,000	Rs. 1,56,000	06-01-2026 at 3:30 PM	భౌతికం

ఆస్తి వివరణ : కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ గ్రామ పోర్షన్, అమెరికన్ హాస్పిటల్ అజిత్‌సింగ్ నగర్ ఎదురు ఉన్న ఆర్.ఎస్.నం.24/10 లో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ కలిగి ఉన్న అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి హక్కు పరిధి 22 చ.గ.లు. లేదా 18.39 చ.మీ.లు. బయట 700 చ.గ.లు. రెసిడెన్షియల్ సైట్ డో.నం.43-1 06/1-52 తో అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న హద్దులు : ఉత్తరం : సమంతపుడి చిట్టెమ్మ ఆస్తి, దక్షిణం: డి.హనుమంతరావు మరియు ఇతరుల ఆస్తి, తూర్పు : రోడ్డు, పడమర : రోడ్డు. పైన పేర్కొన్న నిర్మాణం "సాయి రెసిడెన్సీ" యొక్క ఒకటవ అంతస్తులో నిర్మించబడిన పూర్తిగా ముగించబడిన ఫ్లాట్ బేరింగ్ నం.203 లోని ప్లింత్ ఏరియా 700 చ.అ.లు. సాధారణ ఏరియా, 30 చ.అ.లు., పార్కింగ్ ఏరియా 30 చ.అ.లు. తో అన్నీ సౌలభ్య హక్కులు మరియు దానిపై అనుబంధ ఫిక్చర్లు మరియు హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.202, తూర్పు : కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై.
గమనిక : మునుపటి ఇ-వేలం 29.10.2025 న జరిగింది బిడ్డరుదారుల కొరత కారణంగా విఫలమైంది.

క్ర. సం.	లోన్ అకౌంట్ నెం./ విక్రయ సంస్థ పేరు	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు	ట్రస్ట్ పేరు	08.12.2025 & 09.12.2025 నాటికి మొత్తం బకాయి ఐఎన్ఆర్	రిజర్వ్ ధర (రూ.లో)	ధరావత్తు (ఇఎమ్‌డి) రూ. లో	వేలం యొక్క తేది మరియు సమయం	స్వాధీనతా విధానం
7.	LVIJSTH0000028647/ ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్	1. శ్రీ.కొత్తూరు కళ్యాణ్ బాబు ("రుణగ్రహీత"), 2. శ్రీమతి.కొత్తూరు నాగ మాధురి ("సహ రుణగ్రహీత") ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 451	EARC TRUST SC 451	Rs. 55,16,331.79	Rs. 15,60,000	Rs. 1,56,000	06-01-2026 at 4:00 PM	భౌతికం

తనఖా ఆస్తి వివరాలు : కృష్ణాజిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, ఎనికేపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ యొక్క ఆర్.ఎస్.నం.212/3ఎ లో ఆస్తి బేరింగ్ మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ 27.428 చ.గ.లు. లేదా 22.933 చ.మీ.లు. ఆస్తి అవిభక్త వాటా బయట 192 చ.గ.లు. లేదా 162.185 చ.మీ.లు. బేరింగ్ డో.నం.పాత 5-19-68, ప్రస్తుత 9-44, మూల్యాంకనం నం: పాత 40 కొత్త 66 ఆస్తి సరిహద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నం.33, దక్షిణం : ఫ్లాట్ నం.35, తూర్పు: 15 అ.లు. వెడల్పు బజారు, పడమర : జి.భద్రాచలం ఆస్తి మరియు పై షెడ్యూల్ ఆస్తిలో ఉన్న వైభవం యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నం.జి-1 కొలిచే ప్లింత్ ఏరియా 675 చ.అ.లు.తో పాటు 134 చ.అ.లు. సాధారణ ఏరియా మరియు 20 చ.అ.లు. స్కూటర్ పార్కింగ్ ఏరియా తో అన్నీ సౌలభ్య హక్కులు. సరిహద్దులు : ఉత్తర ం: ఫ్లాట్ నం.33, దక్షిణ ం: ఫ్లాట్ నం.35, తూర్పు : లిఫ్ట్ మెట్లకేస్, కామన్ కారిడార్, పడమర : జి.భద్రాచలం ఆస్తి.
గమనిక : గతంలో 26.11.2024, 20.01.2024, 10.03.2025 తేదిలలో జరిగిన ఇ-వేలం బిడ్డరుదారుల కొరత కారణంగా విఫలమైంది.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం :

1	అన్నీ డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) పైన పేర్కొన్న విధంగా ట్రస్ట్ పేరుకు అనుకూలంగా డ్రా చేయబడతాయి మరియు ముంబైలో చెల్లించబడతాయి.	
2	ఆర్‌టిజిఎస్ ద్వారా చేసే ఇఎమ్‌డి చెల్లింపులు : అకౌంట్ నం. పేరు : ఈడల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్- ఇఎమ్‌డి అకౌంట్, అకౌంట్ నం.: 000405158602, బ్యాంక్ పేరు : ఐసిఐసిఐ బ్యాంక్, ఐఎఫ్ఎస్‌సి కోడ్ : IFSC ICIC0000004	
3	ఇఎమ్‌డి సమర్పణ చివరి తేది	వేలం తేదికి 1 రోజు ముందు స్వీకరించబడింది
4	బిడ్ల సమర్పణ కోసం స్థలం	1వ అంతస్తు, ఈడెల్‌వీస్ హౌస్, ఓఎఫ్ఎఫ్ సిఎస్‌టి రోడ్డు, కలిన, ముంబై-400098
5	వేలం స్థలం (వేలం కోసం వెబ్‌సైట్)	E-Auction (https://auction.edelweissarc.in)
6	సంప్రదించాల్సిన వివరాలు	Toll free no – 18002666540 Website - https://auction.edelweissarc.in/
7	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	ముందస్తు నియామకం ప్రకారం

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ఇఎఆర్‌సి website i.e. https://auction.edelweissarc.in

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 11.12.2025
సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్., తరపున
Edelweiss Asset Reconstruction

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd
(Sponsor: CANARA BANK)
HOME LOANS ♦ DEPOSITS
Translating Dreams into Reality
మంగళగిరి బ్రాంచ్, డి.నెం.ఎఫ్-427 & 428, 1వ అంతస్తు, అంకమాస్ ప్లాజా, తెనాలి రోడ్డు, మంగళగిరి-522503
CIN : L85110KA1987PLC008699.
ఇ-మెయిల్ : mangalagiri@canfinhomes.com
ఫోన్ : 7625079244, ల్యాండ్‌లైన్ నెం : 08645-234589

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[See Proviso to rule 9 (1)]

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 9 (1) ప్రకారం, బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, మంగళగిరి బ్రాంచ్** వారిచే **భౌతిక స్వాధీనత** చేసుకోబడి **తేది.24.12.2025** న **"ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే"** మరియు **"అక్కడ ఏది ఉన్నా సరే"** అనే ప్రాతిపాదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును. **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారిచే **ఋణగ్రహీత : శ్రీ గోడి గౌతమ్** మరియు **శ్రీమతి గోడి వైకుంఠలక్ష్మి** వార్లను **తేది.10.12.2025** నాటికి **రూ.35,28,373/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల ఇరవై ఎనిమిది వేల మూడు వందల డెబ్భై మూడు రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర రూ.19,90,000/- (అక్షరాల పంతొమ్మిది లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు రూ.1,99,000/- (అక్షరాల ఒక లక్షా తొంభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు -ఎ : విజయవాడ యస్ఆర్ఓ పరిధిలోని యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, విజయవాడ, విజయవాడ గ్రామం వద్ద సర్వే నెం.59/1హెచ్ లోని 172.59 చ.గ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ భూమి యావత్తు ఆస్తినకు **హద్దులు : తూర్పు :** గారపాటి సుబ్బారావు గారి ఆస్థి, **పడమర :** కెవియస్ శాస్త్రి గారి ఆస్థి, **ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** ఇతరుల ఆస్థి.

షెడ్యూలు-బి: యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ పోర్షన్‌లోని విజయవాడ గ్రామం, ఆర్.యస్. నెం.59/1హెచ్ లోని 172.59 చ.గ.లు మొత్తం విస్తీర్ణంలో గల సాయి రెసిడెన్సీ నందు 28 చ.గ.లు లేదా 23.41 చ.అ.లు విస్తీర్ణం అవిభాజ్యపు & అనిర్ధష్టపు వాటాతో, 900 చ.అ.లు ప్లింత్ ఏరియాతో కామన్ ఏరియాలతో సహా & 80 చ.అ.లు పార్కింగ్ ఏరియా లతో 2వ అంతస్థులోని ఫ్లాటు నెం.301నకు **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** కామన్ కారిడార్ & లిఫ్టు.

ఋణభారములు : లేవు

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధికారిక వెబ్‌సైట్ : **(https://www.canfinhomes.com/SearchAuction.aspx)** నందు ఇవ్వబడినవి.
ఇ-వేలంలో పాల్గొనడానికి **www.bankeauctionwizard.com** లింకను చూడగలరు.

తేది : 10.12.2025
ప్రదేశం : మంగళగిరి
సం/- అధీకృత అధికారి
కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్



మంచిపేరు

వేకువ జామున నిద్రలేద్దాం
తల్లి తండ్రికి నమస్కరిద్దాం
కాలకృత్యాలు తీర్చుకుందాం
కాసేపు చదువుకుందాం
పండ్లను శుభ్రంగా తోముకుందాం
తల స్నానం చేద్దాం
ఉతికిన బట్టలు కట్టుకుందాం
తలను బాగా దువ్వుకుందాం
చద్దన్నం తిందాం
వడి వడిగా బడికి పోదాం
గురువులకు దండం పెడదాం
చదువును చక్కగా చదువుదాం
నీతులు నేర్చుకుందాం
క్రమశిక్షణతో నడుచుకుందాం
పెద్దలను గౌరవించుదాం
సాయం కాలం ఇంటికి చేరుదాం
హోంవర్క్ చేసుకుని
రాత్రి భోజనం చేసి
పెందలకాడ నిద్రపోదాం

– రాళ్లబండి సంగం నాయుడు

చందమామ

చందమామ రావే
చుక్కలన్ని తేవే
బుజ్జాయికి ఇవ్వవే
బువ్వ తిని పోవే!

చుక్కల్లో చందమామ
చక్కనైన మేనమామ
తెచ్చాడు చుక్కల బొమ్మ
ఆడుకోవె ముద్దులగుమ్మ!

చల్లని మా చందమామ
బుజ్జాయితో ఆడవమ్మ
జోలపాట పాడవమ్మ
బుజ్జాయితో నిదురించుమ!

– బోనగిరి పాండురంగ,
83412 12132.

నేను గీసిన బొమ్మ

జి.రిషిక,
3వ తరగతి,
కేంద్రీయ విద్యాలయ,
ఒంగోలు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సవాళ్లనే సోపానాలుగా...

జీవితంలో ఎదురయ్యే ఎదురుదెబ్బలకి చాలామంది దిగాలు పడిపోతారు. నిరాశనిస్పృహలతో దుర్లభమైన రోజులని గడుపుతారు. అలాంటివారు అహ్మదాబాద్ ధోల్కాకి చెందిన జాగృతిబెన్ గురించి తెలుసుకోవాలి. పోలియోతో వైకల్యం బారిన పడిన ఆమె పేదరికంతో పోరాడింది. కుటుంబం కోసం కుట్టుపని చేసింది. బిడ్డల చదువులు కొనసాగించేందుకు, భర్త అనారోగ్యం నయం చేసేందుకు నానా కష్టాలు పడింది. ఇన్నింటి మధ్యే అథ్లెటిక్‌గా ప్రపంచవేదికపై సత్తా చూపింది. సవాళ్ల మధ్య తనని తాను శక్తిమంతంగా తీర్చిదిద్దుకున్న జాగృతి ప్రయాణం స్ఫూర్తివంతం.

ఊహ తెలియకముందు నుండే జాగృతిని కష్టాలు చుట్టుముట్టాయి. ఆర్నెళ్లకి పోలియో రూపంలో కాళ్లు చచ్చుబడిపోయాయి. ఏడ్నెళ్లకి కన్నతల్లి కన్నుమూసింది. వైకల్యంతో అమ్మ ప్రేమ లేకుండా ఆమె పెరిగి పెద్దదయ్యింది. మేనత్త సంరక్షణలో పెరిగిన జాగృతి 9వ తరగతి వరకు చదువుకుంది. 18 ఏళ్లకి వజ్రాల పని చేసే కార్మికుడైన దినేష్‌తో పెళ్లిచేశారు. ఇద్దరు బిడ్డలు అమిష, వైభవ్ కలిగారు. కుటుంబపోషణ కోసం భర్తకి సాయంగా ఉండాలని తనకి తానే సూది, దారం పట్టుకుని కుట్టడం నేర్చుకుంది. 'ప్రపంచం మీకు పని ఇవ్వకపోతే.. మీరే సొంతంగా వెతుక్కోండి' అన్న సూక్తిని జాగృతి తన జీవితానికి అన్వయించు కుంది. కుట్టు పని చేస్తూ 'జాగృతి గార్మెంట్' పేరుతో సొంత వ్యాపారాన్ని ప్రారంభించింది. జీవితం ఇలా సాగుతుండగానే తన 36వ ఏట 2013లో అథ్లెట్ ప్రయాణం ప్రారంభించింది. అహ్మదాబాద్ స్కూల్ గ్రౌండ్‌లో జావెలిన్ త్రోలో శిక్షణ తీసుకుంది. మొదటి త్రోనే తనకి మొదటి బహుమతి తెచ్చేంత బలంగా విసిరింది. ఈ ధైర్యం దశాబ్దాల తరబడి తను పడ్డ భయానికి ప్రతీకారం.

కోచ్ రంజిత్‌భాయ్ గోయెల్ ప్రోత్సాహంతో పారా క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి నుండి విదేశాల్లోనూ పాల్గొని సత్తా చాటింది. వడోదర, ఛండీగఢ్, ఢిల్లీ, నేపాల్, మలేసియా, శ్రీలంక, మాల్దీవులు ప్రయాణించి పతకాలు సొంతం చేసుకుంది. జావెలిన్ ఒక్కటే కాదు, సిట్టింగ్ వాలీబాల్‌లో కూడా రాణించింది.

కుటుంబ బాధ్యతలు, క్రీడాకారిణిగా రాజీలేని ప్రయాణం కొనసాగిస్తున్న ఆమె జీవితంలో ఆటుపోట్లకి కొదవలేదు. 2018లో భర్త తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రిపాలయ్యాడు. హాస్పటల్ బిల్లు లక్ష రూపాయలు, కూతురు చివరి సంవత్సరం ఫీజు రూ.40 వేలు ఒకేసారి కట్టాల్సి వచ్చింది. బంగారం అమ్మితే హాస్పటల్ బిల్‌కి సరిపోయింది. ఆ పరిస్థితుల్లో ఫీజు కట్టలేక 'ఈ సంవత్సరం చదువు ఆపాల్సిందే' అని కూతురికి చెప్పడానికి జాగృతి ఎంతలా వేదన పడిందో పేదరిక కుటుంబాల్లో ఉన్న ప్రతి అమ్మకి తెలుసు.

ఇన్ని కష్టాల్లో ఎలా జీవించాలి? పిల్లలని ఎలా చదివించుకోవాలో తెలియని అయోమయం పరిస్థితి తనని నిలువెల్లా వణికించింది. అయినా జాగృతి ధైర్యం కోల్పోలేదు. బిడ్డలు చెరో పని చేసి అమ్మకి సాయంగా ఉంటామన్నారు. పనులు చేస్తూ అమ్మకి సాయపడ్డ ఆ పిల్లలు పరిస్థితులు కుదుటపడ్డాక ఒకరు విదేశంలో, మరొకరు స్వదేశంలో తమ చదువుని కొనసాగిస్తున్నారు.

ఇప్పుడు జాగృతి సిట్టింగ్ వాలీబాల్ కోచ్‌గా తనలాంటి పారా క్రీడాకారులకి శిక్షణ ఇస్తోంది. వైకల్యబాధిత కుటుంబాలకి ఆర్థికంగా, సామాజికంగా సేవ చేస్తోంది. జాగృతి ప్రయాణం గురించి తెలుసుకున్న వారంతా ఆమెని చూసి ఎంతగానో స్ఫూర్తిపొందుతున్నారు. తనకి తగిలిన ప్రతి గాయాన్ని ఆయుధంగా చేసుకుని ముందుకు సాగిందని కొనియాడుతున్నారు.

జలుబు, దగ్గు .. ఇలా తగ్గు ...

చలికాలంలో పెద్దలను, పిల్లలను బాగా వేధించే సమస్య జలుబు, దగ్గు. వాటి నుంచి ఉపశమనం పొందేందుకు ఇంటి చిట్కాలను పాటించి ఉపశమనం పొందవచ్చు.

- నీటిలో కొద్ది పరిమాణంలో వాము, తులసి ఆకులు వేసి మరిగించాలి. ఆ ఆవిరిని పట్టిస్తే దగ్గు చాలా వరకు తగ్గిపోతుంది.
- వేడి పాలలో కొంచెం పసుపు వేసి జలుబు, దగ్గుతో బాధపడుతున్న పిల్లలకు తాగిస్తే ఎంతో రిలీఫ్ వస్తుంది.
- జలుబు చేసినప్పుడు గొంతునొప్పి నుంచి ఉపశమనం పొందాలంటే.. గ్లాసు వేడి నీటిలో టీస్పూను ఉప్పు వేసి బాగా కరిగిన తర్వాత పుక్కిలించాలి. రోజుకు రెండు సార్లు ఇలా చేస్తే సరి.
- వేడి నీటి ఆవిరి పట్టినా, ఆ నీటిలో యూకలిప్టస్ ఆయిల్ కలిపి ఆవిరి పట్టినా జలుబు నుంచి ఉపశమనం కలుగుతుంది. శ్వాస సాఫీగా సాగేందుకు ఇది ఎంతో సహాయకారిగా ఉంటుంది.
- చిన్నపిల్లలకు రోజులో రెండు మూడు సార్లు తేనెను కొద్దికొద్దిగా నాకిస్తే వ్యాధి నిరోధక శక్తి మెరుగవుతుంది. ఐదేళ్ళ వయసు పైబడిన పిల్లలకు తేనెలో దాల్చిన చెక్క పొడి కలిపి తినిపిస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది.
- జలుబు తీవ్రంగా ఉన్నప్పుడు పిల్లల ఛాతీపై ఆవనూనెకు వెల్లుల్లి కలిపి మసాజ్ చేయాలి. మెడ, వీపు భాగాల్లోనూ మెల్లగా మసాజ్ చేయాలి.
- శరీరానికి మంచినీరు ఎంతో అవసరం. పిల్లలు జలుబుతో బాధపడుతున్నప్పుడు ఎక్కువ సార్లు మంచినీరు తాగించాలి. అప్పుడే శరీరం వ్యాధితో సమర్థవంతంగా పోరాడగలదు. కోల్పోయిన నీటి శాతం కూడా వెంటనే భర్తీ అవుతుంది.
- పిల్లలు జలుబు, దగ్గు బారిన పడినట్లయితే, వారి శరీరంలో నీటి కొరత ఏర్పడకుండా చూసుకోవాలి. డీహైడ్రేషన్ వల్ల పిల్లలు డయేరియా బారిన పడే ప్రమాదం ఉంది. అందుకే వారి శరీరానికి సరిపడ ద్రవ పదార్థాలను తాగించాలి.
- పిల్లలకు జలుబు, దగ్గు ఉన్నట్లయితే గోరు వెచ్చని నీటిని తాగించాలి. గోరు వెచ్చని నీటిని తాగించడం వల్ల ఛాతిలో ఏర్పడిన శ్లేష్మం కరిగిపోతుంది. అంతేకాక ముక్కు రంధ్రాల్లో ఏర్పడిన బ్లాక్స్ కూడా తొలగిపోతాయి.
- పిల్లలకు దగ్గు, జలుబు వచ్చినప్పుడు వారికి స్నానం చేయించొద్దు. స్నానానికి బదులుగా గోరు వెచ్చని నీటితో ఒక టవల్ గానీ, స్పాంజీతో గానీ వారి శరీరాన్ని శుభ్రం చేయాలి.
- దగ్గు, కఫం వంటి వాటితో బాధపడుతున్నప్పుడు శొంఠి పొడిని, మిరియాల పొడిని సమపాళ్లలో కలిపి ఆ మిశ్రమానికి కొద్దిగా తేనెను కలిపి అర టీ స్పూన్ మోతాదులో రోజుకు మూడు పూటలా తీసుకోవాలి.
- శొంఠిని, మిరియాలను, పిప్పళ్లను సమపాళ్లల్లో తీసుకుని వేయించి వాటిని పొడిగా చేసి నిల్వ చేసుకోవాలి. ఈ మిశ్రమానికి కొద్దిగా తేనెను కలిపి తీసుకుంటే కఫంతో కూడిన దగ్గు తగ్గుతుంది.
- ఒక కప్పు పెరుగును, ఒక కప్పు నీళ్లను, చిటికెడు దాల్చిన చెక్క పొడిని, చిటికెడు జీలకర్ర పొడిని, రెండు యాలకులను కలిపి మిక్సీ పట్టుకుని తాగినా జలుబు, దగ్గు వంటివి తగ్గుతాయి.
- ఒక టేబుల్ స్పూన్ తులసి ఆకుల రసాన్ని, ఒక టేబుల్ స్పూన్ అల్లం రసాన్ని అర టీ స్పూన్ తేనెతో కలిపి ఉదయం పూట తీసుకున్నట్టయితే జలుబు, దగ్గు, కఫంతో కూడిన దగ్గు, సాధారణ జ్వరం వంటివి తగ్గుతాయి.

చాలా ఆనందంగా ఉంది..

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విజన్ చాలా గొప్పదని చిరంజీవి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఫ్యూచర్ సిటీలో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన చిరంజీవి, ఆ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎక్స్ వేదికగా స్పందించారు. తనను అతిథిగా ఆహ్వానించినందుకు రేవంత్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. 'తెలంగాణ రైజింగ్ - 2047 విజన్‌లో భాగంగా అన్ని రంగాలతో పాటు సినిమా రంగానికి కూడా ప్రాముఖ్యతను ఇస్తున్నారు. హైదరాబాద్‌ను ఫిల్మ్, ఎంటర్‌టైన్‌మెంట్ గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దాలనే విజన్ చాలా గొప్పది. హైదరాబాద్‌పై ప్రపంచ సినిమా దృష్టి సారిస్తుందని విశ్వసిస్తున్నా. ఈ గొప్ప కార్యక్రమంలో నా దిశా నిర్దేశం కోరడం నాకెంతో ఆనందంగా ఉంది' అని చిరంజీవి పోస్ట్ పెట్టారు. వినోద రంగం విషయంలో.. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూసేలా తనవంతు కృషి చేస్తానని చిరంజీవి ఈ సమిట్‌లో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సినిమా రంగానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఈవెంట్‌కు తనను ఆహ్వానించడాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.

వెంకటేశ్ 'ఆదర్శ కుటుంబం'

వెంకటేశ్ హీరోగా త్రివిక్రమ్ తెరకెక్కించే సినిమా షూటింగ్ బుధవారం నుండి మొదలైంది. ఈ చిత్రానికి 'ఆదర్శ కుటుంబం' అనే టైటిల్ ఖరారు చేశారు. హారిక అండ్ హాసిని పతాకంపై సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తున్న ఈ సినిమా 2026 వేసవికి విడుదలకానుంది. ఈ చిత్రానికి 'హౌస్ నెం. 47, ఎ.కె. 47' అని ట్యాగ్ లైన్ పెట్టారు. ఇందులో శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు.

'కర్మ స్థలం' దివి లుక్ విడుదల

డైరెక్టర్ రాకీ షెర్మన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మైథలాజికల్ చిత్రం 'కర్మ స్థలం'. రాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై హర్ష వర్ధన్ శిండే నిర్మించారు. ఇందులో అర్చన (వేద) ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. మితాలి చౌహాన్, వినోద్ అల్వా, కాలకేయ ప్రభాకర్, బలగం సంజయ్, నాగ మహేష్, దిల్ రమేష్, చిత్రం శ్రీను.. పలువురు ముఖ్య పాత్రల్లో నటిస్తు న్నారు. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ చిత్రం మహిషాసుర మర్దిని కాన్సెప్ట్‌తో తెరకెక్కుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి బిగ్ బాస్ ఫేమ్ దివి వద్యా ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు

వరుసగా వాయిదా పడ్డాయి..

బాలకృష్ణ నటించిన 'అఖండ 2 : తాండవం' చిత్రం ఈ నెల 12న విడుదలకి సిద్ధమవ్వడంతో ఆ తేదీల్లో విడుదల కావాల్సిన పలు సినిమాల రిలీజ్‌లు వాయిదాపడ్డాయి. రోషన్ కనకాల నటిస్తున్న 'మోగ్లీ' చిత్రం ఒక రోజు ఆలస్యంగా డిసెంబర్ 13న విడుదల కానుంది. 12 నుంచి ప్రీమియర్లు మొదలు కానున్నాయి. అలాగే శ్రీనందు హీరోగా నటిస్తూ.. స్వయంగా నిర్మిస్తోన్న 'సైక్ సిద్ధార్థ' చిత్రం కూడా విడుదల తేదీని మార్చు కుంది. 2026 జనవరి 1న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తాజాగా చిత్రబృందం వెల్లడించింది.

'ఈషా' కూడా వెనక్కి..

'రాజు వెడ్స్ రాంబాయి' నటుడు అఖిల్‌రాజ్, త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న చిత్రం 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో హెబ్బా పటేల్ హీరోయిన్‌గా చేస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 12న రిలీజ్ కానుండగా తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ వాయిదా పడినట్లు నిర్మాత బన్నీ వాసు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ మేరకు ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేస్తూ.. 'ఈషా ఇప్పుడు డిసెంబర్ 25న వరల్డ్ వైడ్‌గా థియేటర్లలో రిలీజ్ కానుంది.. ఈ క్రిస్మస్‌కి కచ్చితంగా మీకు భయం గ్యారెంటీ' అని రాసుకొచ్చారు. ఈ చిత్రంలో సిరి హనుమంత్, పృథ్వీ రాజ్ వంటి తదితర నటులు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్‌పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



హాకీలో భారత్‌కు కాంస్యం

- చివరి క్వార్టర్‌లో అర్జెంటీనాపై 4-2గోల్స్‌తో గెలుపు
- జర్మనీకి స్వర్ణం
- జూనియర్ హాకీ ప్రపంచకప్

చెన్నై: ఎఫ్ఐహెచ్ జూనియర్ హాకీ ప్రపంచకప్‌లో భారతజట్టు సంచలనం సృష్టించింది. అర్జెంటీనాతో బుధవారం జరిగిన కాంస్య పతక పోరులో తొలి మూడు క్వార్టర్‌లు ముగిసేసరికి 0-2గోల్స్‌తో వెనుకబడిన భారత్.. చివరి 12 నిమిషాల్లో ఏకంగా నాలుగు గోల్స్ కొట్టి కాంస్య పతకాన్ని గెలిచింది. చివరి క్వార్టర్‌వరకు హోరాహోరీగా సాగిన ఈ పోరులో భారత్ హాకీ జట్టు 4-2గోల్స్ తేడాతో అర్జెంటీనాను ఓడించింది. మేయర్ రాధాకృష్ణన్ హాకీ స్టేడియంలో బుధవారం జరిగిన కాంస్య పతక పోరులో భాగంగా 3వ నిమిషంలోనే అర్జెంటీనా ఆటగాడు రోడ్రిగేజ్ పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మలిచాడు. దీంతో అర్జెంటీనా 1-0 ఆధిక్యతలో నిలిచింది. రెండో క్వార్టర్‌లో ఇరుజట్లు గోల్స్ చేయకున్నా.. మూడో క్వార్టర్ చివరి నిమిషంలో అర్జెంటీనా ఆటగాడు ఫెర్నాండెజ్ ఫీల్డ్ గోల్ చేయడంలో ఆ జట్టు 2-0 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. దీంతో మూడో క్వార్టర్ ముగిసేసరికి అర్జెంటీనా 2-0గోల్స్‌తో ఆధిక్యతలో నిలిచింది. దీంతో అర్జెంటీనా గెలుపు లాంచనమే అనుకున్న దశలో.. చివరి 12 నిమిషాల్లో భారత ఆటగాళ్లు చెలరేగి ఆడారు. 49, 52, 57, 58వ నిమిషాల్లో ఏకంగా నాలుగు గోల్స్ చేశారు. తొలుత పాల్ అంకిత్, సింగ్ హన్మీత్ పెనాల్టీ కార్నర్‌లను గోల్‌గా మలిచారు. ఆ తర్వాత 57వ నిమిషంలో తివారి శ్రద్ధానంద్ పెనాల్టీ స్ట్రోక్‌ను, మరో నిమిషంలో ఎక్కా అన్మోల్ మరో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచారు. దీంతో భారతజట్టు 4-2గోల్స్ తేడాతో అర్జెంటీనాను చిత్తుచేసి కాంస్య పతకాన్ని ముద్దాడింది. గత రెండు సీజన్‌లలో భారత హాకీజట్టు నాల్గో స్థానానికే పరిమితం కాగా.. ఈసారి కాంస్య పతకంతో మెరిసింది.

జర్మనీకి స్వర్ణం

ఇక స్వర్ణ పతక పోటీకి జరిగిన మ్యాచ్‌లో జర్మనీ జట్టు పెనాల్టీ షూటౌట్‌లో 3-2గోల్స్ తేడాతో స్పెయిన్‌ను చిత్తుచేసింది. నిర్ణీత నాలుగు క్వార్టర్లు ముగిసేసరికి ఇరుజట్లు 1-1 గోల్స్‌తో సమంగా నిలిచాయి. జర్మనీ తరఫున బెనెడిక్ట్, అలెక్, హస్బాద్ గోల్స్ చేయగా.. స్పెయిన్ తరఫున రోమన్, ప్రడో జువాన్ మాత్రమే గోల్స్ కొట్టారు. ఇక 5వ స్థానానికి జరిగే పోటీలో బెల్జియంజట్టు పెనాల్టీ షూటౌట్‌లో 4-3గోల్స్ తేడాతో నెదర్లాండ్స్‌ను, 7వ స్థానానికి జరిగిన పోటీలో ఫ్రాన్స్ జట్టు 4-1తో న్యూజిలాండ్‌ను ఓడించాయి.

బ్యాటర్లు రాణిస్తే విజయం మనదే..

నేడు దక్షిణాఫ్రికాతో రెండో టి20
రాత్రి 7.00గం॥లకు

ఛండీగఢ్: దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టి20లో ఘన విజయం సాధించిన టీమిండియా.. రెండో టి20లోనూ నెగ్గి సిరీస్ ఆధిక్యతలో దూసుకెళ్లాలని భావిస్తోంది. కటక్ వేదికగా జరిగిన తొలి టి20లో 101 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించిన భారతజట్టు గత రెండేళ్లలో సిరీస్ కోల్పోయిన దాఖలాలు లేవు. కేవలం ఒక రోజు వ్యవధిలో రెండో టి20కి సిద్ధమైన ఇరుజట్లు ఆఘమేఘాలమీద మహారాజా యాదవీంద్ర సింగ్ స్టేడియంకు చేరుకున్నాయి. కనీసం ప్రాక్టీస్ కూడా లేకుండా రెండో టి20కి సిద్ధమయ్యాయి. తొలి టి20లో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మకి తోడు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్‌కి తోడు మిడిలార్డర్‌లో తిలక్ వర్మ, అక్షర్ పటేల్‌కి తోడైతే టీమిండియా భారీస్కోర్ నమోదు చేయడం ఖాయం.

బౌలర్లే గెలిపించారు: సూర్యకుమార్ యాదవ్

భారత బౌలింగ్ విభాగంపై సూర్యకుమార్ ప్రశంసల జల్లు కురిపించాడు. బుధవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ముఖ్యంగా కొత్త బంతితో అర్ష్‌దీప్, బుమ్రా అద్భుతంగా బౌల్ చేశారని పొగడ్తలతో ముంచెత్తాడు. "సౌతాఫ్రికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నప్పుడు, మా బౌలర్లు ఎలా స్పందిస్తారో చూడాలనుకున్నానని, అర్ష్‌దీప్, బుమ్రా కొత్త బంతితో అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చారు. వారిద్దరూ ఈ పిచ్‌పై బౌలింగ్ చేయడానికి సరైన ఎంపిక అని నిరూపించుకున్నారు. 175 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోవడంలో మా బౌలర్లు చూపిన తెగువ, మాకున్న బౌలింగ్ వనరులు విజయంలో కీలక పాత్ర పోషించాయి" అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు.

మరోవైపు దక్షిణాఫ్రికా జట్టు తొలి మ్యాచ్ ఓటమికి బదులు తీర్చుకోవాలని ఈ మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. తొలి టి20లో 176పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సఫారీ జట్టు 12.3 ఓవర్లలో 74పరుగులకే ఆలౌట్ కావడం కలవరపరుస్తోంది. టాపార్డర్ బ్యాటర్లు రాణించినా.. మిడిలార్డర్, లోయర్ ఆర్డర్ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. బౌలర్లు తొలి 10ఓవర్లలో భారత్‌ను కట్టడి చేసినా.. ఆ తర్వాత తేలిపోవడం కెప్టెన్ మార్క్రమ్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. దీంతో రెండో టి20కి సఫారీ జట్టు పేసర్ కార్బిన్ బాష్, స్పిన్నర్ జార్జి లిండేలలో ఒకరిని తుదిజట్టులోకి తీసుకోవాలని చూస్తోంది.

జట్లు(అంచనా)...

ఇండియా: సూర్యకుమార్(కెప్టెన్), శుభ్‌మన్(వైస్ కెప్టెన్), అభిషేక్, తిలక్ వర్మ, హార్దిక్, దూబె, అక్షర్, జితేశ్(వికెట్ కీపర్), బుమ్రా, వరుణ్, అర్ష్‌దీప్.

దక్షిణాఫ్రికా: మార్క్రమ్(కెప్టెన్), డికాక్(వికెట్ కీపర్), జోర్జి, బ్రెవీస్, స్టబ్స్, డేవిడ్ మిల్లర్, యాన్సెన్, మహరాజ్, నోర్జె, ఎన్గిడి, హెండ్రిక్స్/బార్ట్‌మన్.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68